ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు  fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 201, పేజీలు : 12 వెల : 6.50

గాంధీ ఆత్మకథ అందరూ చదవాలి

పిహెచ్‌సిలకు చేరని మందులు 3లో

# పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు



## యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం

### మరింతగా వర్క్‌ఫ్రంహోమ్

### ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో పల్లెల్లో ప్రగతి: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతనిధి:** రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణను ముమ్మరం చేసింది.వీటి ద్వారా పల్లెల్లోనే ఆధునీక సాంకేతిక సమాచార వ్యవస్థను అందుబాటులో తీసుకువస్తోంది.ఈ డిజిటల్ లైబ్రరీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు.అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు.వైఎస్సార డిజిటల్ లైబ్రరీలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా మ్రణం చేపడుతున్నామన్నారు.తొలివిడుతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిరా మ్రణం చేపడుతున్నట్లు తెలిపారు..విలేజీ డిజిటల్ లైబ్రరీకి బ్యాండ్ విడ్త్ ఇంటర్నెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన తాజా వస్తున్న టెక్నాలజీని వినియోగించవచ్చునన్నారు.అనంతపురం, చిత్తూరు, విశాఖపట్టణంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచనలు చేసారు.ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.లైబ్రరీలు పూర్తయ్యే సమయంలో కంప్యూటర్లు,ప్రింటర్లు,స్కానరులతో పాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.ప్రతి డిజిటల్‌లైబ్రరీలో డెస్కటాప్ కంప్యూటర్ పరికరాలతోను,సిస్టం, ప్లాస్టిక్ చైర్లు.ఫ్యాన్లు, ట్యూబులైట్లు,ఐరన్ రాక్స్,పుస్తకాలు,మేగజైన్లు తప్పని సరి అంశంగా ఉండాలన్నారు.గామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.పల్లెల ప్రగతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాని న్న అర్హులకు కచ్చితంగా అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందన్నారు.ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తోందిప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు, వాటి ఫలితాలు, లబ్ది తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు. ఆయా విభాగాల వారిగా పలు సూచనలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు ్తన్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు డిజిటలక్ష లైబ్రరీల నిర్మాణ పనుల్లో పురోగతిని సీఎం అధికారులకు వివరించారు.ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టవిటీ పూర్తవతుందని సీఎం వైఎస్ జగన్మో హనరెడ్డి తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మో హనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్‌ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుం ≫2



తిరుమల ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభానికి మొక్కుతున్న జస్టిస్ రమణ దంపతులు

# తిరుమలేశుని సన్నిధిలో సిజెఐ ఎన్వీరమణ

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిచెంత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ దంపతులు స్వామివారి సేవకులుగా దర్శనం చేసుకున్నారు. ఆద్యంతం భక్తిభావంతో సాంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబసభ్యులతో కలసి జస్టిస్ రమణ శుక్రవారం ఉదయం తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనలో గురువారంరాత్రి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ రమణ దంపతులు,కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం వేకువజామున సుప్రభాతసేవలో, అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న జస్టీస్ రమణ దంపతులకు ఆలయం మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి,టిటిడిఇఒ ఎవి ధర్మారెడ్డి ఆలయ సంప్రదాయంతో స్వాగతం పలికారు. ≫2

# చక్కెర ఫ్యాక్టరీలో పేలుడు

## ఇద్దరు మృతి, ఒకరికి తీవ్రగాయాలు

**కాకినాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త బ్యూరో:** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామ పంచాయతీ పరిధిలోగల ప్యారీ షుగర్స్ (పంచదార ప్రాసెసింగ్,ప్యాకింగ్ యూనిట్)లో శుక్రవారం ఘోర ప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఇతర సిబ్బంది, ప్రమాద సమయంలో సంఘటన స్థలంలో ఉన్న ఇతర కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్యాక్టరీలో గల 34లో లోడింగ్ యూనిట్ నందు ప్రమాద సమయంలో దాదాపు 10 మంది కార్మికులు లారీలో లోడ్ చేస్తున్నారని,



కార్మికులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కన్నబాబు, పోలీసులు అధికారులు

లోడ్‌కు ఉపయోగించే బెల్ట్ వద్ద విద్యుత్ సరఫరా చేసే వైర్ ఒక్కసారిగా పేలడంతో, వైరుకు సమీపంలో ఉన్న ఇద్దరి కార్మికుల శరీర బాగాలు ముక్కలుగా విడిపోవడంతో మృతి చెందారని,వీరితోపాటుసంఘటనాస్థలంలో గాయాలైనవారికి హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు.వీరిలో కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామానికిచెందిన రాయుడు వీర సత్యనారాయణ (36),సామర్లకోట మండలం వేట్లపాలెంగ్రామానికి చెందిన వీరమళ్ళ రాజేశ్వర రావు (45)లుమృతి చెందినట్లు,ఒకరి పరిస్థితి విషమంగాఉందని అధికారులు తెలిపారు. **హుటాహుటిన సంఘటనా స్థలానికిచేరుకున్నఎమ్మెల్యే కన్నబాబు,** ≫2



ప్రారంభం కానున్న విజయవాడ నూతన సివిల్ కోర్టుల భవన సముదాయం

# విజయవాడలో కొత్త సివిల్ కోర్టు భవనాలు

## నేడు ప్రారంభించనున్న సిజెఐ రమణ, సిఎం జగన్

**విజయవాడ క్రైం,ఆగస్టు 19,ప్రభాతవార్త:** కక్షిదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ నూతన సిటీసివిల్ కోర్టుల భవన సముదాయాన్ని నేడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిలు ప్రారంభించనున్నారు. సుమారు రూ.100కోట్ల వరకు ఈ భవన సముదాయానికి ఖర్చు చేసినట్లు సమాచారం. మాజీ బార్ అధ్యక్షులు చేకూరి శ్రీపతి రాష్ట్ర హైకోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో నత్తనడకన సాగుతున్న భవన నిర్మాణపనులు ఊపందుకున్నాయి. నిర్మాణం పూర్తయిన ఈ బహుళ అంతస్తు ≫2



మనీశ్ సిసోడియా



రామచంద్ర పిళ్లై

## అధికారం ముసుగులో

# లిక్కర్ దందా!


## ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా సహా 15 మందిపై ఎఫ్ఐఆర్

### ఢిల్లీ,హైదరాబాద్‌లో రోజంతా సోదాలు జరిపిన సిబిఐ

### ఎ-1 సిసోడియా, ఎ-2 అర్వా గోపికృష్ణ

### అభియోగాలకు గురైనవారిలో రామచంద్ర పిళ్లై, అర్జున్ పాండే, ఆనంద్ తివారి ప్రభృతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశ రాజధాని ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మరోసారి సిబిఐ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి మనీశ్ సిసోడియా నివాసంలో శుక్రవారం సిబిఐ అధికారులు సోదాలు నిర్వహిచారు. మద్యం విధానంపై దాఖలైన కేసు విచారణలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నారు. సిసోడియా నివాసంతో పాటు ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలోని 21 చోట్ల ఈ సోదాలు జరుపుతున్నట్లు అధికారుల వెల్లడించారు. అంతేకాకుండా ఢిల్లీ అబ్కారీ విధానంలో మొత్తం 15 మందిని నిందితులుగాచేర్చారు. వీరిలో ఎక్సైజ్ ఉన్నతాధికారులు, డిప్యూటి సిఎంతోపాటు పలువురు ప్రైవేటు కంపెనీలప్రతినిధులు కూడా ఉన్నారు. అప్పటి ఎక్సైజ్ ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.92 కోట్లు

మరణాలు-64.67 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 15,754

మరణాలు - 47

**తెలంగాణలో**

తాజా కేసులు- 450

మృతులు -0

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

## పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిందే

### ఎపి ఉద్యోగ సంఘాల పట్టు

### తెరపైకి జిపిఎస్



మంత్రుల కమిటీతో ఉద్యోగసంఘాల సమావేశం

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** సీపీఎస్ అమలుపై గతంలో ముఖ్యమంత్రి జగన్, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఉండాలని ఏపీ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సీపీఎస్ స్థానంలో జీపీఎస్‌ను అమలు చేస్తామన్న ప్రభుత్వ వాదనను వ్యతిరేకిస్తున్నాయి.గతంలో వాగ్దానం చేసినట్లే పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను అమలు చేయాలని కోరుతున్నాయి.ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ నిర్వహించిన చర్చలు కొలిక్కిరాలేదని,ఓపీఎస్ అమలునే తాము కోరుతున్నామని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేసారు.ఈ విషయంపై ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని వారు హెచ్చరిస్తున్నారు.ఓపిఎస్‌పై ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌చేస్తున్న క్రమంలో నిన్న ఉద్యోగుల కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం అంశంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిల అధ్వర్యంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. సాయంత్రం ఆరంభమై రాత్రి పొద్దుపోయే వరకు సుదీర్ఘంగా సుమారు 5 గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానంనే అమలు చేయాలని మంత్రుల కమిటీకి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అన్ని విధాలుగా మేలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. అయితే పలు దఫాలుగా చర్యలు జరిపి ఈ సమస్యకు త్వరలోనే ఒక ముగింపు పలకాలని ఇరుపక్షాలు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ సిపిఎస్ విధానం నుండి పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తే ప్రభుత్వంపై భవిష్యత్తులో ఎంత మేరకు ఆర్థిక భారం పడుతుందనే దానిపై అధికారులు కసరత్తు చేశారని, ఆ అంశాలను ఉద్యోగులతో సంప్రదించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. ఒక్క రోజులో సిపిఎస్‌పై నిర్ణయం తీసుకునేంఆదుకు అవకాశం లేదని పలు దఫాలుగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించిన మీదాట ఏమి చేయాలనే దానిపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఎంత మాత్రం వ్యతిరేకంకాదని కాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకుందన్నారు. ఇందుకు అన్ని ఉద్యోగ సంఘాలు కూడ ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్‌ఆర్) చిరంజీవి చైదరి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.గుల్జార్, జిఎడి కార్యదర్శి(సర్వీసెస్, హెచ్‌ఆర్)హెచ్ అరుణ్ కుమార్,ప్రభుత్వ(సలహాదారు ఉద్యోగుల సంక్షేమం) ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.ఉద్యోగ సంఘాల తరపున ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,ఏపి సెక్రటేరియట్ అసోసియేషన్ అధ్యక్షులు వెం కట్రామిరెడ్డి,ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు వైవి రావు, ఎపిజిఇఏ తరపున ఎల్వి యుగంధర్,ఎపి సిపిఎస్ ఉద్యోగుల సంఘం తరపున సతీష్‌కు మార్, ఎపిటిఎఫ్, యుటిఎఫ్, ఎస్టియు, తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఇతర ≫2

# పవర్ ఎక్ఛేంజిపై రాష్ట్రానికి అనుమతి

## బకాయిలు చెల్లించడంతో లావాదేవీలకు అంగీకారం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** బకాయిలు చెల్లించడంతో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు రాష్ట్రాలకు పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు చేసేందుకు కేంద్రం అనుమతి నిచ్చింది. పవర్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫారమ్‌లో కొనుగోలు, అమ్మకం నుండి తెలంగాణతో సహా 13 రాష్ట్రాలను నిషేధించిన ఒక రోజు తర్వాత అందులో 6 రాష్ట్రాలు బకాయిలను చెల్లించడంతో యధావిధిగా కరెంటు కొనుగోలుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంగీకారం తెలిపింది. ఈ ఆరు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఛత్తీసగఢ్, మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, మణిపూర్ ఉన్నాయి. అయితే తెలంగాణ డిస్కంలు బకాయిలను చెల్లించకపోవడంతో పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు విషయంలో నిషేధం అమల్లో ఉంది. విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కో) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా 13 రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) 5,085 కోట్ల రూపాయలు మేర బకాయిలు ఉండడం తెలిసిందే. దీంతో వీటిని పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు చేసే విషయంలో గురువారం అర్థరాత్రి నుండి నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో ఈ 13 రాష్ట్రాల్లోని ఆరు రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు శుక్రవారం తమ బకాయిలను చెల్లించాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ 412.69 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 381.66 కోట్ల రూపాయలు, జార్ఖండ్ 214.47 కోట్ల రూపాయలు, బీహార్ 173.50 కోట్ల రూపాయలు, మణిపూర్ 29.94 కోట్ల రూపాయలు, ఛతీస్‌గఢ్ రాష్ట్ర డిస్కంలు 27.49 కోట్ల రూపాయలను చెల్లించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు యధావిధిగా విద్యుత్ కొనుగోలుకు కేంద్రవిద్యుత్ మంత్రిత్వ శాఖ అనుమతినిస్తూ తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చేలా అనుమతినిచ్చింది. అయితే పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా కొనుగోలు చేసిన విద్యుత్ కోసం జనరేటర్లకు ఎటువంటి డబ్బు చెల్లించలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం పేర్కొనడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ మొత్తం 350 కోట్ల రూపాయలను చెల్లించినట్లు తెలిపారు. కేవలం సమాచారంలో గ్యాప్ వచ్చిన కారణంగా ఆంధ్రప్రదేశ్ బకాయిలను చెల్లించాల్సి న గడువు ముగిసినట్లు తెలిపిందని అన్నారు. కాగా బకాయిలు చెల్లించాల్సి న ఏడు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర డిస్కంలు 1,380.96 కోట్ల రూపాయలు, తమిళనాడు 926.16 కోట్ల రూపాయలు,రాజస్థాన్ 500.66 కోట్లు, జమ్మూ కశ్మీర్ 434.81 కోట్లు కర్నాటక 355.20 కోట్లు, మధ్యప్రదేశ్ 229.11కోట్లు, మిజోరం రాష్ట్ర డిస్కంలు 17.23 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉండడంతో వాటికి విద్యుత్ కొనుగోలు విషయంలో నిషేధం అమల్లో ఉంది.



పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సెప్టెంబర్ 7 నుండి రాహుల్ పాదయాత్ర

## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

### ఎఐసిసి జాతీయ కార్యదర్శి మయప్పన్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే ప్రధాన లక్ష్యంగా సెప్టెంబర్ 7 నుండి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ చారిత్రాత్మక పాదయాత్ర సాగుతుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) జాతీయ కార్యదర్శి మయప్పన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కృష్ణ ఆలవారు,ఏఐసిసి కార్యదర్శి క్రిస్టఫర్ తిలక్‌లు విచ్చేశారు.కార్యక్రమంలో ముందుగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తాజాగా రాష్ట్రంలో నిర్వహించిన ఆజాదికా గౌరవ్ పాదయాత్రలో ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలను వివిధ జిల్లాల ప్రతినిధులు వివరించారు. అలాగే వారి ≫2



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

# సెప్టెంబర్ 7 నుండి రాహుల్ పాదయాత్ర

నుండి కాంగ్రెస్‌ను ఎలా బలోపేతం చేసుకోవాలో సలహాలు,సూచనలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశంలోని యువజన కాంగ్రెస్‌ను పెద్ద కాంగ్రెస్ కంటే బలోపేతం చేయడానికి క్రియాశీలకంగా బూత్ స్థాయి నుండి తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ నడుం బిగించిందన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ మోడీ,జగన్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే తమ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఓ పక్కన నిరుద్యోగం,ఇంకో పక్కన పెరిగిన డీజిల్,పెట్రోల్,నిత్యవసర ధరలను ఖండిస్తూ దేశాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిన మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ముఖ్యంగా గత కాంగ్రెస్ పాలనలో దేశాభివృద్ధి,ఇప్పటి బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌సంస్థలకు కట్టబెడుతున్న విధానాన్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేస్తామన్నారు.తమ పార్టీలో కూడా వర్గపోరు ఉందని, అలా కాకుండా కుల,మత,ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల కార్యకర్తలు,నాయకులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి పార్టీని సంస్థాగతంగా దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడానికి యూత్ కాంగ్రెస్ పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రక్షా రామయ్య, కార్యదర్శి సాగరికరావు, ఉపాధ్యక్షుడు ఫిరోజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యధర్,అలాగే వివిధ జిల్లాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# విజయవాడలో కొత్త సివిల్ కోర్టు భవనాలు

భవంతిలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 8 అంతస్థులను నిర్మించారు. ఏడు అంతస్థుల్లోనూ నాలుగేసి న్యాయస్థానాలు పనిచేస్తాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కొంత మేర పార్కింగ్,క్యాంటిన్, బ్యాంకు, పోస్టాఫీస్‌లకు కేటాయించనున్నట్లు తెలియవచ్చింది. ఒక అంతస్థులో కాన్ఫరెన్స్ హాలు ఏర్పాటు చేశారు. ఈ బహుళ అంతస్థు భవనంలో 29 కోర్టులు ఏర్పాటు కానున్నట్లు సమాచారం. ఏడు లిఫ్ట్‌లు ఏర్పాటు చేస్తుండగా,వీటిలో న్యాయమూర్తులకు ప్రత్యేకంగా కొన్ని లిఫ్ట్‌లను కేటాయించనున్నట్లు తెలియవచ్చింది. ప్రతి అంతస్థు లోను న్యాయవాదులకు విశ్రాంతి గదులు కేటాయించారు. మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్రతి ఫ్లోర్‌లోను గదులను కేటాయించినట్లు సమాచారం. ఈ బహుళ అంతస్థుల భవన సముదాయం చుట్టూ ఉన్న పాత క్రిమినల్ కోర్టు భవనం,మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు భవనంలను తొలగించి ఆ ప్రదేశంలో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. రైల్వే కోర్టు,మున్సిపల్ కోర్టు మాత్రం ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే పని చేస్తాయని తెలుస్తోంది. భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో పాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు కూడా రానున్నట్లు సమాచారం. పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. అయితే సమావేశంలో సమస్యపై ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయం పాత పెన్షన్ విధానం అమలు మాత్రమే కావాలని ఉద్యోగ సంఘాలు గట్టిగా పట్టుబడుతున్నాయి.

# పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు

దన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్‌టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్ లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు. ఈ పనులు రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమ.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హస్టళ్ళ విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.ఆయా హస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్ళలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్ధులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారన్నారు, విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు.అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో వర్క్ ఫ్ర ం హోం కాన్సెప్ట్‌లో భాగంగా ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలనుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు విలేజీ లైబ్రరీలు ఉపయోగపడాలన్నారు.వీటిని సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టాలన్నారు.డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణం పూర ్తయితే వచ్చే ఉగాది నాటికి ఫేజ్-1లో కంప్యూటర్,ప్రింటర్లు,కంప్యూటర్లు ఇతర పరికరాలతో కూడిన పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీలు అందుబాటులోకి వస్తాయన్నారు.డిసెంబరు 2022 నాటికి ఫేజ్-2,జూన్ 2023 నాటికి మూడవ దశ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు.తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ అన్‌ఇంటరెప్టడ్(అవరోధాలులేని) బా ్యండ్ విడ్త్‌తో కూడిన ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు,గ్రామీణ ప్రాంతాలతో పాటుగా నగరాలు,పట్టణాల్లో డివిజన్,వార్డు స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# చక్కెర ఫ్యాక్టరీలో పేలుడు

**ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు :** ప్యారీ షుగర్స్‌లో ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదంపట్ల విచారం వ్యక్తం చేస్తూ ,ప్రమా దం జరగడానికి గత కారణాలపై దర్యాప్తు చేస్తామని,ప్రమాదానికి సంబందించినంత వరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**చాలా బాధాకరం : ఎమ్మెల్యే కురసాల:** ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నానని,ప్రమాదానికి గత కారణాలపై దర్యాప్తు జరిపించి, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం చేస్తామని తెలిపారు.

**భద్రతా ప్రమాణాలులేవు...కార్మికులకు న్యాయం చేయండి:** ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించడంలేదని,ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాలను తరలించారని కార్మికులు,కార్మిక సంఘనాయకులు ఆరోపించారు.

**టీడీపీ నాయకులు డిమాండ్ :** ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో దుర్ఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్న టీడీపీ జిల్లా కార్యదర్శి పిల్లి సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు.సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేస్తూ,ఫ్యాక్టరీ యాజమాన్యం మృతుల కుటుంబాలకు రూ.కోటి,క్షతగాత్రులకు రూ.25 లక్షలు నష్టపరిహారంచెల్లించాలని డిమాండ్ చేసారు.

**మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం చేయాలి: వివిధరాజకీయపార్టీలు,కార్మిక సంఘాలు:** ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో జరిగిన దుర్ఘటనను తెలుసుకున్న వివిద రాజకీయ పార్టీల నాయకులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని కార్మికులు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.బీజేపీ రూరల్ మండలం అద్యక్షుడు కాళ్ళ ధనరాజు, మీడియా ప్రతినిధి యనిమిరెడ్డి మాలకొండయ్య, రంబాల వెంకటేశ్వరరావు,బీఎస్పీ,సీపీఎం,సీపీఐ పార్టీలు బాధితులకు, కార్మికులకు అండగా నిలిచారు.



టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి నుంచి వెంకన్న ప్రసాదాలు అందుకుంటున్న జస్టిస్ రమణ దంపతులు

# తిరుమలేశుని సన్నిధిలో సిజెఐ ఎన్వీరమణ

తొలుత ఆలయంలోనికి చేరుకున్న జస్టీస్ రమణ దంపతులు ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని ఏడుకొండలస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం బహుకరించారు. వీరివెంట తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్‌భుయన్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవి రవీంద్రబాబు, దప్పాల వెంకటరమణ, చక్రవర్తి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మి, చిత్తూరుజిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి జస్టిస్ భీమ్‌రావు, తిరుపతి అదనపు న్యాయమూర్తి జస్టిస్ వీర్రాజు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్ బాబు,సివిఎస్‌ఓ నరసింహకిశోర్, అర్చకులు ఉన్నారు.

# పవర్ ఎక్ఛేంజిల నిషేధం ఎపికి వర్తించదు

## ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** పవర్ ఎక్స్చేంజీల ద్వారా కొనుగోలు చేస్తున్న విద్యుత్తుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి బకాయిలు లేదని ఏపీ ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె. విజయా నంద్ స్పష్టం చేసారు. ఏపీ,తెలంగాణలతో సహా పలు రాష్ట్రాలో విద్యుత్తు పంపిణీ సంస్థలు(డిస్కం) ఇంధన ఎక్స్చేం జీల నుంచి జరిపే రోజు వారి కరెంటు కొనుగోళ్ళపై కేంద్రప్రభుత్వం నిషేదం విధించింది.13 రాష్ట్రా లకు చెందిన 27 డిస్కమ్‌లకు నోటీసులను కేంద్రం జారీ చేసింది.వీటిలో మన రాష్ట్రానికి చెందిన ఎస్పీ డీసీఎల్,ఈపీడీసీఎల్,సీపీడీసీఎల్‌కుడా ఉన్నాయి.కేంద్రం లెక్కలను అనుసరించి ఏపీ రూ.412 కోట్లు బకా యిపడినట్లు కేంద్రంవిడుదల చేసిన జాబితాలో తెలిపింది. దీనిపై ఇంధనశాఖ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ కేవలం సమాచారలోపం వల్లే విద్యుత్తు క్రయ,విక్రయాల నిషేదిత జాబితాలో ఏపీని చేర్చారని చెప్పారు. విద్యుత్తు క్రయ,విక్రయాల విషయంలో కేంద్రం విధించిన నిషేదం ఏపీకి వర్తించదన్నారు. ఏపీ డిస్కమ్‌లు చెల్లించాల్సిన రూ.350 కోట్లు ఇప్పటికే చెల్లించేసాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్ళడంతో ఆ జాబితా నుంచి ఏపీని తొలిగించారని తెలిపారు.

# తెలంగాణలో కొత్తగా 450 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 450కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,31,265పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 30,212మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,71,36,513 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,24,360మంది కోలుకోగా (99.17శాతం) శుక్రవారం 476 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2794కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 220 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో5,భద్రాద్రి కొత్తగూడెంలో5,జగిత్యాలలో8,జనగామ్‌లో9,జయశంకర్ భూపాలపల్లిలో0,జోగులాంబ గద్వాలలో0, కామారెడ్డిలో3, కరీంనగర్‌లో10, ఖమ్మంలో11, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్ నగర్‌లో10, మహబూబాబాద్‌లో5, మంచిర్యాలలో7, మెదక్‌లో9, మేడ్చల్ మల్కాజిగిరిలో 25, ములుగులో 0 కేసులు నమోదయ్యాయి.

# లిక్కర్ దందా!

కమిషనర్ అర్వ గోపీకృష్ణ ప్రధాన నిందితునిగా సిబిఐ చేర్చింది. మొత్తం 11 పేజీల ఎఫ్ఐఆర్‌లో అవినీతి, నేరపూరిత కుట్ర, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడటం వంటివాటికి పాల్పడ్డారని సిబిఐ ఆరోపించింది. ఢిల్లీలో గతేడాది నవంబరులో కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన అబ్కారీ విధానంలో అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. మద్యం విధానంలో నిబంధనల ఉల్లం ఘన జరగడంతో పాటు విధానరమైన లోపాలున్నట్లు ఢిల్లీ ప్రధాన కార్యదర్శి నివేదిక ఇచ్చారు. టెండర్ల విధానంలో కొందరికి ఆయాచిత లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఈ ఉల్లంఘనలపై దర్యాప్తు చేపట్టాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, కేంద్ర దర్యాప్తుకు సిఫార్సు చేశారు. ఈ వ్యవహారంలో ఎక్సైజ్‌శాఖకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మనీశ్ సిసోడియా పాత్రనూ అందులో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సిబిఐ దర్యాప్తులో భాగంగా శుక్రవారం సోదాలు చేపట్టింది. సిసోడియా నివాసం, కార్యాలయంతో పాటు మాజీ ఎక్సైజ్ కమిషనర్ గోపీకృష్ణ తదితరుల ఇళ్లల్లో తనిఖీలు జరుపుతోది. సిబిఐ దాడుల విషయాన్ని మనీశ్ సిసోడియా ట్విట్టర్ వేదికగా ధృవీకరించారు. 'మా ఇంట్లో సిబిఐ అధికారులకు స్వాగతం పలికాం. దర్యాప్తునకు మా వైపు నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అప్పుడే నిజానిజాలు త్వరగా బయటకు వస్తాయి. అప్పటి వరకూ నా మీద ఎన్నికేసులు పెట్టినా ఏమీ జరగదు. ఉత్తమ విద్యకోసం నేను చేస్తోన్నకృషిని ఎవరూ ఆపలేరు.

అయితే దేశం కోసం మంచి పనులు చేస్తోన్న వారిని ఇలా వేధించడం దురదృ ష్టకరం. అందుకే మన దేశం నంబర్ వన్‌గా మారలేకపోతోంది' అని సిసోడియా మండిపడ్డారు. కొంతమంది కావాలనే ఢిల్లీలో విద్య, వైద్య శాఖలపై ఆరోపణలుచేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. అయితే అవన్నీ తప్పుడు ఆరోప ణలేనని, నిజాలన్నీ కోర్టులోనే బయటకు వస్తాయ న్నారు. అదే సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఢిల్లీ, ఎడ్యుకేషన్ మోడల్‌ను మెచ్చుకుంటూ అమెరికాలోని అతిపెద్ద వార్తా పత్రిక న్యూయార్క్ టైమ్స్ మొదటి పేజీలో మనీశ్ ఫోటోతో కూడినకథనం వేసినరోజే కేంద్రం ఆయనఇంటికి సిబిఐనిపంపించింది.సిబిఐని మేం స్వాగతిస్తున్నాం. పూర్తిగా సహకరిస్తాం. గతంలో కూడా మేం ఎన్నో పరీక్షలు, దాడులు ఎదుర్కొన్నాం. కానీ ఏమీ బయటకు రాలేదు. ఇప్పుడూ ఏమీ రాదు అని ట్వీట్ చేశారు. మరోవైపు సిసోడియా జైలుకు వెళ్లడం ఖాయం అని బిజెపి విమర్శిస్తోంది. ఆప్ అవినీతికి పాల్పడడం ఇదే తొలిసారి కాదని, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో భారీ అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. అప్పటికి ఎక్సైజ్ మంత్రిగా డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఉన్నారు. గోపీకృష్ణ కమిషనర్‌గాను, ఆనంద్ తివారి డిప్యూటి కమిషనర్, పంకజ్ భట్నాగర్ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారని సిబిఐ ఆరోపణలుచేసింది. మద్యం కంపెనీలు, మధ్యవర్తులు ఈ కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో కీలకంగా పనిచేసారని, వారి ఒత్తిళ్లు,ప్రమేయంతోనే వీటిని ఎక్కువ నిర్వహించినట్లు తెలిపారు. సిసోడియా సన్నిహితుడు అమిత్ అరోరా, దినేష్ అరోరా, అర్జున్ పాండేలు లిక్కర్ లైసెన్సులనుంచి కమిషన్‌లు వసూలుచేసారని, ఎన్నికైన ప్రజాప్రతినిదులకు వీటిని అందచేసారని సిబిఐ ఆరోపించింది. సిసోడియా ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న కాలంలోనే కొత్త మద్యం పాలసీని ప్రవేశపెట్టారని, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి అవసరం లేకుండానే ఢిల్లీలోమద్యం విక్రయించుకునేవిధంగా కొత్తపాలసీని రూపొందించారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు తెలియకపోవడంపైనే గవర్నర్ వినోద్ కుమార్ సక్సేనా సిబిఐ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గవర్నర్ సక్సేనా ఇచ్చిన సిఫారసుతోనే ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసి సిబిఐ సిసోడియా నివాసంలో విస్తృత తనిఖీలుచేపట్టింది. న్యూయార్క్‌టైమ్స్‌లో ముఖచిత్ర కథనం సిసోడియాపై వచ్చిందని, ఈ కక్షతోనే బిజెపి ప్రభుత్వం ఆయన్ను టార్గెట్‌చేసిందని ఆప్ ఆరోపించింది. బిజెపి ఇప్పటికే దర్యాప్తుసంస్థలను వినియోగించి ఆప్‌ను భయపెడుతోందని, కేజ్రీవాల్ రానున్న ఎన్నికల్లో ప్రధానిమోడీకి ప్రధాన పోటీదారుగా నిలుస్తారన్న భయంతోనే ఈదర్యాప్తుసంస్థలను ఉపయోగించి భయకంపితులను చేయాలని చూస్తోందని ఆప్ ఆరోపించింది.

### సిబిఐ ఎఫ్ఐఆర్‌లో సిసోడియా సహా 15 మంది నిందితులు

ఢిల్లీ లెఫ్టినెంట్‌గవర్నర్ వినోద్‌కుమార్ సక్సేనా ఇచ్చిన ఆదేశాలమేరకు సిబిఐ నమోదుచేసిన కేసులో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనిష్ సిసోడియాతోపాటు ఎక్సైజ్ ఉన్నతాధికారులు, బ్రోకర్లు, దళారులు, మద్యం వ్యాపా రులు అనేకమంది ఉన్నారు. మొత్తం సిసోడియాతోసహా 15 మందిపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. కమిషనర్ అరవగోపీకృష్ణ, డిప్యూటి కమిషనర్ ఆనంద్ తివారి, అసిస్టెంట్ కమిషనర్ పంకజ్ భట్నాగర్, ఈవెంట్ కంపెనీ ఓన్లీ మచ్‌లౌడర్ అధినేత విజయ్‌నాయర్, పెమోద్‌రికార్డ్ సంస్థ మాజీ ఉద్యోగి మనోజ్ రాయ్, బ్రిడ్‌కో సేల్స్ సంస్థ డైరెక్టర్ అమన్‌దీప్ ధాల్, ఇండోస్పిరిట్‌గ్రూప్ సంస్థ ఎండి సమీర్ మహేంద్రు, బడ్డీ రిటైల్ ప్రైవేటుసంస్థ డైరెక్టర్ అమిత్ అరోరా, అలాగే బడ్డీ రిటైల్ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. దినేష్ అరోరా, మెస్సర్స్ మహదేవ్ లిక్కర్స్, మహదేవ్ లిక్కర్స్ అధీకృత సంతకందారు సన్నీ మార్వా,మరో మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై, తెలంగాణలోని కోకాపేటకు చెందిన సుశీరియాల్టీ, నేషనల్ మీడియా సెంటర్ ప్రతినిధి అర్జున్‌పాండే, ఇతర గుర్తుతెలియన ప్రైవేటు వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులపైనా కేసులు నమోదు చేస్తున్నట్లు సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో వివరించింది.

## వారం - వర్జ్యం

**20-8-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
నవమి రా.1-48; రోహిణి పూర్తి
వర్జ్యం రా.9-39 ల 11-22
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృధా ఖర్చులు అధికం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృషభం:** దూరపు బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. వాహన యోగం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందుతారు. ధార్మిక చర్చల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** వృధా కాలక్షేపం చేస్తారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు వుంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. చిరు వ్యాపారులకు లాభం.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధార్మిక చింతన అలవడుతుంది. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విదేశీయాన కోరిక తీరే సూచనలున్నాయి.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**మకరం:** మొండి బకాయిలు వసూలు. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనులు వాయిదా.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:19/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 372186
2nd Prize Rs.7000/- 27981
3rd Prize Rs.3500/-
04372 12541 17359 27027 39018
42139 42989 46153 46855 65582
4th Prize Rs.200/-
2015 2295 3547 3575 3843 3861 6477
6757 6829 8113
5th Prize Rs.100/-
0973 2002 2494 2650 6634 6763 7311
8654 9116 9327
6th Prize Rs.50/-
0033 1524 2962 4224 5807 7058 8880
0355 1553 2967 4280 5876 7305 8889
0512 1566 3165 4523 5958 7499 9250
0724 1592 3266 4662 5973 7605 9410
0762 1597 3366 4755 5997 7633 9506
0866 1850 3390 4923 6060 7721 9772
0996 1868 3507 4960 6182 7930 9796
1020 2418 3514 4988 6188 8166 9883
1101 2436 3552 5025 6292 8359 9892
1181 2617 3708 5292 6466 8374 9940
1237 2722 3718 5309 6545 8631
1260 2820 3839 5316 6603 8710
1273 2834 3872 5322 6753 8734
1366 2910 3993 5439 6999 8778
1417 2958 4055 5642 7007 8853

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 824695
2nd Prize Rs.7000/- 82280
3rd Prize Rs.3500/-
03709 28478 40828 62817 69510
79053 80228 84874 89212 93247
4th Prize Rs.200/-
0694 1847 5373 5426 6485 6706 6709
6869 9348 9637
5th Prize Rs.100/-
0512 1422 1773 4196 4637 5900 6737
6911 7047 7185
6th Prize Rs.50/-
0021 1327 3035 4983 6587 7986 8883
0029 1350 3045 5012 6588 8122 9153
0030 1382 3134 5063 6628 8130 9189
0283 1508 3143 5166 6667 8138 9194
0285 1520 3216 5215 6675 8146 9234
0400 1688 3252 5306 7000 8264 9327
0430 1885 3260 5502 7050 8336 9410
0508 1903 3263 5518 7236 8352 9540
0565 2324 3384 5681 7468 8394 9829
0746 2381 3483 5773 7615 8482 9881
0763 2400 4004 5929 7648 8673
0831 2496 4329 6006 7649 8780
0858 2523 4423 6431 7670 8827
1125 2561 4685 6446 7880 8866
1185 2630 4967 6462 7968 8881

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:19/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 696537
2nd Prize Rs.7000/- 44594
3rd Prize Rs.3500/-
01431 14431 24351 35460 35950
36847 59330 73106 81727 89279
4th Prize Rs.200/-
1634 3068 3537 4738 5497 6495 7453
8628 9355 9775
5th Prize Rs.100/-
0494 0817 2363 2386 3654 4954 5821
7403 7848 8572
6th Prize Rs.50/-
0064 1707 3152 5183 6277 7409 8574
0140 1767 3172 5194 6437 7414 8703
0276 2015 3332 5236 6464 7513 8758
0387 2099 3385 5416 6723 7569 9047
0398 2107 3423 5483 6757 7576 9130
0450 2279 3457 5494 6788 7620 9179
0524 2280 3524 5514 6869 7759 9259
0637 2305 3601 5516 7128 7780 9499
0790 2563 4551 5627 7181 7808 9508
0855 2789 4619 5790 7207 7860 9835
1108 2864 4635 5878 7216 7920
1164 2913 4693 6136 7221 8157
1398 2918 4818 6200 7304 8171
1471 3042 4917 6229 7313 8204
1475 3133 4970 6268 7367 8278

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 186611
2nd Prize Rs.7000/- 52616
3rd Prize Rs.3500/-
15600 39100 39646 41120 46424
49198 50584 54925 65269 89327
4th Prize Rs.200/-
0569 1741 2879 3520 3755 3928 6214
6894 8883 9597
5th Prize Rs.100/-
0938 0966 2202 3471 6008 6843 7038
8165 8639 8663
6th Prize Rs.50/-
0299 1333 2467 4211 5943 7372 8958
0488 1353 2480 4379 5951 7410 8999
0545 1368 2733 4424 6069 7562 9287
0592 1504 2965 4486 6385 7595 9338
0596 1592 2988 4549 6416 7770 9429
0701 1592 3066 4804 6513 8072 9661
0733 1615 3103 5011 6615 8107 9674
0856 1789 3166 5124 6746 8182 9762
0881 2103 3493 5353 6811 8280 9946
0962 2113 3667 5391 7005 8414 9997
1078 2155 3675 5396 7091 8471
1133 2174 3908 5644 7112 8629
1198 2242 4047 5764 7142 8795
1221 2378 4135 5836 7244 8798
1279 2445 4183 5916 7362 8830

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:19/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 765382
2nd Prize Rs.7000/- 01370
3rd Prize Rs.3500/-
30221 36704 36774 48390 61376
62716 71496 75087 76412 95437
4th Prize Rs.200/-
0235 1385 1423 2140 3049 4781 4856
5627 8426 9987
5th Prize Rs.100/-
1137 1578 2054 3252 5482 5701 8280
8551 9269 9680
6th Prize Rs.50/-
0148 1737 2941 4991 6193 7331 8853
0183 1885 3025 5050 6312 7476 8878
0222 1994 3358 5095 6404 7591 8911
0258 2004 3523 5110 6443 7680 8970
0339 2038 3624 5120 6650 7816 9178
0523 2074 3805 5134 6674 7908 9199
0635 2291 3927 5166 6675 7989 9265
0661 2295 3963 5207 6777 8206 9406
0747 2431 4093 5330 6852 8270 9512
0882 2530 4101 5334 6927 8276 9647
1037 2556 4170 5449 6962 8299
1098 2669 4308 5454 7032 8437
1174 2671 4690 5578 7179 8566
1467 2699 4744 6019 7255 8621
1586 2727 4973 6164 7321 8827

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 562749
2nd Prize Rs.7000/- 15001
3rd Prize Rs.3500/-
09871 14870 19659 32198 38652
40429 56815 90964 92707 97073
4th Prize Rs.200/-
3848 4072 4181 4801 7742 8041 8420
8461 9057 9077
5th Prize Rs.100/-
0467 1289 1643 4879 6040 6432 7397
8665 8896 9475
6th Prize Rs.50/-
0137 1424 2789 4336 5649 7856 8658
0358 1465 2856 4444 6005 7862 8876
0445 1501 2862 4595 6267 7982 8966
0690 1606 2929 4607 6439 8015 9056
0704 1794 2956 4654 6478 8071 9172
0735 1810 3096 4787 6521 8084 9202
0816 1890 3169 4888 6546 8112 9325
0845 2025 3359 5044 7214 8117 9623
0869 2115 3447 5119 7230 8173 9736
0894 2143 3550 5134 7253 8209 9901
0927 2271 3647 5242 7273 8448
1037 2329 3835 5334 7463 8550
1076 2671 3922 5347 7561 8578
1112 2743 4290 5382 7643 8583
1248 2758 4327 5463 7762 8612

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:19/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 118150
2nd Prize Rs.7000/- 26407
3rd Prize Rs.3500/-
10303 12417 15375 19843 24114
45296 52927 77268 86109 94302
4th Prize Rs.200/-
0695 0696 1507 1946 2272 5521 7026
7413 7454 8900
5th Prize Rs.100/-
0026 0121 1973 2726 3350 3749 4456
4996 5857 6991
6th Prize Rs.50/-
0035 1438 2799 4500 5675 7497 9402
0392 1588 2918 4520 5767 7508 9425
0431 1687 2928 4661 5785 7829 9509
0437 1738 2983 4663 6120 7953 9603
0469 1936 3131 4979 6198 8130 9636
0487 1944 3230 5042 6323 8133 9787
0613 1966 3252 5055 6563 8310 9907
0693 2090 3415 5243 6721 8330 9955
0745 2177 3505 5259 6903 8334 9967
0804 2283 3561 5332 7149 8615 9989
0806 2503 3664 5343 7185 8676
1108 2524 3927 5463 7224 8920
1155 2694 4034 5533 7228 9018
1209 2708 4170 5598 7364 9073
1436 2753 4208 5628 7369 9386

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 687569
2nd Prize Rs.7000/- 06409
3rd Prize Rs.3500/-
01287 10802 12822 23925 52023
53735 54514 65970 80248 86808
4th Prize Rs.200/-
0766 0798 1269 5216 6007 6868 7319
7419 8237 9156
5th Prize Rs.100/-
0173 0324 2898 3679 3862 4129 4865
5944 7216 9457
6th Prize Rs.50/-
0016 0982 3014 3811 5295 6892 8672
0042 1056 3051 3828 5342 6919 9192
0217 1125 3065 3949 5398 7152 9248
0275 1661 3135 3954 5595 7396 9381
0316 1730 3159 4159 5608 7415 9438
0335 1741 3186 4210 5659 7424 9523
0506 2031 3208 4312 5661 7546 9637
0507 2146 3214 4453 5688 7588 9718
0597 2345 3305 4608 5853 7833 9836
0699 2456 3317 4869 6159 7865 9987
0814 2617 3324 4871 6363 8013
0857 2662 3439 5061 6618 8047
0889 2938 3528 5095 6714 8225
0910 2951 3563 5175 6724 8253
0946 3006 3671 5217 6873 8488

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:19/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 354581
2nd Prize Rs.7000/- 75665
3rd Prize Rs.3500/-
00904 04422 11486 20232 47184
59916 69353 73581 81296 96536
4th Prize Rs.200/-
1029 1890 3050 4231 4373 6019 6176
6438 6732 8426
5th Prize Rs.100/-
1194 2295 2392 3567 4156 5215 6122
8012 8061 8794
6th Prize Rs.50/-
0045 1642 2904 4378 5782 6963 8498
0196 1656 3220 4426 5808 7010 8531
0293 1934 3391 4446 5847 7171 8673
0364 2191 3492 4619 5914 7265 9102
0397 2226 3559 4839 5991 7469 9315
0554 2340 3678 4864 6081 7548 9529
0642 2378 3693 4944 6124 7560 9564
0829 2461 3717 5157 6327 7674 9729
0871 2476 3836 5180 6383 7718 9792
1202 2507 3848 5219 6533 7788 9817
1231 2587 3931 5347 6562 7895
1365 2603 3958 5444 6621 8212
1519 2683 4011 5529 6762 8247
1532 2756 4119 5662 6914 8404
1609 2890 4343 5698 6941 8429

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 253283
2nd Prize Rs.7000/- 68906
3rd Prize Rs.3500/-
08904 16199 17398 25465 35014
44584 52609 61924 74698 83669
4th Prize Rs.200/-
1481 2649 4242 4448 6214 8089 8709
9458 9588 9761
5th Prize Rs.100/-
4140 4533 4923 5490 6078 6159 6439
7807 8315 9917
6th Prize Rs.50/-
0156 2000 3249 5333 6603 7561 9135
0244 2091 3273 5358 6616 8080 9251
0613 2160 3384 5450 6638 8222 9327
0751 2175 3538 5484 6906 8415 9357
0765 2251 3662 5645 6927 8524 9363
0770 2293 3810 5652 6963 8565 9371
1286 2684 3825 5788 6982 8578 9475
1443 2763 4190 5811 6989 8625 9497
1520 2765 4225 5968 7068 8634 9616
1595 2786 4365 6018 7103 8743 9938
1686 2832 4740 6115 7136 8746
1768 2908 4791 6345 7145 8749
1801 3015 4911 6430 7274 8903
1853 3083 4949 6515 7509 8929
1987 3188 5306 6560 7546 9097

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:19/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 929315
2nd Prize Rs.7000/- 86758
3rd Prize Rs.3500/-
18744 29620 31579 42519 53310
53971 64730 75937 86891 97118
4th Prize Rs.200/-
0126 3884 4623 5487 6393 7299 8231
9110 9241 9735
5th Prize Rs.100/-
0570 3687 4854 5498 6757 7576 8187
8771 8836 9149
6th Prize Rs.50/-
0260 1425 2920 4832 6384 7327 8596
0273 1486 3064 4835 6397 7574 8751
0333 1632 3185 4943 6464 7631 9269
0377 1726 3202 5467 6534 7729 9306
0592 1768 3266 5544 6575 7730 9393
0735 1910 3411 5622 6610 7874 9604
0757 2165 3482 5868 6735 7949 9711
0843 2449 3592 5918 6842 7967 9730
1078 2522 3954 6023 6971 8043 9802
1092 2548 4036 6062 7000 8109 9997
1097 2650 4213 6131 7052 8168
1213 2705 4473 6309 7097 8225
1232 2709 4482 6313 7133 8248
1253 2759 4661 6365 7273 8404
1366 2909 4764 6370 7308 8472

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 863452
2nd Prize Rs.7000/- 96342
3rd Prize Rs.3500/-
17472 28439 39371 41252 41928
52622 63966 74706 85311 96956
4th Prize Rs.200/-
1136 2405 3367 4388 4914 7827 7937
8565 9503 9793
5th Prize Rs.100/-
1940 2168 3992 5791 6372 7621 9092
9450 9552 9572
6th Prize Rs.50/-
0096 1396 2800 4154 6206 7884 9147
0115 1445 3046 4232 6303 7902 9306
0173 1458 3109 4415 6347 7951 9327
0325 1526 3159 4539 6693 8085 9405
0367 1645 3172 4570 6757 8134 9461
0375 1699 3206 4606 6758 8209 9515
0405 1856 3551 4608 7072 8252 9569
0448 1959 3583 4795 7170 8351 9570
0605 2041 3630 4896 7278 8590 9686
0606 2141 3643 5016 7481 8611 9791
0640 2346 3665 5229 7511 8682
0674 2362 3877 5473 7541 8697
0782 2514 3935 5614 7745 8800
1095 2657 4066 5894 7749 8870
1386 2694 4143 6034 7815 8988



## సామరస్య భావనతో కలిసి పనిచేద్దాం

### రైల్వే సిబ్బందితో సద్భావన దినోత్సవ ప్రతిజ్ఞ

### చేయించిన ఎడిఆర్ఎం బి.మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం పరిమితులకు లోబడి, ఎలాంటి భేదాభిప్రాయాలను, హింసలకు తావు లేకుండా సామరస్యంతో క్రియాశీలకంగా స్నేహపూర్వ వాతావరణంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అదనపు డిఆర్ఎం బి.మురళీ కృష్ణ రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 78వ జన్మదినం సందర్భంగా స్థానిక డివిజనల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన సద్భావన దినోత్సవ కార్యక్రమంలో ఆయన రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తూ.. జాతీయ సమైక్యతకు అవరోధాలైనా, మతోన్మాదం, కులతత్వం, ప్రాంతీయ వాదం,భాషోన్మాదాలకు అతీతంగా ప్రజలలో సామరస్య భావనతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ అనురాగ్ వాద్వ, డిపిఓ సయ్యద్‌నూర్ ఉల్ హక్, ఎ పిఓలు కిశోర్‌కుమార్, సెల్వకుమార్; సీనియర్ డిసిఎం పశాంత్‌కుమార్, సీనియర్ డిఇఎన్ వామన మూర్తి, సీనియర్ డిఇఇ బండ్ల నరేష , సీనియర్ డివిజనల్ పర్యావరణ, గృహ సంరక్ష అధికారిశీతల బన్సల్, చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ (సమన్వయం)షేక్ ఖాదర్ వలి,కార్మికసంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, డివిజనల్ కార్యాలయంలోని అన్ని విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో ఎలక్ట్రికల్-పెట్రోలుతో స్కూటీ తయారీ



### యువకుడు వినూత్న ప్రయోగం

**రాజవొమ్మంగి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజుజిల్లా రాజ వొమ్మంగి మండలకేంద్రంలో సామన సురేష్ అనే యువకుడు తక్కువ ఖర్చుతో ఎలక్ట్రికల్, పెట్రోల్ రెండూ ఉపయోగపడే స్కూటీని తయారు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసి అభినందనలను అందుకుంటున్నాడు. సురేష్ మాట్లాడుతూ తన సోదరికోసం యాక్టివ్ స్కూటీకి రూ.28వేలు వెచ్చించి తెచ్చిన ఎలక్ట్రికల్ సామాగ్రిని ఏర్పాటు చేసామన్నారు. రూ.10లు విద్యుత్ చార్జింగ్‌తో 60 కి.మీ. ఈ స్కూటీపై ప్రయాణం చేసే అవకాశం ఉందని, ఒకవేళ స్కూటీ ఆగిపోతే పెట్రోల్ ట్యాంక్‌లో నింపితే దానితో ప్రయాణం చేసేలా రెండు విధాలుగా తయారు చేసినట్లు సురేష్ అన్నారు. గతంలో ఎలక్ట్రికల్ సైకిల్‌ను కూడా సురేష్ తయారు చేయడం జరిగింది. రోజురోజుకూ పెరుగుతున్న ఇంధన ధరలు నేపథ్యంలో ఈ స్కూటీ సామాన్యుడుకి ఉపయోగకరమే మరి.

## నేడు సిజెఐ జస్టిస్ రమణకు 'పట్టా'భిషేకం

### నాగార్జున వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రదానం

### గవర్నర్ హరిచందన్‌చే గౌరవ డాక్టరేట్ అందజేత



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణకు నేడు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే 37, 38వ స్నాతకోత్సవంతో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు. విశ్వవిద్యాలయ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ నేతృత్వంలో స్నాతకోత్సవంజరుగుతుంది. ఉదయం 11.30గం.లకు ప్రారంభమయ్యే స్నాతకోత్సవంలో జస్టిస్ ఎన్.వి.రమణ ముఖ్య అతిథిగా పాల్గొని సందేశం ఇవ్వనున్నారు. స్నాతకోత్సవానికి సంబందించి అన్ని ఏర్పాట్లను వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ పూర్తిచేశారు.శుక్రవారం ముందస్తు స్నాతకోత్సవంను విజయవంతంగానిర్వహించారు. స్నాతకోత్సవం నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండారెవిన్యూ,పోలీస్ యంత్రాంగాలు కట్టుదిట్ట చర్యలు తీసుకుంటున్నారు.

**నాటి విద్యార్థి నేడు ముఖ్యఅతిథి:** వర్సిటీ పూర్వ విద్యార్థిగా ఇక్కడ న్యాయశాస్త్ర కోర్సుచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ అనతి కాలంలోనే న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఎదిగారు. న్యాయస్థానాలకు వచ్చే కేసులను చాలా క్షుణ్ణంగా పరిశీలించే గుణం ఆయనలో ఉంది. దేశంలో ఉన్న ఆయా రాష్ట్రాల హైకోర్టుల్లో ఖాళీగా న్యాయమూర్తుల పోస్టుల భర్తీలో ప్రత్యేక శ్రద్ధ చూపిన వ్యక్తిగా జస్టిస్ రమణ నిలుస్తారు. కేసుల విచారణలో ధైర్యంగా, సాహసవంతమైన నిర్ణయాలు తీసుకునేవారు. ఏఎన్‌యు పూర్వ విద్యార్థిగా ఉన్న ఆయన నేడు దేశఅత్యున్నత న్యాయస్థానంకు ఛీఫ్ జస్టిస్‌గా ఉన్నారు. అటువంటి ప్రతిభావంతున్ని గౌరవించి సముచ్చిత స్థానం కల్పించేందుకు ఏఎన్‌యు ముందుకు వచ్చింది.

## ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం ఫెర్రీ ఘాట్ వద్ద ఆరుగురు విద్యార్థులు గల్లంతు

### ఐదుగురిని రక్షించిన ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానికులు


**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం ఫెర్రీ ఘాట్ వద్ద ఆరుగురు విద్యార్థులు కృష్ణా,గోదావరి నది సంగమ ప్రాంతంలో గల్లంతయ్యారు.అయితే వెంటనే అప్రమత్తమైన ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది,స్థానికులు అక్కడకు చేరుకుని వెంటనే అయిదుగురు విద్యార్థులను కాపాడారు.ఒక విద్యార్థి ఆచూకీకోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.వీరందరు కొండపల్లి బి కాలనీకి చెందిన వారిగా గుర్తించారు.గల్లంతయిన ఒక విద్యార్థి పేరు లోకేష్‌గా స్థానికులు తెలిపారు. మొత్తం విద్యార్థులు కొండపల్లి జిల్లా పరిషత్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు.వీరంతా ఇంట్లో తల్లిదండ్రులకు తెలపకుండా ఫెర్రీకి స్నానాకి వచ్చారు. వారు నీటిలో దిగిన వెంటనే వరద ప్రవాహం ఎక్కువండడంతో గాలింపు చర్యలుకష్టంగా ఉన్నట్లు ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది తెలిపారు.గల్లంతయిన విద్యార్థి లోకేష్ తల్లిదండ్రులు కుమారుని ఆచూకి తెలియకపోవడంతో విలపిస్తున్నారు.

# ప్రస్తుత రాజకీయపరిస్థితుల్లో గాంధీ ఆత్మకథ చదవాలి

### ఆప్తమిత్రుడు,అపూర్వసహోదరుడు భూమన కరుణ :సుప్రీంకోర్టు సిజె జస్టిస్ రమణ వ్యాఖ్యలు

**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** మానవుడు మహాత్ముడుగా మారిన గాంధీ పరిణామ వాస్తవాలకు అనుగుణంగా ప్రచురించారని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ గాంధీ ఆత్మకథ చదవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ కోరారు. భవిష్యత్ తరాలకు సత్యశోధన మహాత్ముని ఆత్మకథ అనువాదం పుస్తకాన్ని ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తీసుకురావడం అభినందనీయమన్నారు. శుక్రవారం తిరుపతికి సమీపంలోని ఓ హోటల్‌లో ఈ పుస్తకాన్ని జస్టిస్ ఎన్వి రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చరిత్రను వాస్తవాలకు అనుగుణంగా ప్రస్తుత రాజకీయపరిస్థితుల్లో ప్రచురించడం కరుణాకర్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ ముఖ్యఅతిథిగా పిలవడం సంతోషంగా వుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో నిజం చెప్పడం ఎంత కష్టమో , చేసిన తప్పును అందరి సమక్షంలో సభావేదికగా ఒప్పుకోవడం అనేది భూమన కరుణాకర్‌రెడ్డి నిబద్ధతలో నాకు మాటలు రావడంలేదని, ఏ విధంగా గౌరవించాలో కూడా అర్ధంకాలేదని అన్నారు.

**భూమన కరుణను ప్రశంసలతో ముంచెత్తిన జస్టిస్ రమణ:** తిరుపతిలో గాంధీపై పుస్తక ఆవిష్కరణ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని తనదైన రీతిలో ప్రశంసించారు. నాకు ఆప్తమిత్రుడు, అపూర్వసహోదరుడు భూమన కరుణాకర్‌రెడ్డి అని సంభోధించారు. రాజకీయాల్లో కరుణాకర్‌రెడ్డి నిర్మొహమాటంగా ఉంటూ నెట్టుకురావడం గొప్పవిషయమన్నారు. కరుణాకర్‌రెడ్డిని ప్రస్తుత పార్టీగానీ, గతంలో ఉన్న పార్టీగానీ సరైన రీతిలో ఉపయోగించుకోలేదని నా అభిప్రాయమన్నారు. నిర్మొహమాటంగా ఉండే కరుణాకర్‌రెడ్డిని ఎందుకు పెద్దపదవులు వరించలేదో అర్థంకాలేదని అన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వస్తాయని తెలిసినా ఎప్పుడూ కరుణాకర్‌రెడ్డి నాకు ఆత్మీయుడుగానే ఉంటారన్నారు. నాకు ఆత్మీయుడని సమానమని జస్టిస్ రమణ పొగిడారు. గతంలో తుడ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుపతిలో తెలుగు మహా సభలు నిర్వహించారని, మరోసారి తెలుగుమహాసభలు తిరుపతిలో నిర్వహించాలని కరుణాకర్ రెడ్డిని కోరుతున్నానని అన్నారు. నైతికతో కూడిన రాజకీయాలు చేసే ఉద్యమానికి కరుణాకర్‌రెడ్డి నాయకత్వం వహించాలని జస్టిస్ రమణ పిలుపునిచ్చారు. అనంతరం కరుణాకర్‌రెడ్డి కూడా గాంధీ జీవితచరిత్ర విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, మూడు జిల్లాల కలెక్టర్లు వెంకటరమణా రెడ్డి (తిరుపతి), ఎం,హరినారాయణ (చిత్తూరు), పిఎస్ గిరీషా (అన్నమయ్య), తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# పిహెచ్‌సిలకు చేరని మందులు..గిరిజనుల ఇబ్బందులు

### అల్లూరి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులకు మందులను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఎక్కడ..

**రాజవొమ్మంగి, అగస్టు 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులను జిల్లా కేంద్రం నుండి మందులను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేయకపోవడంతో పిహెచ సిలకు వచ్చే రోగులు, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 62 పిహెచ్‌సిలు, 5 సిహెచ్‌సిలు, రంపచోడవరం, అరకులో ఏరియా హాస్పటల్స్ ఉన్నాయి. ప్రతీ మూడు నెలలకొకసారి ఆన్‌లైన్ ఇండెంట్ ప్రకారం మందులు పిహెచ్‌సిలకు చేరే పద్ధతి జిల్లా విభజనకు ముందు సకాలంలో జరిగేది. జూలై, అగష్టు, సెప్టెంబరు నెలలకు కలిపి పిహెచ్‌సిలకు చేరాల్సిన మందులు ఇంకా రాలేదు. జిల్లాలో డ్రగ్ స్టోర్‌లో ఆన్‌లైన్ పంపిన జాబితా మందులు లేనప్పుడు నాన్‌అవైల్‌బులిటీ (ఎన్.ఓ.సి) తీసుకుని పిహెచ్‌సిల బడ్జెట్ నుండి ఆమందులను కొనుగోలు చేసే సౌలభ్యం ఉండేది. జిల్లాలో అసలు డ్రగ్ స్టోర్ లేనప్పుడు లేని మందులకు ఎన్.ఓసి ఎలా ఇస్తారు.. పిహెచ్‌సిల మెయింటినెన్స్‌కి ఇచ్చిన నిధులు లేవు. ఈవిషయాలపై అల్లూరి జిల్లా వైద్యాధికారిణి డా.బి. సుజాతను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా రంపచోడవరం డివిజన్ పరిధిలో హాస్పటల్స్‌కు కాకినాడ, పాడేరు డివిజన్‌కు విశాఖపట్నం డ్రగ్ స్టోర్ నుండి మందులు సరఫరా జరుగుతుందని అన్నారు. పిహెచ్‌సిల మెయింటినెన్స్ నిధులు, అల్లూరి జిల్లా కేంద్రంలో డ్రగ్‌స్టోర్ ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపామన్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలు వలన టైపాయిడ్ బారిన పడివారు పిహెచ్‌సిలకు వస్తున్న రోగులు సంఖ్య పెరుగుతుంది. టైపాయిడ్ తీవ్రతను బట్టి టాగ్జిమ్ అనే ఇంజక్షన్లు ఒక రోగికి ఐదు రోజులు పాటు 10 ఇంజక్షన్లు చేయాలి. ప్రభుత్వ ఉచిత వైద్యానికి వచ్చే గిరిజనులు మందులను బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

గ్యాస్ట్రిక్ సమస్యకు పాం టాప్, రేంటాక్ అనే మందులు పిహెచ్‌సి ఉండాలి. ఆమందులు లేక పోతే ఒక్కో మాత్రరూ.5లు వంతున మందులు షాపుల్లో కొనుక్కోవలసి వస్తోంది. పారాసిట్‌మాల్, టిటి ఇంజక్షన్లు ఇలా మందులు కొరత ఉన్నా వైద్యసిబ్బంది బయటకు చెప్పలేక అంతర్మధనం చెందుతున్నారు. అల్లూ రి జిల్లాలోగల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్యసిబ్బంది సమస్య ఉంది. అల్లూరి జిల్లా కేంద్రం దూరాబారమైన గిరిజనులకు వైద్య సమస్యలు జిల్లా కేంద్రంకు చేరడం కష్టతరమే.







# టిడిపి నేతల వాహనాలను అడ్డుకున్న పోలీసులు

**పలాస, ఆగస్టు 19 ప్రభాతవార్త:** పలాస మండలం లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఎంపి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషలను పోలీసులుభారీగా మోహరించి వారి వాహనాలను అడ్డుకున్నారు. పలాసలో టీడీపీ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ నివాస గృహాన్ని గురువారం రాత్రి తొలగించేందుకు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సిద్ధంకావడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలాసకౌన్సిలర్ నివాస గృహానికి వెళ్లేందుకు వచ్చిన అచ్చెన్నాయుడు,రామ్మోహన్‌నాయుడు, గౌతు శిరీషలను లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద నోటీసు ఇచ్చారు. అరెస్ట్ చేసి టెక్కలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# శివయ్య దర్శనానికి వచ్చి తిరిగిరాని లోకాలకు..

### తమిళనాడు వాసుల విషాదం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** సుదూరప్రాంతం నంచి వాయు లింగేశ్వరుని దర్శనానికి వచ్చి తిరుగు పయనంలో తిరిగిరాని లోకాలకు చేరిన ఓ భక్తుని ఉదంతం. ఓ భక్తుడు టూరిస్టు బస్టాండు గోడపడి గాయపడి ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన టూరిస్టుబస్టాండులో చూపరులను కూడ కంటతడిపెట్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులోని ధర్మపురికి జిల్లా పెన్నాగరం తాలూకా మన్నేరి సంజీవపుర గ్రామానికి చెందిన 50 మంది పుణ్యక్షేత్రాల దర్శనాలకు బయలు దేరారు. తిరుమలేశుని దర్శించుకొని శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. టూరిస్టు బస్టాండులో బస్సును పార్కింగ్ చేసి తిరుగు పయనమయ్యారు.ఈ సందర్భంగా బస్సుల్లో కొందరు ఎక్కగ మరి కొందరి కోసం మృతి చెందిన వ్యక్తి మరి కొందరు వేచి ఉన్నారు. అయితే డ్రైవర్ బస్సును మూవ్ చేయగా బస్సు అదుపుతప్పి బస్టాండు గోడను ఢీకొంది. దాంతో గోడ కూలింది. అక్కడే ఉన్న పెరి యస్వామి(55) తీవ్ర గాయాలకు గురయ్యారు. కామరాజ్(36), ముని యప్ప(40)లు కూడా గాయపడ్డారు. అయితే ఏరియా ఆసుపత్రికి తరలించేలోపు పొన్నుస్వామి మృతి చెం దారు.మృతుడు పెరియస్వామికి నలుగురు బిడ్డలు రెండవ కూతురుతో తీర్థ యాత్రలకు వచ్చినట్లు సమాచారం.



ఏరియా ఆస్పత్రిలో గాయపడి చికిత్స పొందుతున్న వారితోనూ,ఎస్ఐతో చర్చిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**చైర్మెన్ పరామర్శ:** శుక్రవారం దేవస్థానం టూరిస్టుబస్టాండు వద్ద టూరిస్టుబస్టాండులో బస్సు డీకొని గోడ కూలగా ఈప్రమాదంలో తమిళనాడుకు చెందిన భక్తులు గాయ పడినట్లు సమాచారం తెలుసుకున్న ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు బోర్డు సభ్యులు బాధితులున్న ఏరియా ఆసుపత్రికి వద్ద చేరు కున్నారు. మృతిచెందిన పెరియస్వామి మృత దేహానికి సత్వరం పోస్టు మార్టం జరిపి స్వస్థలానికి వెళ్ళటానికి అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి అర్బన్ పోలీసులతో చైర్మెన్ చర్చించారు.అలాగే గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవల కోసం అధికారులతో చర్చించారు. అయితే దేవస్థానం అంబులెన్స్ పంపే అవకాశం లేనందువల్ల చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తన సొంత సొమ్ములు రూ.17వేలతో పొన్ను స్వామి మృతదేహాన్ని వారి స్వగ్రామానికి పంపటానికి ఏర్పాట్లు చేసారు.బస్సులోని ఇతర భక్తులకు శివసదన్‌లో బస వసతి ఏర్పాటు చేసి అన్న ప్రసాదాలు అందించారు. ఆయనతో పాటు బోర్డు సభ్యులు మున్నా రాయల్,జయశ్యాం రాయల్, పసల సుమతి,ప్రకాశం పంతులు, చింతామణి పాండు తదితరులున్నారు.



## వచ్చే జనవరికి కర్ణాటక సత్రాలు అందుబాటులోకి

### తిరుమలలో కర్ణాటక సిఎం బసవరాజ్‌బొమ్మై

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై కర్నాటకప్రభుత్వం 20కోట్లతో నిర్మిస్తున్న కర్నాటకసత్రాలు మొదటి బ్లాక్, కల్యాణమండపం 2023 జనవరినాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా చూస్తామని కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. కర్నాటక ప్రభుత్వానికి తిరుమలలో టిటిడి స్థలం కేటాయించడం,ఆ స్థలంలో విశాలమైన సత్రాలను కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ పనులను పరిశీలించడానికి, వెంకన్న ఆశీస్సులందుకునేందుకు శుక్రవారంఉదయం కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప ఇద్దరూ తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వీరివురూ వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడిఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం తిరుమలలో నిర్మాణంలో ఉన్న కర్నాటక సత్రాలను పరిశీలించారు. ఈ నిర్మాణపనులు గురించి టిటిడి సిఇ నాగేశ్వర రావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, టిటిడి బోర్డు సభ్యుడు విశ్వనాథరెడ్డి, కర్నాటక దేవాదాయశాఖ కమిషనర్ రోహిణిసింధూరి, టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఈఈ జగన్మోహన్‌రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.



## కష్టజీవి దివంగత గుత్తా మునిరత్నం

### సుప్రీంకోర్టు సిజె జస్టిస్ రమణ

**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** కష్టజీవి, సామాజిక కార్యకర్త రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపకుడు దివంగత గుత్తా మునిరత్నంనాయుడు అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ పేర్కొన్నారు. ఆయన స్థాపించిన రాస్‌సంస్థ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించి అంకితం చేయాలని అన్నారు. గ్రామీణ ప్రజలు, వ్యవసాయంపై రైతులకు రాస్ అండగా ఉండాలని, పట్టణ పేదల సమస్యలకు పరిష్కారం చూపాలని ,విభిన్న ప్రతిభావంతులకు తోడుగా ఉండాలని రాస్ సంస్థ స్థాపించారన్నారు. ఎన్‌జి రంగా, వినోబాబాబేవే, రాజగోపాలనాయుడు వంటి స్వాతంత్ర్యసమరయోధుల ఆశీర్వాదంతో రాస్‌సంస్థ ఉన్నత స్థితిలో దాదాపు 21 కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లో వేలామందికి మార్గదర్శిగా నిలిచి సేవలందించిందని కొనియాడారు. సొంతలాభం కొంతమానుకునిపోరుగువారికి తోడ్పడవోయ్ అనే నీతి అందరి హృదయాల్లో దివంగత మునిరత్నంనాయుడు స్థానం సంపాదించారని ఘనంగా నివాళులర్పిస్తున్నానని అన్నారు. అంతకు ముందు తిరుపతి నగరంలోని ఏఐఆర్ బైపాస్‌మార్గంలో ఉన్న రాస్ ప్రధాన కార్యాలయంలో గుత్తామునిరత్నం విగ్రహాన్ని జస్టిస్ ఎన్వి రమణ ఆవిష్కరించారు. రాస్ ముద్రించిన సేవా కార్యక్రమాల పుస్తకాన్ని ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ సంస్థ సుందరవడివేలు, ప్రధాన కార్యదర్శి ఎస్,వెంకటరత్నం, రాస్ సంక్షేమ సంస్థల ప్రతినిధులు నాగరాజు,రాస్ సంయుక్త కార్యదర్శి మమత, కార్యనిర్వాహకమిటీ సభ్యులు రాజశేఖర్ నాయుడు, బాలాజీనాయుడు,డాక్టర్ కె.మహేందర్‌రెడ్డి,ఎస్.రామ్‌ప్రసాద్‌రెడ్డి, బాలాజీ చౌదరి, వెంకటరమణచౌదరి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రతి ఆలయం, ఇంట్లో గోపూజ జరగాలి

### గోకులాష్టమి వేడుకల్లో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో గోమాతకు విశిష్టస్థానం ఉందని, ఒక్కగోకులాష్టమిరోజునేగాక ప్రతిరోజూ తెలుగురాష్ట్రాల్లోని ప్రతి ఆలయం, ఇంట్లో గోపూజ జరగాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. టిటిడి లక్ష్యం కూడా ఇదేనన్నారు. గోపూజ నిర్వహించే ఆలయాలకు ఆర్థికవనరులు లేకుంటే వాటికి తోడ్పాడు అందించే ఆలోచన చేస్తామని అన్నారు. శుక్రవారం గోకులాష్టమి సందర్భంగా అలిపిరి సప్తగిరిగోప్రదక్షణశాలలో గోపూజ మహోత్సవం నిర్వహించారు. గోమందిరానికి చేరుకుని గోవుకు, దూడకు పూజలు చేసి దాణా తినిపించారు. పూలమాలలు వేసి నూతన వస్త్రాలు సమర్పించారు. స్వామివారి ఆశీస్సులతో సనాతన ధర్మం మరింత విస్తృతం చేయాలనే తలంపుతో గోపూజ చేయాలన్నారు. గో ఆధారిత వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తూ ఆలయంలో గోఆధారిత పంటల నుంచి సేకరించిన ధాన్యంతో శ్రీవారికి నైవేద్యం సమర్పిస్తున్నామన్నారు. అంతకుముందు కళాకారుల కోలాటలు, భజన బృందాలు ఘనంగా స్వాగతం పలికాయి.కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, మొరంశెట్టి రాములు, చెన్నైస్థానిక సలహా మండలిఅధ్యక్షుడు శేఖర్‌రెడ్డి,ఎస్‌వి గోసంరక్షణ కమిటీసభ్యుడు రామ్‌సు నీల్ రెడ్డి, తిరుపతి జెఇఓ సదాభార్గవి,వీరబ్రహ్మం,సివిఎస్ఓ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబుపై హత్యకేసులో చార్జిషీట్ దాఖలు


**ప్రభాతవార్త బ్యూరో కాకినాడ, ఆగస్టు19 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ కారు డ్రైవర్, ఎస్సీ యువకుడు వీధి సుబ్రమణ్యంను అనంతబాబు హత్య చేసిన కేసులో పోలీసులు రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టులో చార్జి షీట్‌ను దాఖలు చేసారు. వ్యూహాత్మకంగా చివరి నిముషంలో పోలీసులు చార్జి షీట్‌ను దాఖలు చేసారని న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు ఆరోపించారు. డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసిన కేసులో మేనెల 23 తేదీన ఎమ్మెల్సీ అనంతబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుండి రాజమండ్రి కేంద్ర కారాగారంలో అనంతబాబు రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు నేటికీ అమలుకాని పిఆర్‌సి

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఉద్యోగులు

### యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు మార్చుకోవాలి

### జెఎసి కన్వీనర్లు దామోదరరావు, శ్రీనివాసరావులు



**పాలకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన పిఆర్‌సి విధానం నేటికీ అమలు కాలేదని ఆర్‌టిసి ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తమ సమస్యలపై ఏకరువు పెట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఉద్యోగులు ఉన్నట్లు, దీనికోసం లిఖితపూర్వక వినతిపత్రం ద్వారా విన్నపానికి సన్నద్ధమవుతున్నట్టు ఆర్‌టిసి జెఎసి కన్వీనర్లు పలిశెట్టి దామోదర రావు, వై.శ్రీనివాసరావు, కో-కన్వీనర్లు సిహెచ్ సుందరయ్య, వైఎస్‌రావు, జెఎసి నాయకులు ఎన్ఎంయుఎ, ఇయు రాష్ట్ర అధ్యక్షులు పివి.రమణారెడ్డి, వైవిరావులు తెలిపారు. శుక్రవారం ఆర్‌టిసి జెఎసి నాయకుల గూగుల్ మీట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సం తకాల సేకరణ అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి జిల్లా కలెక్టర్ల ద్వారా ఉద్యోగుల వినతిపత్రాలు పంపిన తరువాత తదుపరి రాష్ట్రస్థాయిలో జెఎసి సమావేశం ఏర్పాటు చేసి చేపట్టబోయే కార్యాచరణను ప్రకటించాలని నిర్ణయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆర్‌టిసిను విలీనం చేసిన తరువాత కార్మికులందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారన్నారు. తమకు ఎన్నో ప్రయోజనాలు కలుగుగాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు వస్తున్న ఓల్డ్ పెన్షన్, ఇతర సౌకర్యాలు, ప్రయోజనాలు, జీతభత్యాలు వస్తాయని ఆశిస్తే అవి నేటికీ అమలు కాకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకోసం డబ్బులతో ఏర్పాటు చేసుకున్న ఎస్ఆర్‌బిఎస్/ఎస్‌బిటి వంటి సంక్షేమ పథకాలు కూడా ఏకపక్షంగా నిలుపుదల చేయడం విచారకరమన్నారు. అంతేకాకుండా వైద్యసౌకర్యాలు, అలవెన్సులు, ఇన్సెంటివ్ స్కీమ్స్ నిలుపదల చేస్తున్నారన్నారు. ఆర్‌టిసి మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు నష్టం కలిగించే నిర్ణయాలు ఆర్టీసీలో ఉన్న ఉద్యోగ సంఘాలతో ఎటువంటి చర్యలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు న్యాయమని విమర్శించారు. ఇవన్నీ ప్రభుత్వ ఆదేశాలని, తామేమీ చేయలేమని ప్రభు త్వంపై యాజమాన్యం నెట్టివేయడం బాధాకరమన్నారు. మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలతో ఉదో ్యగులలో రోజురోజుకు అసంతృప్తి నెలకొంటుందని, ఉద్యోగులను బలవంతంగా ఆర్టీసీ యాజమాన్యం ఉద్యమం వైపుకు నెట్టుతున్నట్టుగా కనిపిస్తోందని ఆరోపించారు.

ఎపిఎస్ఆర్‌టిసి సమస్య లపై ఉద్యోగులు ఇప్పటికే ఆర్టీసీ, ప్రభుత్వ అధికారులకు ఎన్నో మార్లు వినతులు ఇచ్చినా సరే ఏ ఒక్కరూ ఈ 52వేల మంది ఉద్యోగుల కష్టాలను, ఇబ్బందులను, ఆవేదనలను వినిపించుకోవడం లేదన్నారు. ఈనెల 20న ఆర్టీసీ ఎండికు మరోమారు వినతిపత్రం ఇచ్చి 21 నుండి 28 వరకు ఆర్టీసీలో పని చేస్తున్న అన్ని కేటగిరి ఉద్యోగులే 26 జిల్లాల కలెక్టర్ల ద్వారా ముఖ్యమంత్రికి అందేవిధంగా వినతిపత్రాలు సమర్పించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో జెఎసిలో ఉన్న 14 సంఘాల నాయకులతో పాటు ఓస్వా నుండి ఎ శివప్ర సాద్, యునిటైట్ వర్కర్సు యూనియన్ నుండి శ్రీనివాసరావు, ఎస్‌సి/ఎస్‌టి/బిసి వెల్ఫేర్ అసో సియేషన్ నాయకులు రాజు, బహుజన వర్కర్ల యూని యన్ నాయకులు శ్యామ్‌సన్, అభ్యుదయ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e" Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

| Sl.Nos. | Tender Notice Nos. | ECV in Rs. | Last Date |
|---|---|---|---|
| 1 | 26/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 70,55,646/- | 26-08-2022 |
| 2 | 27/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 70,44,938/- | 26-08-2022 |
| 3 | 28/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 52,27,727/- | 26-08-2022 |
| 4 | 29/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 52,27,727/- | 26-08-2022 |
| 5 | 30/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 56,42,500/- | 26-08-2022 |
| 6 | 31/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 55,04,878/- | 26-08-2022 |
| 7 | 32/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 41,13,010/- | 26-08-2022 |
| 8 | 33/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 51,35,028/- | 26-08-2022 |

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner, VMRDA

వార్త


ఎన్నడూ ఆశపడనివాడు
ఎప్పటికీ అసంతృప్తికి గురికాడు.

-ఎం.గోర్కి

# భాగ్యనగర వాసుల బాధలు!

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చి దిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారులు, దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగరం ప్రతిష్టకు మచ్చ పడుతున్నదేమోననిపిస్తున్నది. హైదరాబాద్‌లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో జరుగుతున్న బీభత్సం అంతాఇంతా కాదు. జనజీవనం అతలాకుతలం అవుతున్నది. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపించాయి. వర్షపునీరు వందలాది ఇళ్లల్లోకి చొచ్చుకువచ్చింది. కాలనీలకుకాలనీలే ఖాళీచేసి పోవాల్సి వస్తున్నది. ఇక ట్రాఫిక్ గురించి చెప్పక్కర్లేదు. అటు మురికి నీరు, ఇటు వరద నీరు రోడ్లపైకిరావడంతో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోవడం గంటల కొద్దీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నది. కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న వర్షాలకు కూడా ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రధానంగా ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణాలకు ముందుగా టిక్కెట్లు రిజర్వు చేసుకొని వెళుతున్నవారు పడుతున్నఇబ్బందులు, టెన్షన్ అంతాఇంతా కాదు. మరొకపక్క పాలకనేతలు సంబంధిత అధికారులతో సమీక్షలు, సమావేశాలు జరిపి యుద్ధప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. వర్షాల వల్ల భారీగా నష్టపోయినవారికి అంతోఇంతో సహాయం అందిస్తున్నారు. వరదల బీభత్సంలో చిక్కుకున్నవారిని పలువురు మంత్రులు, అధికారులు పరామర్శిస్తూనే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థలు బాధితులకు చేయూతనిస్తూనే ఉన్నాయి. దక్షిణ భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం ఈ పరిస్థితి నుంచి ఎందుకు బయటపడలేకపోతున్నది? ప్రకృతిచేస్తున్న బీభత్సం సరే కానీ ఆ బీభత్సాన్ని ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై లేదా?ప్రకృతి కంటే తోటి మానవుడు చేస్తున్న కార్యకలాపాల వల్లనే నష్టాలు పెరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం. స్థానిక సంస్థలకు ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి గత రెండుమూడు దశాబ్దాలుగా దినదినం దిగజారిపోతున్నదేమోననిపిస్తున్నది. ఒకపక్క రోడ్ల వెడల్పుతో భవనాలను కూలగొడుతున్నారు. మరొకపక్క నడిరోడ్డుపై ఇల్లు నిర్మించినా పట్టించుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా కార్పొరేషన్ నుంచి పొందిన ప్లాన్‌లలో మార్పులు చేసి నిర్మించుకోవడం పరిపాటి అయిపోయింది. ఏకంగా చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. హైదరాబాద్ నగరంలో దాదాపు వందకుపైగా చెరువులు అదృశ్యమయ్యాయని చెప్పొచ్చు. ఈ చెరువుల లోతట్టులో నిర్మించిన కాలనీలో ఉండే ప్రజలకే అసలు సమస్య. ఆ నీరు వారం పదిరోజుల పాటు కూడా బయటకు వెళ్లలేకపోతున్నది. కాల్వలు కూడా ఆక్రమణకు గురయ్యాయి. ఈ కాల్వల ఆక్రమణల వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాదనలేని వాస్తవం. హుస్సేన్‌సాగర్ నుండి మూసీ వరకు వెళ్తున్న కాల్వను ఒక్కసారి పరిశీలిస్తే ఏమేరకు ఆక్రమణలు జరిగాయో చెప్పకనే చెబుతుంది.ఇక డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీరు కలవడంతో రోడ్లు చెరువులను తలపిస్తూ పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, చికన్‌గున్యా, ఫ్లూ వంటి రోగాలతోపాటు కేన్సర్, గుండెజబ్బులను శక్తివంచన లేకుండాపెంచుతున్నాయి. వీటి నిర్మూలనకు వాడే మందుల గూర్చి మరిచిపోయారనే చెప్పొచ్చు.నగరపౌరుల సౌకర్యార్థం కార్పొరేషన్ యేటా వందలాది కోట్లు వెచ్చిస్తున్నది. ఈ నిధులన్నీ ఏమైపోతున్నాయో సామాన్యులకు అర్థంకాదు. బోఫోర్స్, జెఎంఎమ్ లాంటి కుంభకోణాలను ఎన్నింటినో వెలుగు తీస్తున్నా వందలాది కోట్లు మూడోకంటికి తెలియకుండా ఖర్చుపెడుతున్న కొందరు అధికారులను అభినందించాల్సిందే. కొన్నిరోడ్లు మాత్రం గతంలో కంటే అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు తరచుగా పర్యటించే రోడ్లు మాత్రం ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోగలుగుతున్నారు. అక్రమ నిర్మాణాలు ప్రధానంగా మురికి కాల్వలను ఆక్రమించి కట్టిన భవనాలను కూలగొట్టేందుకు చాలాసార్లు ప్రయత్నాలు చేశారు.ఒకటి, రెండు నిర్మాణాలు కూలగొట్టగానే రాజకీయజోక్యమో, మరే కారణాలేమోకానీ అర్థాంతరంగా ఆగిపోతున్నాయి.ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు గత రెండు,మూడుదశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది. గతంలో ఇలాంటి పరిస్థితే వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి విలేకరుల బృందంతో నగరాన్ని పర్యటించి నాలాలపై నిర్మితమైన ఇళ్లు, చెరువు మధ్యలో ఉన్నభవనాలను చూసి విస్తుపోయారు. ఏది ఏమైనా వీటన్నింటిని తొలగిస్తామని, నీరు సాఫీగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని ఎంతటివారు ఉన్నా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని అక్కడికక్కడే ప్రకటనలు ఇచ్చారు. అవి ప్రకటనలకే పరిమితమైపోయాయి. లాభదాయకంగా ఉండే కాల్వల పూడిక తీయడం తప్ప ఇతర కార్యక్రమాలు ఏమీ చేపట్టలేకపోతున్నారు. ఇక గల్లీల పరిస్థితి చెప్పక్కర్లేదు. అన్నీఇన్నీ ఆక్రమణలు కావు. ఎవరు ఏమీ చెప్పినా మురికినీటి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆక్రమణలను తొలగించకుండా ఉన్నంతకాలం సమస్య అంతకంతకు పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు.

నైతిక విలువలు విడిచిపెట్టి
పూజచేసినా, జపం చేసినా,
ధ్యానం చేసినా అది భక్తి కాదు.
రాక్షసభక్తి.



బెర్నార్డ్ షా

శత్రువుని జయించినవాడు
విజేతకాడు. శత్రుత్వాన్ని
జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### యువ వేదికలు ఏర్పాటు చేయాలి

యువకులు మానసికంగా, శారీరకంగా ఉండాలంటే వ్యాయామం ఎంతో అవసరం. చరిత్ర చూస్తే రాజుల కాలంలో ప్రతి గ్రామంలో మల్ల యుద్ధపోటీలు,కుస్తీలు, కబడ్డీ లాంటి శారీరక శ్రమకలిగే క్రీడలు ఉన్నాయి. నేడు సాంకేతిక సమాచార విప్లవం పల్లెలకుపాకి అంతర్జాలానికి అలవాటుపడి యువకులు కేవలం ఆన్‌లైన్ జూదం, రాత్రిపగలు మొబైల్ గేమ్స్, ఫోర్నో చిత్రాలు చూడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్త్రీలపై, బాలికలపై వివాహిత స్త్రీలపై అత్యాచారాలు జరగడం సిగ్గుచేటు. బలిష్టమైన దేహంలోనే బలమైన మెదడు ఉంటుంది. నేటి యువకులకు సరైన శిక్షణ లేక జీవిత లక్ష్యం సాధించలేక అక్రమమార్గాల ద్వారా త్వరగా ధనవంతులుగా కావచ్చని దారి తప్పుతున్నారు. మరి కొంతమంది తాను అనుకున్నది సాధించలేదని ఆత్మన్యూనతా భావంతో ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతుంది. నేటి గ్రామీణ యువతరానికి పటిష్టమైన విద్య, శిక్షణ, వ్యాయామం ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని చరిత్ర చెబుతుంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### అన్ని మతాలు ఒక్కటే

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాజకీయశక్తులు మన దేశాన్ని కులాల పేరుమీద, మతాల పేరుమీద, రాజకీయాలు చేస్తున్నారు. ఇది మంచిదికాదు. ఏకులమైనా , ఏ మతమైనా మంచిని పెంచే విధంగా ఉండాలి. భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్ని పవిత్ర గ్రంథాలే. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ సోదరభావంతో ఉండాలి. ఇతర మతాలను కించ పరచకూడదు. ముస్లింలు పవిత్రంగా భావించే అజ్మీర్‌దర్గాకు హిందువులు వెళుతున్నారు.దేవాలయాల దర్శనం ముస్లింలు చేసుకుంటున్నారు. ఏదిఏమైనా సర్వమానవ సౌభ్రాతృత్వం అవసరం.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల,సూర్యాపేటజిల్లా

### వైద్య సదుపాయాలు అంతంతమాత్రమే!

రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు అయినా మెరుగైన వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు పోవాల్సి రావడం విచారకరం. మంత్రులు,గెజిటెడ్ ఆఫీసర్స్, స్థితిమంతులు ఎక్కడికైనా వెళ్లి వైద్యం చేయించుకోగలరు. మరి పేద, మధ్యతరగతి ప్రజలకు రాష్ట్రంలో సరైన వైద్యం అందక, ఇతర రాష్ట్రాలకుపోయి వైద్యంచేయించుకునే ఆర్థిక పరిస్థితిలేక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.పేదల సంక్షేమం పత్రికల్లో భారీ ప్రకటనలకే పరిమితం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రాష్ట్ర ఆర్థిక నిర్వహణ అస్తవ్యస్తం!

రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ కొనుగోళ్లపై కేంద్రం నిషేధం విధించింది. ఉద్యోగులకు 20 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే ఓపోలీసు ఉద్యోగి టి.ఎ.డి.ఎల బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కడంచూశాం.వలు ప్రభుత్వ శాఖల్లో బకాయిలు పేరుకుపోయి సరఫరాలు, సేవలు ఆపేస్తున్నారు. అందినకాడికి అప్పులు తెస్తున్నారు. పన్నుల భారం ఏ రాష్ట్రంలోనూ లేనంతగా మోపారు. అయినా ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందంటే చాలు సందేహాలకు తావిస్తోంది. కాగ్ ఆడుగుతున్న వివరాలు సరిగా ఇవ్వడం లేదన్న వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వంలో జవాబుదారీతనం పూర్తిగా కొరవడింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సహజత్వాన్ని కోల్పోతున్న విద్య

స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటినా విద్యారంగం అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాల అలసత్వం వల్ల నిర్లక్ష్యానికి గుర్తులుగా గోడలు లేని బడులు, బాత్‌రూమ్‌లు, ఆటస్థలాలు లేని బిల్డింగులు, అందుబాటులోలేని ఉపాధ్యాయులు, మరీ స్తోమతలేని పేదపిల్లలుతప్ప కాస్తంతఅప్పు చేయగలిగిన మధ్యతరగతి కుటుంబాలు సైతం సౌకర్యాల లేమి వల్ల ప్రభుత్వ పాఠశాలలవైపు మొగ్గుచూపక కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నాయి. పుస్తకాల మోత, ఫీజుల వాతతో నడ్డి విరిగిన విద్యారంగంలో పిల్లలను చదివించలేని తల్లిదండ్రులు అప్పులతో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యల దాకా వెళ్లిన సందర్భాలున్నాయి.అక్కరకురాని ప్రభుత్వ పాఠశాలలు, అందుబాటులోలేని ప్రైవేట్ విద్య, మరోవైపు తల్లిదండ్రులు ఒత్తిడులు వెరసి భవిష్యత్తుపై ఆందోళనతో ర్యాంకులను మాత్రమే దృష్టిలోపెట్టుకొని బట్టీయం లేదా కాపీయింగ్‌కు పాల్పడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గెలుపు ఖాయమా?

తెలంగాణలో బిజెపికి సొంతబలం లేదు. పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురాగల నాయకులూ లేరు. అందుకే ఆ పార్టీ వారు కాంగ్రెస్, టి.ఆర్.ఎస్ పార్టీల నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. అధికారం పొందటం కోసం వారిపై ఆధారపడుతున్నారు. తెలంగాణలో ఎలాగో అలాగా పాగ వేయాలని చూస్తున్నారు. అయితే ఇతర పార్టీల నుంచి ఎంతో మంది నాయకులను లాక్కుపోయినా తెలంగాణలో బిజెపి గెలుపు అనుమానమే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు బీటలు

**పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు. అందరూ చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలానే ఉంటుంది. 'ఏడ్చేదానికి మొగుడొస్తే నాకు మొగుడొస్తాడని అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవ పరిస్థితిని గ్రహించాలి. వారందరిని హృదయాలు పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలా ఉన్నా కనీసం బహిరంగంగా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావాల్సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటి ముందు కనపడే దృశ్యం. సమైక్యంగా ఉన్నా లేకపోయినా ఐక్యంగా ఉన్నట్లు కన్పించే ప్రయత్నం చేస్తారని, చేయాలని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తున్నారు.**

**దామెర్ల సాయిబాబ**

త్రివిరి ఇసుమున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ నాయకులను ఒక తాటిమీదకు తీసుకురావడం బ్రహ్మతరం కూడా కాదేమోననిపిస్తున్నది. అవమానకర వరుస పరాజయాల తర్వాత కూడా కొందరి కాంగ్రెస్ నేతల ప్రవర్తనలో మార్పు రాకపోవడం దురదృష్టకరం. అటు హస్తినలోని అధిష్టానం పరిస్థితి చూసినా, ఇటు రాష్ట్రాల్లో చూసినా ఏమాత్రం ఆశాజనకంగా కన్పించడం లేదు. ముఖ్యంగా తెలంగాణలో ప్రస్తుతం జరగబోతున్న మునుగోడు ఉప ఎన్నికల్లోనైనా కాంగ్రెస్‌వాదులు కలిసికట్టుగా పనిచేసే అవకాశం కనుచూపుమేరలో కన్పించడం లేదు. కొందరు నాయకులు పడుతున్న పాట్లు, చేస్తున్న ఫీట్లు, వ్యక్తపరుస్తున్న అభిప్రాయాలు కాంగ్రెస్ అభిమానుల్లో ఆవేదన కలిగిస్తున్నాయి. సొంత పార్టీ నేతలపై విమర్శలు, ఆరోపణలు, అస్త్రాలు సంధించడం కొందరికి పరిపాటిగా మారిపోయింది. క్రమశిక్షణ అనేది ఏనాడో కాంగ్రెస్‌వాదులు మరిచిపోయారు. ముఠాలు, గ్రూపులు, వర్గాలు పెంచుకుంటూ పార్టీ భవిష్యత్ గూర్చి పట్టించుకోకుండా ఒకరికొకరు విమర్శించుకోవడంలోనే పుణ్యకాలం గడిపేస్తున్నారు. కొందరైతే తాము ఎలాగూ ఎదగలేరు, ఎదిగేవారిని ఎదగనివ్వరు. ఎండ్రికిచ్చల సంస్కృతి నుండి బయటపడలేకపోతున్నారు. దీనికి ఢిల్లీ నేతలు వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం తీసిపోవడం లేదు. గ్రూపులను, ముఠాలను ప్రోత్సహించడంలో అధిష్టానవర్గం తనవంతు పాత్ర యధావిధిగా పోషిస్తూనే ఉన్నది. ఏదీ చెప్పరు, ఏమీ చేయరు, రాష్ట్రంలోనివారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. లేకుంటేమిటి తెలంగాణకు సంబంధించి మునుగోడు ఉప ఎన్నికలు సెమిఫైనల్స్‌గా తీసుకొని అటు టిఆర్‌ఎస్, ఇటు బిజెపి సర్వశక్తు లొడ్డుతున్నాయి. ఇప్పటికే అనేకమంది కిందిస్థాయి నేతలను తమవైపు తిప్పుకునేందుకు ఎవరికివారు ఎత్తులు, పైఎత్తులు వేస్తూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు ఎరవేస్తున్నారు. శనివారం టిఆర్‌ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు భారీ బహిరంగ సభలో ప్రసంగించబోతున్నారు. ఇక బిజెపికూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాకరంగా తీసుకున్నది. ఆదివారం భారీ బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఆ సభకు కేంద్ర హోంమంత్రి, బిజెపి కీలకనేత అమిత్‌షా స్వయంగా వస్తున్నారు. ఇతర పార్టీల్లోని నేతలను ఆకర్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ రెండు పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకొని ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఒకరిపైఒకరు అసమ్మతులు, ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతుండడం దురదృష్టకరం. వాస్తవంగా చూస్తే మునుగోడు కాంగ్రెస్‌కు కంచుకోట. ప్రస్తుతం ఆ సీటు కాంగ్రెస్‌దే. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన రాజగోపాల్‌రెడ్డి శాసన సభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం అమిత్‌షా సమక్షంలో ఆయన బిజెపిలో చేరబోతున్నారు. ఏరకంగా చూసినా ఇది కాంగ్రెస్ సీటే. కానీ తమ సీటును దక్కించుకొనేందుకు కాంగ్రెస్ నేతలందరూ సమైక్యంగా, త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదు. పైగా అంతర్గతపోరులో సతమతమవుతున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆశించిన మేరకు కాకపోయినా యువతలో కొంత మార్పు వచ్చిందని చెప్పొచ్చు.కొన్ని ప్రాంతాల్లో, కొన్నివర్గాల్లో నూతనోత్సాహాన్ని తీసుకువచ్చారు. ముఖ్యంగా ఆయన ఉపన్యాసాల పట్ల యువత కొంతమేరకు ఆకర్షితులవుతున్నది. కానీ ఎందుకో ఆయన మాటల్లో తొందరపడుతున్నారు. ఆలోచనారహితంగా మాట్లాడుతున్నారేమోననిపిస్తున్నది.ఇటీవల రెడ్డి కులసంఘం సమావేశంలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు తావిచ్చాయి. ఆయన ఏ ఉద్దేశ్యంతో చేశారోకానీ అవి పార్టీకి నష్టం తెచ్చేవిగా పరిణమించాయి. కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు, మాట జారితే మాత్రం చేయగల్గింది ఏమీఉండదు.దీన్ని సరిదిద్దుకోవడానికి ఎంత కష్టపడాల్సి వస్తుందో అనుభవం మీదకానీ ఆయనకు తెలిసిరాదు.

**ఒక్క మాట**

అలాగే రెండు,మూడు సందర్భాల్లో కొందరి నాయకులనుఉద్దేశించి ఆయన అనాలోచితంగా చేసినవ్యాఖ్యలు వివాదాస్పదంఅయ్యాయి. ఆయన్ను చూసి అదే దూకుడుతో కొందరు నేతలు మాట్లాడుతున్నారు. దీంతో పార్టీలోని సీనియర్ నాయకులకు దూరమవుతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడమే కాదు అందరిని కలుపుకొని సమన్వయపరచుకొంటూ నడిపించాలి. ఆ లోపం కన్పిస్తున్నది.ఇలా మాటలతో, లేక ఇతరకారణాలతో అలిగి అటకెక్కిన వారిని బుజ్జగించి, బతిమాలి, భంగపడి క్షమాపణలు చెప్పుకోవడంలోనే రేవంత్‌రెడ్డి చిక్కిశల్యమైపోతున్నాడు. అలుగుటయే ఎరుగని అసలుసిసలైన, నిఖార్సైన కాంగ్రెసు నాయకుడు మర్రి శశిథర్‌రెడ్డి కూడా పత్రికల ముందుకువచ్చి రేవంత్‌రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు.ఇక హస్తిన పెద్దల చెవుల్లో ఇండ్లు కట్టుకొని చెప్పే వారు ఎలాగూ ఉండనే ఉన్నారు. ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనక తప్పదు.కానీ సొంతపార్టీవారే ఆయనపై తీవ్ర ఆరోపణలుచేస్తే ఇతర పార్టీలకు ఎంత అలుసుగా ఉంటుందో ఆలోచించడం లేదు. కానీ ఆయనతోపాటు పార్టీకి ఎంత దెబ్బతగులుతుందో కాంగ్రెస్ పార్టీపేరుతో పదవులు అనుభవించిన వారు విస్మరించడం బాధాకరం. పార్టీ అంతరంగిక విషయాలు అంతరంగికంగానే పరిష్కరించుకోవాలి. కాంగ్రెస్ నాయకులు పరస్పరం విమర్శించుకోవడం, కార్యకర్తలను నిర్వీర్యం చేయడం పార్టీని మరింత బలహీనపరుస్తుందనేది నిర్వివాదం. అయితే నూటముప్పైఏళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన కాంగ్రెస్ లాంటి పెద్దపార్టీలో ఇలాంటివి జరగడం సహజమేనని పెద్దలు సమర్థించుకుంటుంటారు. కానీ ప్రజల్లో చాలాచైతన్యం వచ్చిందనే విషయం ఈ పెద్దలు విస్మరిస్తున్నారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలు క్షణాల మీద ప్రజలకు సమాచారాన్ని అందచేస్తున్నాయి. ఇలాంటి నాయకుల ప్రవర్తన ముఖ్యంగా యువకుల్లో బాగా ప్రభావం చూపుతున్నది. కొత్తగా పార్టీల్లో ఉన్నయువతరం కూడా ఇదేబాటలో పయనించేందుకు ప్రయత్నించడం బాధాకరం. రాజకీయాల్లో కప్పదాట్లు అదుపుతప్పిపోతున్నాయి.అభివృద్ధికోసమనో, ప్రజలకు మరింతసేవ అందించేందుకనో పార్టీ మారుతున్నట్టు పైకి ఎన్నిచెప్పినా పదవుల వ్యామోహంతోనో డబ్బుల మూటలకో, స్వలాభాలకే పార్టీలు మారుతున్నారనేది అందరికి తెలిసిందే. కాంగ్రెసు పార్టీకి సంబంధించినంతవరకు ఈ జాడ్యం ఎక్కువగా ఉంది. కష్టం కల్గినప్పుడు పోవచ్చు, ఇష్టం కల్గినప్పుడు రావచ్చు అనేది కాంగ్రెస్‌నేతలకు బాగా ఒంటబట్టింది.మరికొందరైతే ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారి ఒప్పందం చేసుకొంటున్నారనే ఆరోపణలు కూడా విన్పిస్తున్నాయి. ఇవన్నీ ప్రజలకు తెలియనివి కావు. అందుకే తమ ఓట్లతో గెలిచి అమ్ముడుపోయే నాయకులకు ఓట్లు వేసేకంటే అదేదో ఆ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తే సరిపోతుందనే అభిప్రాయం ఇటీవల ప్రజల్లో బలపడిపోతున్నది.కాంగ్రెస్‌పార్టీ నేటికీ సజీవంగాఉందంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలుచేసిన త్యాగమే. ఆ తర్వాత ఇందిరాగాంధీ, పేదప్రజల అభ్యున్నతికోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి.కానీ ఆ వర్గాలు కూడా క్రమేపీ దూరమవుతున్నవిషయం ఇటీవల జరిగిన,జరుగుతున్న ఎన్నికలు చెప్పకనే చెబుతున్నాయి. పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు. అందరూ చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలానే ఉంటుంది. 'ఏడ్చేదానికి మొగుడొస్తే నాకు మొగు డొస్తాడని' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవ పరిస్థితిని గ్రహించాలి. వారందరిని హృదయాలు పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకంకావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలాఉన్నా కనీసం బహిరంగంగా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావాల్సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు.కంటిముందు కనపడే దృశ్యం. సమైక్యంగా ఉన్నాలేకపోయినా ఐక్యంగా ఉన్నట్లు కన్పించే ప్రయత్నం చేస్తారని, చేయాలని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తున్నారు. ●

# తైవాన్‌కు మద్దతు పలుకుతున్న అమెరికా

**కనుమ ఎల్లారెడ్డి**

ఆగ్నేయ ఆసియాలో తైవాన్ స్వతంత్ర దేశమే అయినా అది మా ప్రాంతమేనని చైనా వాదిస్తోంది. తైవాన్ మళ్లీ తమలో కలుపుకోవాలని చైనా ఉవ్విళ్లూరుతుంది. అయితే తైవాన్ వాసులు చైనాలో కలవడానికి ఇష్టపడటం లేదు. అక్కడ పౌరులు తాము తైవాన్‌లోనే ఉంటాం అని చెప్పడం చైనాకు మంట కలిగిస్తోంది. ఈదిశలో అది అమెరికా సహాయం కోరింది. అమెరికా, తైవాన్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామనిహామీ ఇచ్చింది. అందునిమిత్తం అమెరికా ప్రతినిధుల స్పీకర్ నాన్సీ తైవాన్‌లో పర్యటించారు. తైవాన్‌లో అమెరికా స్పీకర్ పర్యటన రద్దు చేసుకోవాల్సిందే అని చైనా ప్రకటించినా అమెరికా అది లెక్కచేయలేదు. ప్రస్తుతం ఇదే రెండు దేశాల మధ్య ఆజ్యం పోస్తోంది. తైవాన్‌కు అమెరికా మద్దతు పూర్తిగా ఉంది. చైనా ఏమాత్రం దాడి చేసినా తిప్పికొట్టగలుగుతాం అని తైవాన్ ప్రకటించడం అమెరికా భరోసాతోనే. అమెరికా అండ తైవాన్‌కు ఎప్పుడూ ఉంటుంది. అది తెలిసే చైనా, తైవాన్ చుట్టూ తన సేనలను మొహరించడం కేవలం తైవాన్‌ను భయభ్రాంతులకు గురి చేయడమే తప్పా మరేమి కాదు. తైవాన్ ఆ విధంగా భయపెడితే అదిదారి కొస్తుందని చైనా తలచినట్లు ఉంది. దానికి తైవాన్ ఏమాత్రం వెరవలేదు. పైగా ధీటుగా ఎదుర్కొంటామని చైనాకు జవాబు ఇచ్చింది. ప్రస్తుతం తైవాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నా తైవాన్ వాసులు అక్కడి ప్రభుత్వం అమెరికా అండతో ధైర్యంగా తమ కార్యకలాపాలు చేసుకుంటున్నారు. ఇదే చైనాకు కంటగింపు అయింది. ఒకవేళ చైనా, అమెరికా యుద్ధం వస్తే తీవ్రంగా నష్టపోయేది చైనాయే. అందుకే అదివెనుకంజ వేస్తోంది. చైనా కేవలం అగ్రరాజ్యాన్ని భయపెట్టడం తప్పా మరేమి చేయలేదు. అమెరికాతో యుద్ధం చేసే శక్తి చైనాకు లేదు. అత్యంత ఆధునిక అణ్వస్త్రాలు, క్షిపణులు అమెరికాకు తప్పా మరే దేశానికి లేవు. అందుకే చైనా ఆలోచనలో పడింది. ఈ నేపథ్యంలో దక్షిణ ఆసియాలో శ్రీలంకలోని హంబన్‌టొటో నౌకాశ్రయంలో చైనాకు




చెందిన నౌక యువాన్ వాంగ్-5నౌక శ్రీలంక సహకారంతో అక్కడ తిష్టవేసింది. మొదట్లో శ్రీలంక చైనా నౌకకు ఆతిథ్యం ఇవ్వలేనని స్పష్టం చేసినా ప్రస్తుత శ్రీలంక ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒప్పుకోక తప్పలేదు.మీరు మాకు సహకరిస్తే మీ దేశానికి భారీ రుణసహాయం ఇస్తామని చైనా ఎరచూపింది. పైగా మా నౌక దేశ భద్రతకు ముప్పుకాదు అని పరోక్షంగా భారత్,అమెరికాకు చెప్పినట్లయింది. దక్షిణ ఆసియాలో ముందు దెబ్బతీయాలంటే భారత్‌ను కట్టడి చేయాలనే లక్ష్యంతోనే అది శ్రీలంక నౌకాశ్రయంలో చేరింది. దీనికి భారత్ ఏమాత్రం కలవరపడలేదు.పరిస్థితి ఆచితూచి తన అడుగు వేయాలని ఆలోచిస్తోంది. శ్రీలంక, చైనా దేశాలు సముద్ర పరిశోధనలో సహకరించుకుంటాయని పేర్కొన్నారు. దానికి శ్రీలంక సమ్మతించింది. ఈ నౌక హంబన టొటో చేరుకోగానే శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింగేతోపాటు దాదాపు పదిపార్టీల అధ్యక్షులు పాల్గొనటం విశేషం.ఈ సందర్భంగా రెండు దేశాలుతమ జాతీయ గీతాలు ఆలపించడం, నృత్యప్రదర్శనలు జరిపినట్లు వెల్లడించారు. యువాన్ వాంగ్ నౌకలో వివిధ దేశాల భద్రతకు సంబంధించిన అన్ని విషయాలు పసిగట్టగలవని, అది ఎందుకు శ్రీలంక తీరానికి వచ్చిందో, ఏ అవసర నిమిత్తం వచ్చిందో లేక భారత్ తైవాన్ దేశాలను భయభ్రాంతులకు గురి చేయడానికి వచ్చిందో, లేక యువాన్ వాంగ్‌నౌక శ్రీలంకకు ఏవిధమైన సహాయసహకారాలు అందిస్తుందో ఇక కొద్దిరోజులలో తెలుస్తుంది. అయితే చైనా నౌక ప్రస్తుతం చమురు నింపుకోవడం, ఇతర అవసరాలు తీర్చుకోవడానికి కొంత సమయం పడుతుందని వెల్లడించింది. అమెరికా మాత్రం ఈ నౌకవల్ల ఏభయం లేదని, భారత్, తైవాన్‌లకు అభయమిచ్చింది.తైవాన్ పార్లమెంట్‌లో యువాన్‌లో కూడా ఈనౌక పట్ల చర్చలు మొదలయ్యాయి. ఇక అన్నింటికీ తైవాన్‌కు అమెరికా అండనే పెద్దభద్రత అని పరిశీలకులు వ్యాఖ్యనం.ఎట్టిపరిస్థితుల్లోను తైవాన్‌ను చైనా ఆక్రమించుకోలేదని, ముఖ్యంగా అక్కడి పౌరులు సుముఖంగా లేరని అమెరికా చెబుతోంది. దీనికితోడు తైవాన్ వాసులు కూడా చైనా చర్యల పట్ల విముఖత చూపడం, దానికి అమెరికా అండగా నిలబడటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ●

# ప్రపంచాన్ని వెంటాడుతున్న ఆకలి సమస్య

**పి.రావు**

తాజాగా ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఫుడ్అండ్ అగ్రికల్చర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 230 కోట్ల మంది ఆహార భద్రత సంక్షోభంలో కూరుకుపోయారు అని, సుమారు ప్రతీరోజు 100 కోట్ల మంది ఆహారం లేక ఆకలికేకలు వేస్తూ అలమటిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. 2015లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ప్రకారం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచ జనాభా అందరికీ 2030 నాటికి ఆహారం అందివ్వాలి. అయితే ప్రపంచాన్ని 2019 నుంచి నేటివరకూ పట్టిపీడిస్తున్న కరోనావలన, సంపూర్ణ ఆహారం,పోషకాహారం అందరికీ అందుబాటులోకి తేవాలి అన్న లక్ష్యం అటకెక్కింది. మొత్తం ప్రపంచ దేశాల లక్ష్యాలు, ఆర్థిక, ఆరోగ్య, విద్యావ్యవస్థల తీరుతెన్నులు తలకిందులు చేసింది. అన్నిరంగాలు కుదేలై, నేటికీ కోలుకోని పరిస్థితి నెలకొంది. ఇక భారతదేశంలో నేటికీ 23కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు. భారత్‌లో 71 శాతం జనాభా అనగా 90కోట్ల మంది పోషకాహారం తీసుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరుద్యోగం. దీనికితోడు గత మూడు సంవత్సరాలుగా వెంటాడుతున్న కరోనా వైరస్. కరోనా కాలంలో లాక్‌డౌన్ ప్రకటించడంతో దేశంలో ఉన్న వివిధ పరిశ్రమలు మూతపడ్డాయి. దాంతో అనేక చోట్ల పనిచేస్తున్న లక్షలాదివలస కార్మికులు జీవితాలు దుర్భరం అయ్యాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఈ పరిస్థితులు చక్కబడలేదు. దీంతో పేదరికం మరింతగా పెరిగింది. తినడానికి తిండి లేని పరిస్థితిలో అనేక కోట్లమంది నెట్టివేయబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత ఆహార ధాన్యాలు సరఫరా చేయడం వలన అనేక రాష్ట్రాలు సంక్షేమపథకాలు, రాయితీలు,పెన్షన్‌లు మంజూరు చేయడం వలన మరణాల రేటు తగ్గింది అని చెప్పొచ్చు. కానీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడం వలన ఆహార సమస్య, పోషకాహారం లోపం మాత్రం వెంటాడుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు,ఇటీవల జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఆహార ధాన్యాల సరఫరా చైన్ తెగిపోవడంతో ఆహార సమస్యలు మరింత క్షీణించడంతో ప్రపంచ జనాభా ఆకలితో అల్లాడిపోతున్నారు. ఆహార ధాన్యాలు, వివిధ రకాల వస్తువులు సరుకులుఎగుమతుల్లో సమస్యలు ఏర్పడినాయి. పూర్తిస్థాయిలో నేటికీ అనేక పరిశ్రమలు పనిచేయడం లేదు. ఉత్పత్తి రంగాలు కుదేలై,ఉద్యోగ, ఉపాధి లేక అనేక మంది వలసబాట పడుతున్నారు. ఆదాయాలు క్షీణించడం మొదలైంది. అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా మహిళలు బాలికలు, గర్భిణీ స్త్రీలు,



బాలింతలు పోషకాహారం లోపంతోపాటు రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. దీంతో శిశుమరణాలు సంభవిస్తున్నాయి. అనారోగ్యాలు వెంటాడుతున్నాయి. ప్రపంచంలో ప్రతీ ముగ్గురులో ఒకరు పోషకాహారం లేనివారుగా ఉన్నారు అని 'ఫుడ్ అండ్అగ్రికల్చర్ సంస్థ' తెలిపింది. చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ప్రజలు ఏమీ కొనలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు ఆర్థిక సంక్షోభం మరొకపక్క వాతావరణ మార్పుల వలన సమస్త ప్రపంచ మానవాళి చరిత్రలో ఎన్నడూ చూడని విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుంది. రోదసిలో విహారం చేస్తున్న దేశాల్లో అనగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఆహార సమస్యలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అనారోగ్యంతో బాధపడుతున్నాయి. కరోనా వైరస్ వివిధ వేరియంట్లు, మంకీఫాక్స్, వైరల్ ఫీవర్స్, అనేక రకాల అసమతౌల్యాలతో ప్రపంచ దేశాలు బాధపడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2030 నాటికి అందరికీ ఆహారం అనే లక్ష్యం ఎండమావే అనే భావన అందరిలో కలుగుతుంది. అదే సమయంలో ప్రపంచ జనాభా కూడా తగ్గుముఖం పడుతుంది. ముఖ్యంగా రష్యా, చైనా వంటి దేశాల్లో ఈ మార్పు ప్రస్ఫుటంగా కనపడుతుంది. అందుచేతనే ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 10 మందికిపైగా జన్మనిచ్చే తల్లులకు భారత కరెన్సీలో 13 లక్షల రూపాయల బహుమతి, మదర్ హీరోయిన్ బిరుదు ప్రదానం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆహార సంక్షోభం, ఆకలికేకలు తరిమికొట్టడానికి పోషకాహారం అందరికీ అందించడం కోసం ప్రపంచ దేశాలు అన్నీ ఒకరికి ఒకరు మానవతా దృక్పథంతో సహకరించుకోవాలి. వ్యవసాయరంగం అభివృద్ధికి కృషి చేయాలి. రైతులకు రాయితీలు, మౌలిక సదుపాయాలు, రుణాల మంజూరు చేయాలి. కనీస మద్దతు ధర అన్ని పంటలకు ప్రకటించాలి. నకిలీ విత్తనాలు ఎరువుల పట్ల నిఘా ఉంచాలి. రైతులకు సబ్సిడీలు ఇచ్చి, పంటబీమా అమలు చేయాలి. స్టోరేజ్‌హౌస్, శీతల గిడ్డంగులు అవసరం మేరకు అందుబాటులోకి తేవాలి. రైతులు కూడా ఆహార ధాన్యాలు పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి. లాభాలు వచ్చే వాణిజ్య పంటల సాగుకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విషయంలో ప్రభుత్వాలు రైతులకు తగిన సహాయం చేయాలి. లాభాల బాటలో రైతులు ఉండేటట్లు చూడాలి.మనలాంటి దేశంలో కౌలురైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వాలు అందివ్వాలి. కార్పొరేట్ పెద్దల కోసం కాకుండా, కర్షకులు, కార్మికుల శ్రేయస్సుకోసం ప్రభుత్వాలు పని చేయాలి. ప్రతీ దేశం తమతమ దేశంలో ప్రతీపౌరుడికి మూడు పుటలా తిండి, మంచినీరు, విద్యవైద్యం, కనీస అవసరాలు లభించేటట్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వాల పాలన ప్రజాస్వామ్య విధంగా, పౌరులు అందరికీ అన్ని వసతులు అందే విధంగా ఉండాలి. అప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి చెందిన దేశాలుగా ప్రపంచవ్యాప్తంగా మన్నలను పొందుతాయి. అదే సమయంలో మనలను వెంటాడుతున్న ఆహార, పోషకాహారం సమస్యలకు చెల్లుచీటి ఇచ్చినవారు అవుతారు. ఇదే వాస్తవ అభివృద్ధి అని అందరూ గ్రహించాలి. ●

# రాష్ట్ర అభివృద్ధి వైసిపితోనే

**కొల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజలు చాలా సంతోషంగా హారతులు పడుతున్నారని సాంఘీక సంక్షేమశాఖ మంత్రి నాగార్జున అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గౌడపాలెంలో గడప గడప కార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున

చంద్రబాబు ఎప్పుడు ఎస్సీల్ని, బిసిల్ని టార్గెట్ చేస్తున్నాడన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంటే వాటిపైన కూడా బురద జల్లే రాజకీయాలు చేస్తునా న్నరన్నారు. తమ ప్రభుత్వంలో ఎనో న్న అభివృద్ధి పనులు చేస్తూ రాష్ట్రంను ముందుకు తీసుకువెళుతుంటే దానికికూడా అడ్డు పడటం ఎంతవరకు న్యాయమన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ రామకృష్ణ,వైస్ ఎంపిపి ము రాంబాబు, జిల్లా నాయకులు కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, ఆళ్లముడి మధుబాబు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి ఏడుకొండలు, వైసిపి నాయకులు ఘంటా శివరంఆరావు, కోగంటి లవకుమార్, ఎస్ వెంకట్రావు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గుంటూరు రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** గుంటూరు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టవమి వేడుకలను ఘనంగా జరిపారు. లాలుపురం సత్సంగ్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాముతో పాటుగా ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చల్లావారిపాలెంలో జరిగిన వేడుకల్లో గ్రామసర ్పంచ్ ఆరుదల సాంబశివరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వెంగళాయపాలెంలో వైకాపా ఎంపీటీసీ ఉడతా భూలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. అలాగేగోరంట్ల, చౌడవరం తదితర చోట్ల ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన ఉట్టికొట్టే కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దోపిడీ కేసులో ఇద్దరు అరెస్ట్

**గుంటూరు క్రైం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రోడ్డుపై నడిచి వెళుతున్న వ్యక్తిని అడ్డగించి అతన్ని బెదిరించి సెల్‌ఫోన్ దోపిడీ చేసిన ఇరువురు యువకులను శుక్రవారం అరండల్‌పేటపోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... నగర శివారు రాజీవ్ గృహకల్ప సముదాయంకు చెందిన చుక్కా దేవరాజు ఈనెల 17వ తేదీన తెల్లవారుజామున సుమారు 3.30గంటలకు మార్కెట్ వద్ద



నుంచి నడుచుకొంటూ బ్రాడీపేట వైపుకు వస్తున్నాడు. అతను 4వ లైనుకు సమీపిస్తున్న సమయంలో నెంబరు లేని ద్విచక్రవాహనంపై ఇద్దరుయువకులు వచ్చి అతన్ని అడ్డగించి కత్తితో చంపుతామని బెదిరించి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కొని వెళ్లారు. బాధితుని ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు అరండల్‌పేట సీఐ రామానాయక్ పర్యవేక్షణలో ఎస్సై పి.భాగ్యరాజ్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. దర్యాప్తులో భాగంగా అగంతకుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మాయబజార్ ప్రాంతంలో దోపిడీ చేసిన సెల్‌ఫోన్ అమ్మడానికి ఇద్దరు యువకులు ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. స్వర్ణభారతినగర్ శివారు ఇద్వానగర్‌కు చెందిన మాడా పరబ్రహ్మం, స్వర్ణభారతినగర్ 12వ లైనుకు చెందిన షేక్ ఇమ్రాన్‌లుగా తేలింది. ఇరువురూ గతంలో పలు చోట్ల సెల్‌ఫోన్ల చోరీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. వారి నుంచి సుమారు రూ.1.5లక్షల విలువైన 21 ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. కేసులో ప్రతిభ కనబరచిన సీఐ, ఎస్సైలతో పాటుగా హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, చంద్రమోహన్, కానిస్టేబుల్ అనిల్, ఉదయ్‌చంద్, హోంగార్డ్ నరసింహలను ఎస్పీతో పాటుగా వెస్ట్ డీఎస్పీ శ్రీనివాసరావులు అభినందించారు

## చిరిగిపోయిన నోట్లు,పది నాణేలు తీసుకొని బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** రిజర్వు బ్యాంక్ ఆదేశాల మేరకు పదిరూపాయల నాణేం,పాక్షికంగా చిరిగిపోయిన కరెన్సీ తీసుకోవలసిందేనని ఆదేశించినా బ్యాంకులవారు వాటిని అనుమతించడం లేదని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.బ్యాంకు వారే చినిగిన నోట్లు ఇస్తున్నారని వాటిని తిరిగి తీసుకెళితే తీసుకోవడం లేదని,వారిచ్చే పదిరూపాయలు,ఇరవై రూపాయల నోట్ల కట్లలో సగంపైగా డామేజీ నోట్లు ఉంటున్నాయని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.జిల్లా కలెక్టర్ జోక్యంచేసుకొని డామేజ్ నోట్లను,పది రూపాయల కాయిన్స్ సమస్యను పరిష్కరించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

గుంటూరు వార్త





# నాగార్జున స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు19, ప్రభాతవార్త:** అన్ని హంగులను సంతరించుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 37, 38వ స్నాతకోత్సవంకు ముస్తాబైంది. స్నాతకోత్సవ ప్రధాన వేధిక డైక్మన్ ఆడిటోరియంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం మాక్ స్నాతకోత్సవంను నిర్వహించారు. ఇందులో గవర్నర్, ముఖ్యఅతిధి, అవార్డులు, డాక్టరేట్ డిగ్రీలు, బంగారు పతకాలు పొందే వారికి సీట్ల కేటాయింపును పరిశీలించారు. వీసి ఆచార్య రాజశేఖర్, రెక్టార్ వర ప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, వివిధ శాఖలడీన్‌లు, పాలకమండలి సభ్యులు ఈ మాక్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ప్రధాన వేదికపై జరుగుతున్న స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఆడిటోరియంలో అనుసంధానంగా ఉన్న వేణుగోపాల్‌రెడ్డి, బాలమోహన్‌దాస్ సెమినార్ హాల్‌లకు ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేశారు. వీసి రాజశేఖర్ ప్రతీ అంశాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, డిఎఫ్ఓ, ట్రైనీ ఐఏఎస్‌లు వర్సిటీని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రోటోకాల్‌లో ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్, అకామిడేషన్,

- ముస్తాబైన డైక్మన్ ఆడిటోరియ ప్రాంగణం
- విజయవంతంగా మాక్ స్నాతకోత్సవం
- నేడు సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణకు గౌరవ డాక్టరేట్
- గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌చే ప్రదానం
- సర్వాంగ సుందరంగా విశ్వవిద్యాలయం
- ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్
- స్నాతకోత్సవానికి హాజరుకానున్న విద్యాశాఖా మంత్రి బొత్స

డయాస్ వంటి అంశాల్లో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

**– నాలుగున్నర దశాబ్దాలుగా విద్యా కుసుమాలకు వేదికగా ఏఎన్‌యు** బోదన, పరిశోధన, క్రీడా, సామాజిక, సాంస్కృతిక, మౌలిక వసతుల కల్పనలో తన పేరునే అభివృద్ధిగా మలుచుకున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంచెలంచెలుగా ఎదుగుతూ అంతర్జాతీయ యవనికపై అడుగుపెట్టింది. 1976 సెప్టెంబరు 11న అప్పటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ చేతుల మీదుగా ఏర్పడ్డ నాగార్జున విశ్వవిద్యాలయం కాలక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంగా మారింది. అప్పటి నుంచి విశ్వవిద్యాలయ ప్రగతి ఛాన్సలర్‌గా నియమితులైన ఆచార్య వి.బాలయ్య నుంచి నేడు వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య పట్టేటి రాజశేఖర్ వరకు విశ్వవిద్యాలయ ప్రగతిని కొనసాగించారు. గడిచిన రెండేళ్ళ కాలంలో అయితే ఏకంగా 88 అంతరా ్జతీయ, 18 జాతీయ ర్యాంకులతో పాటు, రెండు రికార్డులు, మూడు అవార్డులు, మూడు కొత్తపుంతలు తొక్కిందనే చెప్పాలి. కేవలం 10 విభాగాలతో తన సర్టిఫికేట్‌లను సాధించి నేడు వరల్డ్ క్లాస్ విశ్వవిద్యాలయంగా ప్రస్థానాన్ని ప్రారంభించి 50కి పైగా కోర్సులతో 6 కళాశాలలుగా రూపాంతరం చెందింది. ఈ క్రమంలో [illegible] దశాబ్దాలను పూర్తిచేసుకుంది. మొన్నటివరకు అభివృద్ధి చెందుతుందని చెప్పుకున్న విశ్వవిద్యాలయం నేడు అత్యున్నత స్థాయి పీఠాన్ని అధిరోహించింది. అభివృద్ధిలో ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు దిక్సూచీగా ముందుకు సాగుతోంది. విశ్వవిద్యాలయానికి తొలి వైస్ నిలిచింది. ఏ సంస్థ సర్వేచేసిన అందులో మొదటి 3 ర్యాంకుల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిలవడం ముదావహం. క్రీడల్లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు గల రాష్ట్ర విశ్వవిద్యాలయంగా ఎంపికయ్యింది. పరిశోధనల్లో అత్యధిక పేటెంట్ హక్కులు పొందిన విశ్వవిద్యాలయాల జాబితాలోనూ, వాటిని ప్రచురించిన జాబితాలోనూ, కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిచడంలోనూ విశ్వవిద్యాలయం ముందువరుసలో ఉంది. ఇక ఉద్యోగ సంక్షేమం గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేని విధంగా ప్రతీ ఉద్యోగి మోములో చిరునవ్వులను చూపిస్తుంది. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు విశ్వవిద్యాలయం చేస్తున్న కృషి అనిర్వచనీయం. అన్ని రంగాలలో ఏఎన్‌యు కీర్తిబావుటా ఎగురవేసి తన సేవలను నేడు విశ్వవ్యాప్తం చేసుకుంది.





ముందస్తు స్నాతకోత్సవం నిర్వహిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

### స్నాతకోత్సవం షెడ్యూల్ ఇలా

ఉదయం 11.30గం.లకు ఛాన్సలర్ (గవర్నర్) స్నాతకోత్సవ ప్రాంగణానికి చేరుకుంటారు.

11.30గం.లకు ఛాన్సలర్ గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరిస్తారు.

11.35గం.లకు డోనింగ్ ఆఫ్ రోబ్స్ బై ద ఛాన్సలర్

11.40కు గ్రూప్ ఫోటో

11.45కు అధికారులతో కలిసి ఛాన్సలర్ స్నాతకోత్సవ వేధికకు చేరుకుంటారు.

11.48కి జాతీయ గీతాలాపన

11.50కి ఛాన్సలర్ అనుమతితో వైస్ ఛాన్సలర్ స్నాతకోత్సవాన్ని ప్రారంభిస్తారు.

11.51కు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ ప్రారంభ సందేశం, యూనివర్సిటీ నివేదిక అందజేస్తారు.

11.56కు ముఖ్యఅతిధి, సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణకు డాక్టరేట్ ప్రదానం

12.05కు ఛాన్సలర్ చేతుల మీదుగా పీహెచ్‌డి డిగ్రీలు, బంగారు పతకాలు,

12.20కి విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ సందేశం

12.25కు ముఖ్యఅతిధి జస్టిస్ ఎన్.వి.రమణ సందేశం

12.35కు ఛాన్సలర్ స్నాతకోత్స సందేశం

12.50కు అతిధులకు సన్మానం, జ్ఞాపికలు అందజేత

12.55కు రిజిస్ట్రార్ డాక్టర్ బి. కరుణ ఓట్ ఆఫ్ థాంక్స్‌తో స్నాతకోత్సవం ముగింపు

**నాటి విద్యార్థి నేడు ముఖ్యఅతిధి**

వర్సిటీ పూర్వ విద్యార్థిగా ఇక్కడ న్యాయశాస్త్ర కోర్సు చేసిన జస్టిస్ ఎన్.వి.రమణ అనతి కాలంలోనే న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఎదిగారు. న్యాయస్థానాలకు వచ్చే కేసులను చాలా క్షుణ్ణంగా పరిశీలించే గుణం ఆయనలో ఉంది. దేశంలో ఉన్న ఆయా రాష్ట్రాల హైకోర్టుల్లో ఖాళీగా న్యాయమూర్తుల పోస్టుల భర్తీలో ప్రత్యేక శ్రద్ధ చూపిన వ్యక్తిగా జస్టిస్ రమణ నిలుస్తారు. కేసుల విచారణలో ధైర్యంగా, సాహసవంతమైన నిర్ణయాలు తీసుకునేవారు. ఏఎన్‌యు పూర్వ విద్యార్థిగా ఉన్న ఆయన నేడు దేశం అత్యున్నత న్యాయస్థానంకు ఛీఫ్ జస్టీస్‌గా ఉన్నారు. అటువంటి ప్రతిభావంతున్ని గౌరవించి సముచ్ఛిత స్థానం కల్పించేందుకు ఏఎన్‌యు ముందుకు వచ్చింది. నేడు 11.30గం.లకు డైక్మన్ ఆడిటోరియంలో గవర్నర్ చేతుల మీదుగా జస్టిస్ ఎన్.వి.రమణకు గౌరవ డాక్టరేట్‌ను అందించనున్నారు.

# సమస్త మానవాళికి భగవద్గీత దిక్సూచి లాంటిది

**గుంటూరు అర్బన్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** సమస్త మానవాళికి భగవద్గీత దిక్సూ చి లాంటిదని భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.స్థానిక వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత విశిష్టత వివరించి భగవద్గీతను



భగవద్గీతను పంపిణీ చేస్తున్న భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యగోపినాథ్ దాస్,కన్న తదితరులు

ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ భగవద్గీత విశ్వమానవాళి సౌభ్రాతృత్వానికి బాటలు వేసిందన్నారు.ధర్మం,శాంతి,సహనం,పరోపకారాన్ని భగవద్గీత బోధించిందన్నారు.బిజేపి ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ పరవస్తు సత్య గోపినాథ్ దాస్ మాట్లాడుతూ భగవద్గీతలో మతం అనే పదానికి తావులేదన్నారు.విద్యార్థులు సక్రమమైన మార్గంలో నడవాలంటే భగవద్గీత తప్పనిసరిగా చదవాలన్నారు.హైందవ సాంప్రదాయం ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటుందన్నారు.సరైన మార్గదర్శనం లేకుంటే ఎన్ని విద్యార్హతలు ఉన్నా ఉపయోగం లేదన్నారు.సరైన నడవడిక లేని జీవితం వ్యర్థమన్నారు.తమ ప్రతిభా పాటవాలతో భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ,ధార్మికసెల్ జిల్లా కన్వీనర్ ఎడమ రాజేష్,ధార్మిక సెల్ కో-కన్వీనర్లు అంకాల శ్రీను,ప్రసాద్,రాష్ట్ర అధికార ప్రతినిధి చందు సాంబశివరావు,రాష్ట్ర కార్యదర్శి మాగంటి సుధాకర్ యాదవ్,రాజేష్‌నాయుడు,వెలగలేటి గంగాధర్,జితేంద్ర గుప్త,అప్పిశెట్టి రంగా తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**గుంటూరు మెడికల్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** దోమల ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యావంటి వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి దోమలు సంతానోత్పత్తి చేసే ప్రదేశాలను నిర్మూలించాలని,అందుకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడేగా పాటించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సుమయాఖాన్ తెలిపారు.శుక్రవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిఎంఎహెచ్ఓ చాంబర్‌లో డాక్టర్ సుమయాఖాన్,జిల్లా మలేరియా అధికారి సుబ్బారాయణం తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని గుర్తించిన సర్ రోనాల్డ్ రాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు.ఫ్రైడే డ్రైడేగా పాటిస్తూ దోమల వలన కలిగే వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నందున గత రెండు సంవత్సరాల నుండి మలేరియా నియంత్రణలో ఉందని తెలిపారు.దోమలు ఎక్కువగా ఉండే సమయంలో దోమతెరలను ఉపయోగించాలని కిటికీలు,తలుపులకు నెట్లు బిగించుకోవాలన్నారు.అందుబాటులో లేని పక్షంలో మస్కిట్ కాయిల్స్,మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు,స్ప్రేలు వాడవచ్చన్నారు.కాల్వలు,చెరువుల్లో నీరు నిలిచే ప్రదేశాల్లో మత ్స్యశాఖ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వారు గంబూజి చేపలను నీటిలో వదలి లార్వాలను పెరగకుండా చేస్తారన్నారు.డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో చైతన్యం వచ్చినందున జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు కావడం లేదన్నారు.జిల్లాలో కరోనా చాలా వరకు అదుపులోనే ఉందని,అయినప్పటికీ స్వీయ నియంత్రణలో భాగంగా ప్రజలు మాస్కులు ధరించాలని దగ్గు,జలుబు లక్షణాలున్న వారు పరీక్షలు చేయించుకోవాలన్నారు.గతంలో లా క్వారంటైన్‌లో ఉండాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వం ఉచితంగా ప్రికాషనరీ డోస్ వేస్తున్నందున ప్రతిఒక్కరూ వ్యాక్సినేషన్ చేయించుకోవాలని అలాగే 12సంవత్సరాలు దాటిన పిల్లలందరూ వ్యాక్సినేషన్ చేయించుకోవాలన్నారు.జిల్లాలో కొత్తగా ఏర్పాటుచేస్తున్న 32 పది పడకల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఒక డాక్టర్,ఇద్దరు స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉంటారని,ప్రజలు తమ దగ్గరిలోని పిహెచ్‌సీ కేంద్రాల్లో చికిత్సలు తీసుకోవాలన్నారు.ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రజల్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించడానికి డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయం నుండి మూడు బొమ్మల సెంటర్‌వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్ తెలిపారు.



సమావేశంలో డాక్టర్ సుమయాఖాన్

# వినాయక చవితి మండపాలకు పోలీసుల అనుమతి తప్పని సరి

**బాపట్ల, ఆగస్టు19, ప్రభాతవార్త:**

వినాయక చవితి మండపాలు,ఉత్సవాలు నిర్వహించుకోవడానికి పోలీసుల అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసుకోదల్చిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో అనుమతి తీసుకోవాలన్నారు.అంతేకాకుండా మండపాలు ఏర్పాటు చేసిన కమిటి సభ్యులు తప్పని సరిగా పోలీసు నిభందనలు పాటించాలన్నారు.విగ్రహ ప్రతిష్ట మండపాల ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఎర్పడి వారి వివరాలు సంభందిత పోలీసు స్టేషన్‌లో తెలిపి వారి గుర్తింపు కార్డు నకలు కాపీని పోలీలకు చూపించి అనుమతి పొందాలన్నారు.ప్రవేటు స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేట్లుయితే ముందుగా స్థల యజమాని అనుమతి,ప్రభుత ్వ స్థలం అయితే పంచాయితి లేదా మున్సిపాలిటిఅనుమతి తీసుకోవాలన్నారు.

చుట్టు పక్కల నివసించే వారి అనుమతి కూడా అవసరం అన్నారు.ఫైర్,విద్యుత్ శాఖల అనుమతి తీసుకుని వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు మండపాల వద్ద ఇసుక నీళ్ళను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పూజా సమయంలో దీపారాధన వలన అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

చెపట్టాలన్నారు.ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలని తెలిపారు.శబ్ద కాలుష్య నియంత్రణలో నిభందనలు 2000 లో బాగంగా రెసిడెన్సియల్ ఏరాయా నందు పగలు55,రాత్రి45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లును ఉపయోగించాలన్నారు.

స్పీకర్లను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయెగించాలన్నారు.రోడ్ల పక్కన విగ్రహాలను ఏర్పాటు చేయకూడదన్నారు.బ్యానర్లు,ప్లెక్సీలు రోడ్డుపైన రాక పోకలకు అంతరాయం గా ఉంచకూడదన్నారు.ఊరేగింపు సమయంలో ఇతర కులాలు,ఇతర మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయకూడదన్నారు.ఊరేగింపు సమయంలో పందిళ్ళ వద్ద పోలీసు అనుమతి లేకుండా వేషదారణలు,డీజేలను ఉపయోగించకుడదన్నారు.నిమజ్జనానికివేళ్లే వాహానం పై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు,మైనర్లు ఉండకూడదన్నారు. పండుగ రోజు నుంచి నిమజ్జనం వరకు జరిగే పూజలు,వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలనే ఉద్ధేశ్యంతో ముందుస్తు చర్యల్లో బాగంగా నిబందనలను వినాయక విగ్రహ కమిటి సభ్యులు తప్పని సరిగా పాటించాలన్నారు.ఏవిదమైన అవాంచనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబందిత పోలీసు అధికారులకు తెలియపర్చాలన్నారు.

ప్రభాత వార్త

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాచర్ల, పిడుగురాళ్ల, ప్రత్తిపాడు, సత్తెనపల్లి, పెదకూరపాడు, పెదకాకాని,

దుగ్గిరాల నిజాంపట్నం చెరుకుపల్లి మేడికొండూరు, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

**యూనిట్ కార్యాలయము**

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్ : 9848171767

## కొల్లిపరలో భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు



**కొల్లివర, అగస్టు 19 ప్రభాతవార్త:** శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి.శ్రావణ శుక్రవారం కావటంతో ఇళ్ళల్లో కలశాలతో అలంకరించి అమ్మవారికి ఇష్టమైన కలువ పువ్వులు,చామంతులతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసారు.అమ్మవారికి ఇష్టమైన 9 రకాల వంటకాలను తయారు చేసి నైవేద్యంగా నివేదించారు.అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.మహిళలు గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి దర్శనం చేసుకున్నారు.దీనిలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి ఆలయం అమ్మవారి దర్శనం కోసం భక్తులతో నిండిపోయింది.ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు పర్యవేక్షణలో లక్ష్మీదేవి అమ్మవారికి విశేష అలంకరణ చేసారు.సామూహిక అష్టలక్ష్మీ కుంకుమ పూజలు నిర్వహించి,అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు చేసారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని సకాలంలో వర్షాలు పడి గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు పూజలు చేసారు.అనంతరం భక్తులకు పులిహోర,ప్రసాదం వితరణ గావించారు.

## తెదేపా తీర్ధం పుచ్చుకున్న గోవర్ధనరెడ్డి



టీడీపీలోకి చేరేందుకు కొల్లిపర నుండి తాడేపల్లికి ర్యాలీగా వెళుతున్న దృశ్యం

**కొల్లివర, అగస్టు 19 ప్రభాతవార్త:** మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆద్వర్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో కొల్లిపర గ్రామానికి చెందిన వైసీపీ నేత..మాజీ ఉప సర్పంచ్ గుడిబండి గోవర్ధనరెడ్డి తన కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం టీడీపీ తీర్ధం పుచ్చుకున్నట్లు మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి తెలిపారు.కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపం వద్ద నుండి దాదాపు 200 కార్లు,100 బైకులతో ర్యాలీగా బయలుదేరి తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నట్లు చెప్పారు.గోవర్ధనరెడ్డి గతంలో ఉప సర్పంచ్‌గా,వైసీపీ నాయకుడిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగా సాంబిరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,బొంతు చంద్రిక,కొల్లి కోటిరెడ్డి,వుయ్యూరు వెంకటరెడ్డి,కోటా మార్కండేయులు,ఆంజనేయులు,ఆరే శేఖర్,వల్లభాపురపు బసవయ్య,షేక్ రఫీ,దొంతగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో కృష్ణాష్టమి వేడుకలు



**కొల్లివర,అగస్టు 19 ప్రభాతవార్త:** కృష్ణాష్టమి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. వల్లభాపురం, మున్నంగి,కొల్లిపర, తూములూరు,శివలూరు,అత్తోట గ్రామాలలో కోలాహాలంగా కార్యక్రమాలు జరిగాయి.ముందుగా శ్రీకృష్ణుడి విగ్రహాలను బండిపై ఉంచి గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు.దీనిలో భాగంగా కొల్లిపర శ్రీజనార్ధనస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచారు ్యలు స్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు.కృష్ణా అష్టకం,భగవద్గీత పారాయణ, తులసీదళాలతో అర్చన,స్వామికి హారతి,మంత్ర పుష్పం వంటి కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.ఇదేవిధంగా వివిధ గ్రామాలలోని పలు సెంటరులలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమాలలో పెద్దలు,చిన్నారులు,ముఖ్యంగా యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం



**కొల్లివర,అగస్టు 19 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం జగజాగృతిలో భాగంగా మండల పరిధిలోని అన్నవరంలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఆనాడు ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండని అధికారంలోకి వచ్చి నేడు సమాజ ంలో ఏ ఒక్క సమస్యను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.సమాజంలో రైతాంగాన్ని,ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి అయ్యే పరిస్థితి మనందరం చూస్తున్నామన్నారు .రైతులు,రైతు కూలీలను తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు.టీడీపీకి పూర్వవైభవం తేచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.టీడీపీ కార్యకర్తలు అందరూ ప్రజల్లో వెళ్ళి వైఎస్సార్ పార్టీ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.సమావేశంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగా సాంబిరెడ్డి,గుడిబండి గోవర్ధనరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,బొంతు చంద్రిక,కొల్లి కోటిరెడ్డి,వుయ్యూరు వెంకటరెడ్డి,కోటా మార్కండేయులు,ఆంజనేయులు,ఆరే శేఖర్,వల్లభాపురపు బసవయ్య,షేక్ రఫీ,దొంతగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి




**కొల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ప్రతి రైతు తాము వేసిన పంటను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని డిఎఓ షేక్ అబ్దుల్ సత్తార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్లూరు యాదవపాలెంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ క్రాప్ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెలాఖరు వరకు మాత్రమే ఈ క్రాప్ నమోదుకు అవకాశం ఉందన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతుల పేర్లను సెప్టెంబరు 5 వరకు అన్ని ఆర్‌బికెలలో ప్రదర్శనకు ఉంచుతామనా న్నరు. నూరుశాతం రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. విఎఎలు, విహెచ్‌ఎలు రైతులకు మేలుచేసే కార్యక్రమాలు నూరుశాతం పూర్తిచేయాలని లేనిచో మెమోలు జారీ చేసి ఉద్యోగం నుంచి తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఓ వెంకటేశ్వరరావు, విఎఎలు, విహెచ్‌ఎలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

### - ఉట్ల ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని మండల, పట్టణ పరిధిలోని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ఉట్ల ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. నిడుబ్రోలు యాదవపాలెంలో వున్న శ్రీకృష్ణ మందిరంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. ఉత్సాహంగా ఉట్ల ఉత్సవంలో పాల్గొన్నారు. ఆనందోత్సాహాల నడుమ ఉట్టిని కొట్టారు. అనంతరం జరిగిన కోలాట కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో కలిసి కోలాట ప్రదర్శన చేశారు. అనంతరం దేవాలయం ప్రత్యేక పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్ధప్రసాదాల వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు, కొల్లేరు శ్రీనివాసరావు, ఆకుల వెంకటేశ్వరరావు, కుర్రా పాములు, షేక్ సైపుల్లా, కీర్తి వైద్యశాల వైద్యులు, యర్రంశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## నాటాసారా కేసులలో ముద్దాయిలపై పిడి చట్టం అమలు

### -జిల్లా బహిష్కరణకు రంగం సిద్ధం -జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**బాపట్ల, ఆగస్టు19,ప్రభాతవార్త:** నాటుసారా కేసులో ముద్దాయిలుగా ఉన్న కొంతమంది పై పిడి కట్టం అమలుకు,జిల్లా బహిష్కరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటుసారా కేసులలో ముద్దాయిగా ఉన్న మత్ర ఎలిజిబెత్ అనే మహిళపై పిడి చట్టం ప్రయోగించడానికి ఉత్తర్వులును జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జారీ చేశారన్నారు.జిల్లాలో నాటుసారా నిరూ ్మల చర్యలలో భాగంగా నాటు సారా అక్రమ తయారి,నిల్వ,రవాణా,విక్రయదారుల పై పిడి చట్టం అమలు చేస్తున్నామన్నారు.జిల్లాలో నాటుసారాసంబందిత కేసులు ఉన్న వారిపై కలెక్టర్ విజయకృష్ణన్ అనుమతితో పిడి యాక్టు ప్రయోగిస్తున్నామన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 6 గురిపై పిడి చట్టం అమలు పర్చటం జరిగిందన్నారు.జిల్లాలో నాగు సారా నిర్మూలకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజా ఆరోగ్యానికి ముప్పు కల్గించటమే కాకుండా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.చీరాల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిదిలో విజిలిపేటలో నివాసముంటున్న సుమారు 44 సంవత్సరాల వయస్సు కల్గిన ఎరుకుల కులానికి చెందిన మత్రధామస్ భార్య ఎలిజిబెత్ చీరాల సబ్ స్టేషన్‌పరిదిలో మొత్తం 5నాటుసారా సంబందిత కేసులలో ముద్దాయిగా ఉండి పోలీసు హెచ్చరికలను లెక్కచేయకుండాచట్టాలను అతిక్రమిస్తూ,ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా విక్రయాలకు పాల్పడుతుందన్నారు.అమె ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేకపోవడంతో అమె పై పిడి చట్టాని అమలు చేసి రాజమ ండ్రి జైలుకు తరలించడం జరిగిందన్నారు.అక్రమంగా నాటుసారా తయారి,నిల్వ,రవాణా విక్రయించటం నేరమన్నారు. ప్రజల ఆరోగ్యానికిహానీ కలిగించే నాటు సారా జోలికి వెల్లవద్దన్నారు.తరచూ నాటు సారా నేరాలకు పాల్పడుతున్న వారి యెక్క అలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి వారిపై పిడి చట్టం అమలు చేస్తున్నామన్నారు.నాటు సారాను జిల్లాలో పూర్తిగా నిర్మూలించెందుకు పటిష్ట సమాచార వ్యవస్థ ద్వారా నిఘా ఉంచామన్నారు. నాటు సారా కాచే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం పిడియాక్టు అమలు పర్చటం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలనే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 4,5వార్డుల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి ఆయా కుటుంబాలకు ఇప్పటి వరకు ఒనగూరిన లబ్ది గురించి వివరించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా



గడప గడపకు కార్యక్రమంలో కరపత్రాలను పంపినీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

సంకల్పయాత్రలో పేద ప్రజల కష్టాలను, నష్టాలను, వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించారన్నారు. ఈ నేపథ్యంలోనే వారి ఎదుగుదలకు నవరత్నాల పథకాన్ని రూపొందించారన్నారు. రూపొందించిన నవరత్నాలన తూ.చ తప్పకుండా అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం వున్న పేదలను ఆర్థికంగా పరిపుష్టం చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. అందుకే సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. పథకాల్లో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా పనిచేస్తున్న ప్రభుత్వం వైకాపా మాత్రమేనన్నారు. ప్రజలు కూడా ఇప్పటి వరకు పరిపాలించిన ప్రభుత్వాలు, అధికారంలోకి వచ్చాక వారు నెరవేర్చిన హామీలు, పథకాలను, ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వ పనితీరును పరిశీలించి జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ సైపుల్లా, షేక్ మహమ్మద్(మామ), కొల్లేరు శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు,అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, యర్రంశెట్టి రామకృష్ణ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి

**బాపట్ల,ఆగస్టు19,ప్రభాతవార్త:** మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని జనవిజ్ఞాన వేధిక రాష్ట్ర నాయకులు కొటా వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.మండల పరిదిలోని వెదుళ్ళపల్లి గ్రామంలోని చైతన్య భవన్‌లో శుక్రవారం మూఢనమ్మకాల నిర్మూలన చట్టం అమలు అనే కరపత్రాలను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ప్రాధమిక విదులైన ఆర్టికల్ 51ఎ(హెచ్) ఏం చెబుతుందన్నారు.శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించి, ప్రోత్సహించటం మానవతా వాదాన్ని అనుసరించటం నూతన విషయాల పట్ల జిజ్ఞాసను,సంస్కరణలను అహ్వానించటం ఇది ప్రతి భారత ఫౌరుడి ప్రాధమిక విధి అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:**

వ్యవసాయంలో నష్టం రావడం, చేసిన అప్పులు తీర్చే అవకాశం లేక ఓ రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన. గ్రామస్తులు, బంధువులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన యడం సుబ్బారావు(54) వ్యవసాయం చేసుకొంటూ జీవనం గడుపుతున్నాడు. తనకున్న రెండున్నర ఎకరాలకు తోడు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం నిర్వహిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టం వస్తుండడంతో వివిధ బ్యాంకుల్లో చేసిన రుణం తీర్చే అవకాశం లేకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 8వ తేదీన తన సొంత పొలంలోనే పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకొన్న చుట్టు ప్రక్కలవారు సుబ్బారావును పొన్నూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రభుత్వం ఇలాంటి రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పొన్నూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.



యడం సుబ్బారావు(ఫైల్‌ఫోటో)

## ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు

**యడ్లపాడు, అగస్టు 19, ప్రభాతవార్త :**

కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పలు వేణగోపాలస్వామి దేవాలయాలు భక్తులతో శుక్రవారం రద్దీగా మారాయి. మండల పరిధిలోని పలుగ్రామలలోని దేవాలయాలతోపాటు చరిత్ర ప్రసిద్ది చెందిన చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని శ్రీ వెన్నముద్దల వేణుగోపాలస్వామి దేవాలయంలో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారికి పూజలు నిర వ్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించినట్లు అలయ అర్చకులు పరుచూరి సత్యనారాయణాచార్యులు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మోడికారం, అటుకులు ప్రసాదంగా అందజేశారు. సాయంత్రం అలయ ప్రాంగణంలో ఉట్టి మహోత్సవాన్ని ఏర్పాటుచేయగా గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి

## మహిళలతో నిండిన దేవాలయాలు



**యడ్లపాడు, అగస్టు 19, ప్రభాతవార్త :** శ్రావణ మాసం మూడవ శుక్రవారం కావటంతో అందులోను శ్రీవరలక్ష్మీ అమ్మవారి వ్రతాలను మహిళలు నిర్వహించారు. దేవాలయాలకు దంపతుల సమేతంగా మహిళలు భారీగా తరలివచ్చి అమ్మవారి వ్రతాలను నిర్వహించారు. భక్తులతో అమ్మవారి దేవాలయాలు నిండిపోయాయి. అయా దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లుగావించారు దేవాలయాల నిర్వాహకులు. భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేసారు.

## ప్రజారోగ్యంపై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలి

### : 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత

**చిలకలూరిపేట, ఆగస్టు19,ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డు పరిధిలోని జిడ్డు కాలనీలో ప్రతివీధిలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిలో విషపూరితమైన పాములు తిరుగుతూ అక్కడ నివసించే గృహలలో కూడా ప్రవేశిస్తున్నాయని ఆ వార్డు టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత మున్సిపల్ అదికారులకు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంపై గతంలో అనేకసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందించినా, వ్యక్తిగతంగా తెలియచేసినా చర్యలు చేపట్టలేదని ఆమె ఆరోపించారు. ఈ విషయాన్ని స్ధానిక ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆమె స్పందించి తన స్వంత ఖర్చులతో క్రేన్‌సహాయంతో శుక్రవారం జిడ్డు కాలనీలో పిచ్చి చెట్లలన్నింటిని తొలగించారు. ఈ కార్యక్రమాన్ని ఆమె దగ్గరుండి పర వ్యవేక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగా వినాయకరావు, ఆరెకట్ల భూలక్ష్మీ, షేక్ నాగూర్‌మీరా, రమావత్ దుర్గానాయక్, కుప్పాల వెంకట్రావు, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## 22న రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి

**చిలకలూరిపేట, ఆగస్టు19,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ సంస్కరణల చట్టాలను రద్దుచేయాలని, వ్యవసాయ విదు ్యత్ సంస్కరణల చట్టాన్ని దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వం అమలుచేయడాన్ని పల్నాడుజిల్లా ఆంధ్రప్రదేవ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు ఖండించారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, విద్యుత్ సంస్కరణల చట్టంద్వారా ఒక్క రైతులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు పెనుబారం అవుతుందని తెలిపారు. ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరూతు ఈ నెల 22వ తేదీన నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, రైతు సంఘం నాయకులు చం ద్ర కొండలరావు, పర్వతనేని లక్షాధికారి, బొంతా భగత్‌సింగ్, బొంతా చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ కౌన్సిలర్ దేరంగుల సీతారావమ్మ మృతి

**చిలకలూరిపేట, ఆగస్టు19,ప్రభాతవార్త:** పట్టణంలోని పాత 8వ వార్డు తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్, పార్టీ సీనియర్ నాయకురాలు దేరంగుల సీతారావమ్మ శుక్రవారం మృతిచెందారు. కాగా ఆమె అకాలమృతిపట్ల మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని, వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**గుంటూరు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త :** అఖిలభారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్డిపాలెం రోడ్డులోని మానవతసేవ సమితి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.పద్మభూషణ్,మెగాసా ్టర్ డాక్టర్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలు



సందర్భంగా మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.ఆగస్టు 22వరకు ప్రతిరోజు ఒకసేవా కార్యక్రమాన్ని సేవాభావంతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.భారతీయ సాంస్కృతిక కళావేదిక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు మాట్లాడుతూ గత 27సంవత్సరాల నుంచి చిరంజీవి యువత పేరుతో మేకల రవీంద్రబాబు చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రసాదరావు పేర్కొన్నారు.మేకల పురుషోత్తం,మేకల సాయిశ్రీకర్,మనీష్,రవికాంత్ తదితరులు మాట్లాడుతూ రవీంద్రబాబు అందిస్తున్న విద్యాసేవలను కొనియాడారు.

## సుమేధ హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త :**

స్థానిక ఎన్జీఓ కాలనీలోని సుమేధ హైస్కూల్లో శ్రీకృష్ణ భగవానుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సృష్టి,స్థితి కారుడైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని శ్రీకృష్ణాష్టమి లేదా గోకులాష్టమిగా



జరుపుకుంటామన్నారు.దుష ్టశిక్షణ,శిక్షరక్షణార్ధం,శ్రీకృష్ణుడు అవతరించాడని,ధీరులను కాపాడటానికి,ఆర్థులను రక్షించడానికి అవతరించిన మహాపురుషుడు శ్రీకృష్ణ భగవానుడని వివరించారు.ఈ సందర్భంగా బియ్యపు పిండితో చిన్నిచిన్ని పాదముద్రలు వేసి,బాలగోపాలన్ని ఆహానిస్తూ,మామిడితోరణాలు, పూలమాలలు,తులసీమాల,దూప దీప నైవేధ్యాలతో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడ్ని పూజించారు.ఈ సందర్భంగా చిన్నారులు వేసిన కృష్ణుని,గోపికల వేషధారణలతో ప్రాంగణమంతా మరో గోకులంలా నయనానందం కలగజేసింది.చివరిగా ఉట్టి కొట్టడం కార్యక్రమంలో అందరిలో ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణునికి ఇష్టమైన అటుకులు,కొబ్బరి తురుము,బెల్లంతో తయారు చేసిన ప్రసాదం అందరికీ పంచారు.

# జగనన్న సంక్షేమ పథకాలు పేదలపాలిట వరాలు

## : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

**నాదెండ్ల, ఆగస్టు19,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలపాలిట వరాలుగా మారాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. శుక్రవారం మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన



**చిరుమామిళ్ళ గ్రామంలో గడప గడప కార్యక్రమంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని**

ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజినికి చిరుమామిళ్ల గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మంత్రి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా 3 సంవత్సరాలకాలంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాల జాబితాతో ముద్రించిన కరపత్రాలను ఇంటి యజమానులకు అందచేశారు. మంత్రి తిరిగిన ప్రతి వీధిలో ఆమెను ఆప్యాయంగా ఆహ్వానించారు. తమ సమస్యలను మంత్రికి వారు వివరించారు. ఆ సమస్యలన్నింటిని పరిష్కరించమని సంబందిత అధికారులను మంత్రి విడదల రజిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మీ, సొసైటి అధ్యక్షుడు సింగారెడ్డి కోటిరెడ్డి, నాదెండ్ల మండల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, నాదెండ్ల యంపిపి తలతోటి రాణి, మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాదెండ్ల మండల వైసిపి నాయకులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు పాఠశాలలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:** పట్టణంలో కృష్ణాష్టమి సందర్బంగా పలు పాఠశాలలో వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గాంధీపేటలోని చైతన్యలిటిల్స్ పాఠశాలలో తొలుతగా పాఠశాల డైరక్టర్ ఈదర వెంకటగిరిష్ బాబు పూజా కార్యక్రమం నిర్వహించి విద్యార్దిని, విద్యార్దులకు కృష్ణాష్టమి యెక్క ప్రాశస్త్యాన్ని తెలియచేశారు. విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ జగద్గురువు అయిన శ్రీకృష్ణుడి గీతాసారాన్ని అవగాహన చేసుకుని, మంచిచెడు విచక్షణలు తెలుసుకొని, జఠిలమైన సమస్యలనైనా చాకచక్యంగా లౌక్యంతో పరిష్కరించే నేర్పు, ఓర్పు అవలంబించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్దులకు సూచించారు. ఈ సందర్బంగా పాఠశాలలోని చిన్నారులు





రాధాకృష్ణులు, గోపికల వేషదారణలో బృందావనాన్ని తలపించేలాగా సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డివి లక్ష్మీ, ఎఒ రామకృష్ణ, విద్యార్దిని, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టణంలోని మోడరన్ సె ట్లర్‌లో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మోడరన్ విద్యాసంస్దల ఛైర్మన్ చే బ్రోలు మహేష్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అత్యద్భుతమైన వ్యక్తిత్వ వికాస గ్రంధంగా గీత ఎంతో దోహదపడుతుందని, శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో అర్జునుడికి తెలిపిన గీతాసారం అన్ని సమస్యల పరిష్కారాలకు మూలాధారంగా ఉందని అన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో చేసిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా కొనసాగాయి. ఉట్టికొట్టె కార్యక్రమాన్ని చిన్నారులు అద్భుతంగా నిర్వహించారు. ఈ కార యక్రమంలో మోడరన్ స్టెల్లార్ ప్రిన్సిపల్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజేత ఐఐటి కాన్సెప్ట్ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు కాలనీలో ఉన్న ఈ పాఠశాలలో విద్యార్దులు కృష్ణుడు, గోపికల వేషధారణతో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్బంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు యం రాజ్యలక్ష్మీ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యం అరుణ, వైస్ ప్రిని స్పల్ ఆర్ మమత, డైరక్టర్లు యం శ్రీనివాస్, యన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని చీరాలరోడ్‌లో ఉన్న బాపూజి వృద్ధాశ్రమంలో కృష్ణాష్టమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఎకై స్జ్ మాజీ సిఐ గోరంట్ల నారాయణ, గోరంట్ల వేణు, ఆరాధ్యుల రామకృష్ణ, దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు19,ప్రభాతవార్త:**

చిలకలూరిపేట ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫి



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మా స్టూడియోలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫి పితామహుడు లూయిస్ జాక్వస్ మండే డాగురే చిత్రపటానికి అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జి మస్తాన్‌బాబు, యూనియన్ నాయకులు నాగభైరు శ్రీహరిరావు, జె అభిరామ్, నరేంద్ర, ఉదయ్, సైదులు, వి క్రమ్, కిరణ్, రాము, సుబ్బు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి గ్రామసర్పంచ్ నువ్వుల సుధాకర్ హఠాన్మరణం

**చిలకలూరిపేట, ఆగస్టు19,ప్రభాతవార్త:** మండలంలోని గొట్టిపాడు గ్రామసర్పంచ్ నువ్వుల సుధాకర్ శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. నాగభైరువారిపాలెం గ్రామానికి చెందిన నువ్వుల సుధాకర్ తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులుగా ఉన్నారు. సుధాకర్ అకాలమృతిపట్ల టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుటు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. సుధాకర్ భౌతికకాయానికి మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, పార్టీ నాయకులు కేతినేని శ్రీహరిరావు, దండా కోటేశ్వరరావు, దండా శ్రీనివాసరావు, నాగభైరు ఆంజనేయులు, చిలుకూరి రామారావు, నువ్వుల లక్ష్మణస్వామి తదితరులు నివాళులు అర్పించారు.



**గొట్టిపాడు పంచాయితీ సర్పంచ్ నువ్వుల సుధాకర్**

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# శ్రీకృష్ణుని సేవలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి దంపతులు

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పట్టణంలోని బరంపేటలో వేంచేసియున్న ఇస్కాన్ టెంపుల్‌లో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి దంపతులు శ్రీకృష్ణుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి నుండి పలు రకాల పూలు, పండ్లు, వెన్నపూస, మిఠాయిలు భగవంతునికి మహానివేదనగా తీసుకువచ్చి సమర్పించారు. స్వామివారికి స్వయంగా తాము నివేదన సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని, పల్నాడు జిల్లా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, భగవంతుణి ఆశీస్సులు వారికి లభించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వారి వెంట సి.ఐ.లు అశోక్‌బాబు, భక్తవత్సలరెడ్డి, వెంకట్రావు, ఎస్.ఐ.లు, సిబ్బంది ఉన్నారు.



**శ్రీకృష్ణుని సేవలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి దంపతులు**

# రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక 7వ వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి డాక్టర్ అరవింద్‌బాబు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అభివృద్ధి కనిపించకుండా పోయిందన్నారు. ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. ప్రభుత్వ తీరు తిరోగమనం దిశలో సాగుతుందన్నారు. ఆదాయం క్షీణించి ధరలు పెరిగాయన్నారు. అన్ని కుటుంబాలకు మేలు జరగాలంటే చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా ప్రజలకు డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు, నాయకులు**

# వైకాపా నేత హనుమంతరావుకు ఘననివాళి


**రాజుపాలెం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** వైకాపా నేత, నెమలిపురి గ్రామానికి చెందిన పసుపులేటి హనుమంతరావు శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైకాపా మండల అధ్యక్షులు వేపూరి శ్రీనివాసరావు, రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డిలు హనుమంతరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ వెంకాయమ్మ, జెడ్పీటీసీ నాగేశ్వరరావు, అంచులవారిపాలెం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, రాజుపాలెం సర్పంచ్ అశోక్, దేవరంపాడు దేవస్థానం ఛైర్మన్ బ్రహ్మయ్య, ధూళిపాళ్ళ సొసైటీ ఆంధ్రా బ్యాంక్ మాజీ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, నెమలిపురి వైకాపా నాయకులు అంకమ్మరాజు, గురవయ్య ఉన్నారు.

# ఇ-పంట నమోదు పై అవగాహన

**క్రోసూరు ఆగస్టు 19 ప్రభాత వార్త :** స్థానిక మార్కెట్ యార్డులోని వ్యవసాయశాఖ కార్యాలయంలో రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయి అధికారులైన వీఆర్‌వో, వి.ఏ.ఏ., విహెచ్ఏ మరియు ఎంపిఈవో లకు జాయింట్ అజమాయిషీ మరియు ఇ-పంట నమోదు, సిసిఆర్‌సి కార్డులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ హనుమంతరావు మాట్లాడుతూ ఇ-పంట నమోదుకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు తెలుపుతూ రైతు ఇ-పంట నమోదు చేయించుకుంటూ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా, మద్దత్తు ధరకు పంటను అమ్ముకోవడం,వైఎస్ఆర్ రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు తదితర ప్రయోజనాలు కలుగుతాయన్నారు.అదేవిధంగా డిప్యూటి తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డులు కౌలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,వీఆర్‌వోలు, వి.ఏఏలు, విహెచ్ఏలు, ఎంపిఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 27 వ మహాసభలను జయప్రదం చేయండి

**క్రోసూరు ఆగస్టు 19 ప్రభాత వార్త :** సిపిఐ రాష్ట్ర 27 వ మహాసభలను ఈ నెల 26 నుండి 28 వ తేది వరకు విశాఖపట్నంలో జరుగుతాయని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా క్రోసూరులో శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 26 వ తేదిన విశాఖపట్నంలో భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని 27,28 ప్రతినిధుల సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతున్నాయని ఆరోపించారు. పెరిగిన ధరలు తగ్గించడంలో పాలకులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు.ముఖ్యంగా అమరావతిని రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ మహాసభలలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. అక్టోబర్ 14 వ తేది నుండి 18 వ తేది వరకు సిపిఐ 24 వ జాతీయ మహా సభలు విజయవాడలో నిర్వహిస్తామని ఈ మహాసభలలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూమిపరులు, ప్రజా సంఘాలు వేల సంఖ్యలో పాల్గొని మహా సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల సిపిఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు, యాదగిరి వీరస్వామి, కొండలు, సుభాని, రవి, ఇస్మాయిల్, తదితరులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేసారు.



**కరపత్రాలు పంపిణీ చేస్తున్న పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు**

# పట్టణంలో పలు సెంటర్లలలో పారిశుధ్య పనుల పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు19,ప్రభాతవార్త:** పట్టణంలో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ మార్కెట్ సెంటర్, స్టీల్‌కొట్లబజారు. ఆర్,ఆర్ షోరూమ్ రోడ్, గాంధీపార్క్ రోడ్లలలో పారిశుధ్య పరిస్దితిని పరిశీలించారు. అదేవిధంగా మురుగుకాలువలను కూడా పరిశీలించారు. తనతోపాటు ఉన్న పారిశుధ్య అధికారి శ్రీనివాసరావును ప్రధానవీధులు, ముఖ్యంగా వ్యాపార కూడళ్ల వద్ద ప్రతినిత్యం పారిశుధ్య పరిస్దితిని సక్రమంగా ఉంచాలని అదేశించారు. అదేవిధంగా మురుగుకాలువలలో పూడికను ఎప్పటికప్పుడు తీసివేయించాలని తెలిపారు. ఆ వీధులలో షాపు యజమానుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని, జ్యూట్ సంచులను, క్లాత్ సంచులను మాత్రమే వాడాలని ఆదేశించారు.



# తెదేపా తీరుపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆగ్రహం

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తీరుపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక 34వ వార్డులో పర్యటించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆ పార్టీ నాయకులు లోకేష్‌కు మైండ్ లేదన్నారు. అదే విధంగా స్థానిక టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవింద్‌బాబుకు సబ్జెక్ట్ తెలియదన్నారు. ఎం.పి.గోరంట్ల మాధవ్ వీడియో పై టిడిపి అసత్య ప్రచారం చేస్తుందన్నారు. ఎల్లో మీడియా ఆగడాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాధవ్ వీడియో ఒర్జినల్స్ చూస్తే ఆ విషయం అర్ధమవుతుందన్నారు. సిఐడి డిజిపి కి ఫోరెన్సిక్ ల్యాబ్ పంపిన మెయిల్‌లో వీడియోను మార్ఫింగ్ చేశారని అర్ధమైందన్నారు. లోకేష్ తెలివితేటలకు, అతి తెలివికి ఇటువంటివే నిదర్శనమన్నారు. టిడిపి హయాంలో రిషికేశ్వరి, వనజాక్షి వంటి వారికి అన్యాయం జరిగితే ఆ పార్టీ మహిళా నాయకులు ఎందుకు మాట్లాడలేదన్నారు. లింగంగుంట్ల అగ్రహారం భూముల వ్యవహారంలో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు స్థానిక టిడిపి నాయకులు ప్రయత్నం చేయడం అర్ధరహితమన్నారు. ప్రజల ఆరోగ్యంతో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అరవింద్‌బాబు తన వైద్యశాలలో ఏం చేస్తున్నారో అందరికీ తెలుసునని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి విమర్శించారు.



**కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

# శిక్షణ పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్ల పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ హెవి మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో 9వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి సర్టిఫికెట్లను అందజేశారు. శుక్రవారం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు శిక్షణ తీసుకున్న డ్రైవర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. డ్రైవర్లు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మెళకువలు పాటిస్తూ ఇంధన పొదుపు చేయాలని సూచించారు. డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్, డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి మాట్లాడుతూ 10వ బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నామని, హెవీ లైసెన్స్ కొరకు శిక్షణ ఇస్తామన్నారు. 9959225428 ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యార్థినికి మూడు గోల్డ్ మెడల్స్

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని నాదెండ్ల ప్రశాంతికి మూడు గోల్డ్ మెడల్స్ లభించాయి. శుక్రవారం ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరాలు తెలియజేశారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వార్షికోత్సవంలో ప్రశాంతికి గోల్డ్‌మెడల్స్ అందించారు. యూనివర్శిటీలో బిఎస్‌సి లో అత్యధిక మార్కులు, ఫస్ట్ ఎటమ్స్‌లో అన్ని సబ్జెక్ట్‌లలో యూనివర్శిటీలో అత్యధిక మార్కులు, మహిళా కేటగిరిలో యూనివర్శిటీలోనే అత్యధిక మార్కులు సాధించినందుకు ప్రశాంతికి గోల్డ్‌మెడల్ అందించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కె.నాసరయ్య లు ప్రశాంతిని అభినందించారు.



# ఎంఏఎం కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో వేడుకగా కృష్ణాష్టమి పర్వదినాన్ని నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కళాశాల ఆవరణలో రంగోళీ, రాధాకృష్ణుల వేషధారణ, కోలాటం, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులను కళాశాల ఛైర్మన్ ఎం.శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావులు అభినందించారు.

# రైతు భరోసా కేంద్రాలు వైకాపా నేతలకు ఏటిఎం మిషన్‌లుగా మారాయి

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రైతు భరోసా కేంద్రాలు వైకాపా నేతలకు ఏటిఎం మిషన్‌లుగా మారాయని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు ఆరోపించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైతులకు రుణాలు లేవన్నారు. అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్నారని ఆయన విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల కొరత కనిపిస్తుందన్నారు. అధికారపార్టీ నాయకులు ధాన్యం కొనుగోళ్ళలో వందల కోట్లు కాజేశారన్నారు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఎక్కడా కనిపించడం లేదన్నారు. ధాన్యంపై బస్తాకు రూ.200లు కమిషన్ గుంజుతున్నారన్నారు. రైతుల ధాన్యం విక్రయాలకు సంబంధించి చెల్లించాల్సిన మొత్తాలను తక్షణమే చెల్లించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు.



**జి.వి.ఆంజనేయులు**

# ఎరువుల నిల్వలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి బి.నరేంద్రబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల అమ్మకాలకు సంబంధించి డీలర్లు ఫామ్ - జీరో నమోదు చేసుకోకపోవడంతో ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. మండలంలోని రైతులకు 5400 మెట్రిక్ టన్నులు యూరియా, 510 మెట్రిక్ టన్నుల డిఏపి, 5800 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 650 మెట్రిక్ టన్నుల పొటాష్, 450 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మితే 8331056942కు ఫిర్యాదు చేయాలని వ్యవసాయ అధికారి నరేంద్రబాబు కోరారు.



**ఎరువుల నిల్వాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు**

# పొంచి ఉన్న ప్రమాదం...అధికారులు చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరాంపురం జామియా మసీదుకు పోయే దారిలో ప్రమాదం పొంచి ఉందని, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి, అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి, ఖాశింపీరాలు శుక్రవారం తెలిపారు. తారకరామా కాంప్లెక్స్ వద్ద కరెంట్ స్తంభం పక్కకు వాలిపోయి ఉందన్నారు. ఆ స్తంభం ఎప్పుడు కూలిపోతుందో, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియదన్నారు. ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారన్నారు. విద్యుత్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. స్తంభం కూలిపోతే రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ప్రాణనష్టం సైతం సంభవిస్తుందని విద్యుత్‌శాఖ అధికారులను నాయకులు మస్తాన్‌వలి, వెంకటస్వామి, ఖాశింపీరాలు హెచ్చరించారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**దుర్గి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి దుర్గిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యాదవ వర్గీయులు ఉదయం నుంచే దేవాలయాలను సందర్శించి శ్రీకృష్ణ జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించి మొక్కుబడులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సింగు నాగేశ్వరరావు, గై.గోపాల్, జక్కా బాజిబాబు, జంగా రవి, ముక్కంటి, బొబ్బె సైదులు, మైలా అంజి తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త బంద్

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్ తెలిపారు. శుక్రవారం ఆగస్టు 23న జరిగే విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ 2020 నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. 3,4,5 తరగతులను హై స్కూల్‌లో విలీనం చేయడాన్ని ఆపాలన్నారు. పాఠ్య పుస్తకాలు, విద్యాకానుక, యూనిఫాం పూర్తిస్థాయిలో అందించాలన్నారు. బైజూస్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవిత, రమాదేవి, స్నేహ, మైథిలి పాల్గొన్నారు.

### వైభవంగా నగరంలో శ్రావణ శుక్రవారం

# కృష్ణాష్టమి పూజలు

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్సలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీపద్మావతి కల్యాణమండపం వేదికగా సంస్కార భారతీ బృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా కనుల పండువగా జరిగాయి.సుమారు 27పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని వివిధ రకాల పోటీల్లో పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాటం,ఉట్టి కొట్టటం లాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో విజేతలకు సాయంత్రం సభా కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేశారని సంస్థ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు తెలిపారు.స్థానిక మల్లారెడ్డినగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఎం.కె.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రుత్విక్కులు శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ రామలింగేశ్వరస్వామికి విశేషపూజలు, శ్రీపర్వత వర్ధిని అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.స్థానిక మల్లారెడ్డి నగర్‌లోని ఇస్కాన్ దేవాలయంలో ఆగస్టు 12నుండి జరుగుతున్న జన్మాష్టమి వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించారు. రాధాకృష్ణులను కనులపండువగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. విశ్వకళ్యాణార్ధం నిర్వహిస్తున్న విశ్వశాంతి యజ్ఞం పూర్ణాహుతితో ముగిసింది. అరండల్‌పేటలోని శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివార్ల దేవస్థానంలో శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాదు బృందం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం వ్రతాలు,లలితా పారాయణ భక్తిశ్రద్ధలతో చేశారు.శ్రావణ శుక్రవారం సందర్భంగా అష్టలక్ష్మీ అమ్మవార్లకు విశేషాంకరణ, సువాసినులచే వరలక్ష్మీ వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారికి నక్షత్ర హారతి,విశేష హారతుల అనంతరం మంత్రపుష్పం తర్వాత విశేషంగా పాల్గొన్న భక్తులకు,సువాసినులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాదు మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిడుముక్కల్లోని గోశాలలో విశేష గోపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చివరి మంగళవారం 108కిలోల గంధంతో విశేష పూజలు జరుగుతాయని తెలిపారు.సిద్ధార్ధ నగర్‌లోని శ్రీ కనకమహాలక్ష్మీ మందిరంలో ఆలయ వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులచే వరలక్ష్మీ వ్రతాలు,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారిని కనుల పండువగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాహారతి అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.








# క్రీడాపోటీలకు గుంటూరు చక్కటి వేదిక

### --ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు స్పోర్ట్స్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** భవిష్యత్తులో ఏ క్రీడాపోటీలు నిర్వహించాలన్నా అందుకు చక్కటి వేదికగా అందరినోటా గుంటూరు అన్నమాటే వినపడాలన్న ఆకాంక్షను శాసనమండలి సభ్యులు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యక్తంచేశారు.దానికి ప్రస్తుతం జరుగుతున్న బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ పునాదిరాయి కావాలని అభిలషించారు.అవసరమైతే తాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో మాట్లాడి మహానుబావుడి పేరుతో నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియాన్ని అన్నిరకాల క్రీడలకు ఆలవాలమైన మైదానంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు.గుంటూరు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగురోజులపాటు ఎన్టీఆర్ స్టేడియంలో తలపెట్టిన 8వ రాష్ట్రస్థాయి




సీనియర్ మెన్ అండ్ విమెన్ టోర్నమెంట్‌ను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెంగల్రాయుడు,జిల్లా అధ్యక్షురాలు రేవతీదేవితో కలసి లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ తాను స్వతహాగా క్రీడాకారుడిని కానప్పటికీ క్రీడల పట్ల ఉన్న మక్కువ కారణంగా క్రీడారంగంలో గుంటూరు జిల్లాకు తగినంత గుర్తింపు లభించడం లేదన్న ఆవేదన తనను వెంటాడుతుండేదని తెలిపారు.అందుకే తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన తొలిరోజుల్లోనే ఓ ఆలోచన చేసి ఎన్టీఆర్ స్టేడియంలో నూతన బాస్కట్‌బాల్ కోర్టు నిర్మింపచేసినట్లు తెలిపారు.ఈ తరుణంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌ను గ్రూపులకు అతీతంగా అంతా ఒక్క తాటిపైకి వచ్చి నిర్వహించడం శుభపరిణామమని అభినందించారు.ఈ సందర్భంగా తానొక విషయం అందరికీ స్పష్టం చేయదలిచానని,క్రీడల్లో రాజకీయాలు,గ్రూపులకు అస్సలు తావివ్వద్దని ఆయన సూచించారు.ప్రతిభే కొలమానంగా పూర్తి పారదర్శకంగా సమర్ధత గల క్రీడాకారులకు పట్టం కట్టాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెంగల్రాయుడు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా కాక టీమ్ స్పిరిట్‌తో ఆడుతూ సత్తా చాటాలని కోరారు.అప్పుడే చిత్తూరు వేదికగా త్వరలోనే జరగనున్న ఫెడరేషన్ కప్ టోర్నమెంట్‌కు ఎంపికవుతారని తెలిపారు.దీనికి సంబంధించి ఈనెల 25వ తేది నుంచి చిత్తూరులో క్యాంప్ మొదలవుతుందని చెప్పారు.జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షురాలు మారెళ్ళ రేవతి మాట్లాడుతూ గుంటూరులో తన ఆధ్వర్యంలో ఇంతపెద్ద టోర్నమెంట్ జరగడం సంతోషకరమని పేర్కొన్నారు.దీనికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ప్రత్యేకంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యాట్ల రవి,ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి),షేక్ రోషన్,పలు బాస్కెట్‌బాల్ అసోసియేషన్లు,క్లబ్‌లకు సంబంధించిన ప్రతినిధులు,కోచ్‌లు జి.సురేష్,మక్బుల్ శేఖర్‌రెడ్డి,హరగోపాల్, అమ్మయ్య,రామిరెడ్డి, అంకమ్మరావు,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# 21న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**గుంటూరు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త :**

మాస్టర్‌మైండ్స్ ఆధ్వర్యంలో ఈనెల21 ఆదివారం ఉదయం 9గంటలకు బ్రాడీపేట 3/9లోని మాస్టర్‌మైండ్స్ సత్యభవన్‌లో 9,10 తరగతులు చదివే విద్యార్థులకు స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలు పూర్తయిన సందర్భంగా వ్యాసరచన,వ్యకృత్వ పోటీలను నిర్వహించనున్నట్లు మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.విజేతలైన విద్యార్థులకు నగదు పురస్కారాలతోపాటు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు.భారతదేశానికి ఈ 75సంవత్సరాల స్వాతంత్ర్యంలో సాధించిన ప్రగతి అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.ఇతర దేశాలతో పోలీస్తే మన భారతదేశం సాధించిన ప్రగతి అనే అంశంపై వ్యకృత్వ పోటీలు జరుగుతాయని తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు తమపేర్లను 9885125025, 9885125026 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదుచేసుకోవాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మట్టుపల్లి మోహన్ కోరారు.



మాట్లాడుతున్న మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్

# స్టేట్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**గుంటూరు స్పోర్ట్స్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** ఈనెల 26నుంచి 28వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరగనున్న ఏపి స్టేట్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను సంఘ కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు,ఈ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20న స్థానిక బిఆర్ స్టేడియంలో తమ వయస్సు దృవీకరణ పత్రాలు అనగా ఆదార్‌కార్డు,పుట్టినతేది సర్టిపికేట్ తోపాటు రెండు పాస్‌పోర్టుసైజ ఫోటోలు తీసుకొని ఉదయం 10గంటల కల్లా హాజరుకావాలని తెలిపారు.

**--ఎంపికైన క్రీడాకారుల వివరాలు**

అండర్ 14 బాలుర విభాగంలో టి.ఆకాష్,ఎస్‌కె అస్లాం,ఈ ప్రసాద్, వెంకటేశ్వర్లు,పి.రామనరేష్‌కృష్ణ,బాలికల విభాగంలో జి.అఖిల,ఈ హేమసాయి,ఎం లీలాప్రవల్లిక, పి.హసిని,జి.పావని,ఎస్ యామిని,ఆయుష, వి.జోషిక,ఎం నేహా,వాసిలిక, కే.శ్రావ్య,

అండర్ 16బాలుర విభాగంలో శామ్యూల్,భూపతి,ఎం తేజ హర్షవర్ధన్,వై యశ్వంత్ కుమార్,మణికంఠ,పి.సాయికుమార్,ఎం.అఖిలవర్ధన్,వై సతీస్, తేజేశ్వర్‌రెడ్డి, ఆర్ తేజస్విన్, గురుబ్రహ్మ,ఎన్ నవదీప్ బాలికల విభాగంలో ఎం హేమసుధా, షేక్ మెహరాజ్, ఎం.మానస,పి.ఇందుమతి నాగ యోజన, లక్ష్మీప్రసన్న ,ఐ శ్రీనిధి,ఎండి దిల్షాద్,

అండర్ 18బాలుర విభాగంలో ఎం శ్రీనివాస్, ఆదిత్య ,సిద్ధార్థ సాయిరామ్,సాగర్‌బాబు,షేక్ అమీద్, నరేంద్ర షేక్ నూర్,తేజ, వంశీ,మోహన్, ఎండి రోషన్, రాఘవేంద్ర, ఎండి ఫిరోజ్ అలీ బాలికల విభాగంలో వివేకిత,షేక్ కరీష్మా,జె.వినోదిన, ఎస్ శ్రీవిద్య, ఎస్ మేఘన,బి.షిత,నాగ విహారిక, నాగతేజస్విని, వసంత, కె అశ్వినిభాయ్,

అండర్ 20 బాలికల విభాగంలో విజయలక్ష్మీ, మేఘ చౌదరి, ఎం.శ్రావణి, ఆర్తిసౌజన్య, ఆర్ శాంతి భాయ్,అంకమ్మ, ఎ లక్ష్మీసునీత, పుష్పలత, నందిత బాలుర విభాగంలో సంజయ్ బాబు,సిహెచ్ విఎం గురుశంకర్, ఆర్ పవన్ కళ్యాణ్, సెండ్లీ ఫ్లవర్, దీపక్, బి.సామ్యూల్, మణికంఠ, ప్రేమ్‌చంద్, ఎన్.బ్రహ్మయ్య, టి.షణ్ముఖ,లోహిత్ సాయి, భాను శ్రీనివాస్, పవన్ కళ్యాణ్, తిరుపతిరావు,జగ్గారావు, శ్యాం,ఉమేష్‌లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

# సెప్టెంబర్‌లో జాతీయ క్రీడాకారులతో గుంటూరు కళకళ

**గుంటూరు స్పోర్ట్స్, ఆగష్టు 19, ప్రభాతవార్త :**

అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లావారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి 33వ సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ సెప్టెంబర్ 9నుంచి 11వ తారీకు వరకు స్థానిక ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి గారా ఉషారాణి తెలిపారు.ఈ పోటీలు అండర్ 14,16,18,20విభాగాల్లో సుమారు 1200మంది క్రీడాకారులతో నిర్వహించబోతున్నట్లు ఆమె తెలిపారు.ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,తెలంగాణా,కేరళ,కర్నాటక,పాండిచ్చేరి,అండమాన్ నికోబార్,లక్షద్వీప్ రాష్ట్రాలనుంచి క్రీడాకారులు పాల్గొంటారని ఆమె తెలిపారు.ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించడానికి గుంటూరు ప్రజలు,పారిశ్రామికవేత్తలు,అధికారులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.జాతీయస్థాయి పోటీలు నిర్వహించడానికి గుంటూరుకు ఒక ప్రత్యేకస్థానం ఉందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు.అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు ఈ పోటీలు నిర్వహించడానికి గుంటూరును వేదికగా ఎంచుకున్నందుకు గాను ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.గతంలో కూడా అంతర్జాతీయ ప్రముఖ క్రీడాకారులు అయినటువంటి పిటి ఉష,రీతూ అబ్రహాం,అర్జున్ దేవయ్య,అన్నవి,జేజే శోభ,దుతిచంద్ లాంటివారు గతంలో గుంటూరులో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.తిరిగి మరల సెప్టెంబర్ నెలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే సౌత్ జోన్ పోటీలతో ఎంతోమంది జాతీయస్థాయి క్రీడాకారులతో గుంటూరు పట్టణం క్రీడాపండుగ వాతావరణాన్ని సంతరించుకుంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

# 21న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారంచెవి ముక్కు గొంతు స్వర సమస్యలపై సభ జరగనుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆగష్టు 21 ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ చెవి,ముక్కు,గొంతు వ్యాధుల నిపుణుడు డాక్టర్ వి.ఫణీంద్రకుమార్ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.

# ప్రజాస్వామ్యంలో ప్రజలు మౌనసాక్షులుగా మిగిలిపోవడం విషాదం

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** ప్రజాభాగస్వామ్యంతో నడవాల్సిన పార్లమెంటరీ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో ప్రజలు మౌనసాక్షులుగా మిగిలిపోవడం విషాదకర పరిణామమని ప్రస్తుతం భారత్‌లో జరుగుతుంది అదేనని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా గోష్టిలో పాల్గొన్న వక్తలు ఆవేదన వెలిబుచ్చారు.సంస్థ కార్యాలయంలో "ఆపహాస్య పాలవుతున్న ప్రజాస్వామ్య భావన" అంశంపై చర్చ జరిగింది.చర్చను విశ్రాంత ఆర్టీసీ అధికారి మల్లేశ్వరరావు ప్రారంభిస్తు ఇనేళ్ళ భారతదేశ చరిత్రను పరిశీలిస్తే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అనే విశాల భావనను ఐదు సంవత్సరాలకు ఒకసారి మొక్కుబడిగా జరిగే ఎన్నికలకు కుదించారన్నారు.న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ బహుళత్వానికి నిలయమైన దేశంలో నెలకొనాల్సిన బలపడవలసిన పరస్పర సహాయ సహకార సంఘీభావాల స్థానంలో కుల,మత,ప్రాంత విద్వేషాల రాజకీయాలుచెలరేగి సమాజ అస్తిత్వమూ, ప్రమాదకర స్థితికి చేరాయన్నారు.చర్చలో మురళీకృష్ణ,రవిబాబు,సుబ్బారెడ్డి,పాల్గొని ప్రసంగించారు.

# పాస్టర్లకు గౌరవవేతనం ఇవ్వడంపై హర్షం

**విజయవాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, మైనారిటీ కార్పొరేషన్ మంత్రి అంజాద్ భాషాలకు ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ కృతజ్ఞతలు తెలిపింది. శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రదర్ డా. కె ప్రభాకర్ రావ్, జనరల్ సెక్రటరీ పి జీవన్ కుమార్, ఇతర కార్యవర్గం ఈ సందర్భంగా హర్షం ప్రకటిస్తూ ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి తమ కృతజ్ఞతలను వెల్లడించారు. అదేరీతిలో ఇంకా పేర్లు నమోదు కాని పాస్టర్ల పేర్లు కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని తాము ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం సుముఖత చూపడంపై తమ హర్షం ప్రకటించారు. అదేవిధంగా ప్రతి మండలంలో కనీసం రెండెకరాలను బరియల్ గ్రౌండ్‌కు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అలాగే కమిటీల్లో క్రైస్తవ మైనారిటీలకు కోటా కల్పించాలని, ఏపి క్రిస్టియన్ బోర్డు ఏర్పాటు చేయాలని, రద్దు చేసిన 1927 క్రిస్టియన్ చట్టం స్థానంలో కొత్తచట్టం రూపొందించాలని, 1998 మెమో రద్దు చేయాలని, ఎయిడెడ ఇనిస్టూటషన్స్ పై పరిశీలన చేయాలని, మైనారిటీలపై దాడులు జరగకుండా భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ నేతలు, పాస్టర్స్ పాల్గొన్నారు.

# భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్

**విజయవాడ క్రైం, ఆగస్టు 19,ప్రభాతవార్త**

సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సివిల్ కోర్టుల ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన న్యాయస్థాన భవన సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ,రాష్ట్ర ముఖ్యమంత్రి,ఇతర వివిఐలు,విఐపిలు హాజరవనున్న



నూతన సివిల్ కోర్టుల భవన ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్

సందర్భంగా న్యాయస్థాన భవన సముదాయం వద్ద ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాట్లను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్,జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు,పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటాలు శుక్రవారం న్యాయస్థాన భవన సముదాయం వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంసుందర్,జిల్లా కోర్టు న్యాయమూర్తి అరుణ సారిక,జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు,పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా,డిసిపి విశాల్ గున్ని,బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్,జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నిపూర్,సిఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,రెవిన్యూ,ఎలక్ట్రికల్,ఆర్ అండ్ బి,ఫైర్,కమ్యూనికేషన్,ఐ అండ్ పి ఆర్ అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**విజయవాడ(గవర్నర్‌పేట),ఆగస్టు 19,ప్రభాతవార్త**

**లెనిన్ సెంటర్ లోని నాగసాయిబాబా మందిరంలో**

శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబాను శ్రీకృష్ణుని వేషధారణలో అలకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. బాబాకు అభిషేకాలు,పంచామృతాలు,గీతా పారాయణం జరిగాయి. వివిధ రకాల ఫలాలు,అటుకులు,వెన్న,పెరుగు,మీగడను స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. శ్రావణ శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయాన్ని సందర్శించి నాగమానసాదేవికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. తాంబూలాలను ఇచ్చి పుచ్చుకున్నారు. గౌరీ పూజ చేసి, కుంకుమ పూజాదికాలను నిర్వహించారు. సుధాస్వామి అధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో అసంఖ్యాకంగా మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పాలవాగు వరద ఉధృతికి వరిపొలాలు ముంపు..

### పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, ఆగష్టు 19, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం, కేశతండా గ్రామ పంచాయితీలకు చెందిన దళిత, గిరిజన సన్న చిన్నకారు రైతుల వరిపొలాలకు సమీపంలోని పాలవాగు ఇటీవల భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తుండడంతో దళిత, గిరిజన రైతులు సాగు చేసిన సార్వా వరిపంట పూర్తిగా వరద ప్రవాహానికి గురై సుమారు 25 ఎకరాల సార్వా వరిపంట దెబ్బతినగా, మరో 3 ఎకరాల్లో ఇసుకమేట వేయడంతో వరిపొలాలు, పంట నష్టపోయి సన్నచిన్నకారు రైతులు గగ్గోలు పెడుతున్నా



ఇసుక మేట వేసిన వరిపొలాలు, పాలవాగ వంతెన ఖానాల వద్ద వరద ఉధృతికి దెబ్బతిన్న దృశ్యం

కనీసం రెవిన్యూ, వ్యవసాయ శాఖ రెండు గ్రామ పంచాయితీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల బాధిత దళిత, గిరిజన రైతులు అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ పాలవాగు వంతెన ఖానాల వద్ద వరద ఉధృతికి తాటి దుంగలు, పెద్ద పెద్ద చెట్లు కొట్టుకుని వచ్చి ఖానాలకు అడ్డుపడటంతో ఆ వాగు వరద నీరు మొత్తం వరి పొలాలపై పడి తీవ్రంగా నష్టం కలిగించిందని, ఈ పాలవాగు పక్కనే జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణం కొరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని, ఈ పాలవాగు భారీ వర్షాలకు పొంగడం వల్ల జగనన్న ఇళ్ల కాలనీ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం జరిగితే పేదల ఇళ్లు ముంపుకు గురవుతారని మండల టిడిపి ఉపాధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్ ఆరోపించారు. ఇకనైనా ఈ పాలవాగుపై ఉన్న వంతెన నిర్మాణం ఎత్తు పెంచాలని, అలాగే వరద ముంపుకు గురై సార్వా వరి దెబ్బతిన్న వరిపంటను రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి పంటనష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బి.పీక్లానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మైలవరం సిపిఐ ఎన్టీఆర్ జిల్లా ప్రధమ మహాసభలు జయప్రదం చేయాలి

**ఎ కొండూరు, ఆగష్టు 19, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం పట్టణంలో ఆది, సోమవారాలలో నిర్వహించే సిపిఐ ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ శుక్రవారం ఎ కొండూరు ప్రెస్‌మీట్‌లో కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిసారి ఎండగడుతూ ప్రజల పక్షాన నిలబడి పోరాడే సిపిఐ పార్టీ జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో ఎ కొండూరు, గొల్లమందల, మాధవరం, మత్రియాతండా, దీప్లానగర్, చైతన్యనగర్, చీమలపాడు, కంభంపాడు, రామచంద్రాపురం, రేపూడి, కోడూరు గ్రామాల్లో మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృతముగా పర్యటించి కరపత్రాలతో ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేసినట్లు డేవిడ్ తెలిపారు. పేదవాడికి ఈ రోజు భూమి దక్కిందంటే అది సిపిఐ ఎర్రజెండా పోరాటం వల్లే తప్ప, పాలకుల దయాదాక్షిణ్యాల వల్ల కాదని డేవిడ్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం గ్రామీణ శ్రమజీవుల మహాప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరుగుతుందని ఆది, సోమవారాలు జరిగే ఈ మహాసభలకు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, సిహెచ్‌వి రామారావు, పి.దుర్గా భవానీ, దోనేపూడి శంకర్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని డేవిడ్ తెలిపారు.



# నేడు ప్రారంభం కానున్న విజయవాడ నూతన సివిల్ కోర్టుల భవన సముదాయం

**- హాజరుకానున్న సుప్రీం కోర్టు ఛీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ,ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి**

**- సుమారు రూ.100 కోట్ల వరకు వ్యయం- పార్కింగ్,బ్యాంక్,పోస్టాఫీసు,క్యాంటీన్‌ల ఏర్పాటు**

**విజయవాడ క్రైం,ఆగష్టు 19,ప్రభాతవార్త**

కక్షిదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ నూతన సిటీ సివిల్ కోర్టుల భవన సముదాయాన్ని నేడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిలు ప్రారంభించనున్నారు. సుమారు రూ.100 కోట్ల వరకు ఈ భవన సముదాయానికి ఖర్చు చేసినట్లు సమాచారం. మాజీ బార్ అధ్యక్షులు చేకూరి శ్రీపతి రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో నత్తనడకన సాగుతున్న భవన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.నిర్మాణం పూర్తయిన ఈ బహుళ అంతస్థు భవంతిలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 8 అంతస్థులను నిర్మించారు. ఏడు అంతస్థుల్లోనూ నాలుగేసి న్యాయస్థానాలు పనిచేస్తాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కొంత మేర పార్కింగ్,క్యాంటిన్,బ్యాంకు,పోస్టాఫీస్‌లకు కేటాయించనున్నట్లు తెలియవచ్చింది.ఒక అంతస్థులో కూడ



నేడు ప్రారంభం కానున్న విజయవాడ నూతన సివిల్ కోర్టుల భవన సముదాయం

కాన్ఫరెన్స్ హాలు ఏర్పాటు చేశారు. ఈ బహుళ అంతస్థు భవనంలో 29 కోర్టులు ఏర్పాటు కానున్నట్లు సమాచారం. ఏడు లిఫ్టులు ఏర్పాటు చేస్తుండగా,వీటిలో న్యాయమూర్తులకు ప్రత్యేకంగా కొన్ని లిఫ్టలను కేటాయించనున్నట్లు తెలియవచ్చింది.ప్రతి అంతస్థు లోను న్యాయవాదులకు విశ్రాంతి గదులు కేటాయించారు. మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్రతి ఫ్లోర్ లోను గదులను కేటాయించినట్లు సమాచారం. ఈ బహుళ అంతస్థుల భవన సముదాయం చుట్టూ ఉన్న పాత క్రిమినల్ కోర్టు భవనం,మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు భవనంలను తొలగించి ఆ ప్రదేశంలో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. రైల్వే కోర్టు,మున్సిపల్ కోర్టు మాత్రం ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే పనిచేస్తాయని తెలుస్తోంది. భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో పాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు రానున్నట్లు సమాచారం.పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## అదుపు తప్పిన ల్యాండింగ్
# గాల్లోనే విమానాలు ఢీ



**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాలో విమాన ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. మృతుల సంఖ్య అధికారికంగా తెలియరావట్లేదు. ముగ్గురు మరణించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. రెండు తేలికపాటి విమానాలు భూమికి 200 మీటర్ల ఎత్తులో గాల్లోనే ఢీ కొట్టుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. పసిఫిక్ టైమ్ జోన్ ప్రకారం కాలిఫోర్నియాలోని వాట్సన్‌విల్లే మున్సిపల్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ రెండు కూడా సెస్నా రకానికి చెందినవి. ఒకటి సింగిల్ ఇంజిన్, మరొకటి డబుల్ ఇంజిన్‌తో నడిచేవి. ప్రమాద సమయంలో సెస్నా 152లో ఇద్దరు. సెస్నా 340 ఎయిర్‌క్రాఫ్ట్‌లో నలుగురు ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దాదాపుగా ఒకే సమయానికి పైలెటేళ్ల ల్యాండింగ్ కోసం ప్రయత్నించడం వల్ల ఈ ప్రమాదం సంభవించి ఉండొచ్చని నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అధికారులు అంచనా వేశారు. అనుకున్న విధంగా వాటిని ల్యాండ్ చేయకపోవడం, వేగాన్ని అంచనా వేయడంతో విఫలం కావడం ప్రమాదానికి దారి తీసి ఉంటాయని పేర్కొంటున్నారు.

ప్రమాదం తీవ్రతకు ఒక తేలికపాటి విమానం ఎయిర్‌పోర్ట్‌కు దూరంగా కుప్పకూలింది. మరొకటి విమానాశ్రయంలోని హ్యాంగర్ వద్ద ధ్వంసమైంది. పెద్ద శబ్దంతో విమానాలు ఢీ కొట్టుకున్నాయని వాట్సన్‌విల్లే ఎయిర్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు.

దట్టమైన పొగ వెలువడిందని, శకలాలు విసిరేసినట్లుగా చెల్లాచెదురుగా పడ్డాయని చెప్పారు. అందులో ప్రయాణించిన వారెవ్వరూ జీవించి ఉండే అవకాశం లేదని వివరించారు.

# బిజెపి ఇరికిస్తుంది జాగ్రత్త

## మంత్రులకు మమత
## కీలక ఆదేశాలు



**కోల్‌కతా, ఆగస్టు 19:** జాగ్రత్తగా ఉండండి..స్టింగ్ ఆపరేషన్ నిర్వహిస్తారంటూ తన కేబినెట్ మంత్రులను హెచ్చరించారు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత జరిగిన తొలి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి ఏజెన్సీలు ఇప్పుడు చాలా కష్టపడి పనిచేస్తున్నాయి. వారు మన ప్రతి కదలికను గమనిస్తున్నాయి. బిజెపి ట్రాప్ చేయాలని చేస్తోంది. చాలా చాలా జాగ్రత్తగా ఉండండి అంటూ హెచ్చరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలచే నిశితంగా పర్యవేక్షిస్తున్నారని, తన ప్రభుత్వ ప్రతినిధులుగా క్లీన్ ఇమేజ్‌తో ఉండాలన్నారు. ప్రజా జీవితంలో ఉండే మీకు క్లీన్ ఇమేజ్ ప్రాముఖ్యత గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అయినా ఇది అత్యవసరం అఔంటూ పలు సూచనలు చేశారు. ఫైల్‌ను క్షుణ్ణంగా చదవకుండా ఎవరూ ఎక్కడా సంతకం చేయవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. సాదా తెల్లకాగితంపై వ్రాసిన ఏదీ సంతకంచేయరాదు. సంతకం పైన, కింద వేరే ఏదైనా రాయగలిగే స్థలం లేకుండా జాగ్రత్త వహించాలి. అదే సమయంలో మంత్రుల కార్లలో ఎరుపు, నీలం రంగు లైట్లను నిషేధించిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆమె సూచనల మేరకు కోల్‌కతాలో ఏ మంత్రి పోలీసు-పైలట్‌ను తీసుకెళ్లకూడదు. జిల్లా మంత్రులు హైవే మీదుగా వచ్చిన తర్వాత కోల్‌కతాలోకి ప్రవేశించే ముందు పైలట్‌ను వదిలివేయాలి. అదేవిధంగా కోల్‌కతా మంత్రులుగా ఉన్నవారు కోల్‌కతా సరిహద్దు దాటే ముందు పైలట్‌ను తీసుకెళ్లొద్దని సూచించారు.

## లక్షల్లోనే పెరుగుతున్న
# కొత్త కేసులు
### ప్రపంచదేశాల్లో 59.92 కోట్లమందికి కరోనా
### 64.67 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 19:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ ఉధృతమవుతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులునమోదవుతున్నాయి. గడచిన ఒక్కరోజులోనే 5.37 లక్షల కేసులునమోదు అయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,875 మందికి వైరస్ సోకుతుంటే 830 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శుక్రవారం నాటికి మొత్తం 59.92 కోట్లమందికి కరోనాసోకి 64.67 లక్షలమంది చనిపోయారు. మరో 44,143 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలపరంగా 57.32 కోట్లకేసులు రికవరీ కాగా మరో 1.95కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 2.19 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 18.94 లక్షలమంది చనిపోయారు. మరో 9427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.16 లక్షలమంది చనిపోయారు. మరో 9845 మందిపరిస్థితి విషమంగా ఉంది.



# తండ్రి మరణంతో సైన్యంలో చేరలేకపోయా..
### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్


**ఇంఫాల్, ఆగస్టు 19:** సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని తాను చిన్ననాటి నుంచి కలలు కన్నానని, అయితే కుటుంబ పరిస్థితుల కారణంగా చేరలేకపోయానని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో పర్యటిస్తోన్న ఆయన అక్కడి ఇన్‌స్పెక్టర్ జనరల్ అస్సాం రైఫిల్స్ (సౌత్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అస్సాం రైఫిల్స్, రెడ్ షీల్డ్ డివిజన్ బృందాలను ఉద్దేశిస్తూ ప్రసంగించిన ఆయన తన వ్యక్తిగత విషయాలను పంచుకున్నారు. ' నా జీవితంలో జరిగిన ఓ సంఘటనను మీతో పంచుకోవాలనుకుంటున్నా, నాకు చిన్ననాటి నుంచి ఆర్మీలో చేరాలనే కోరిక ఉండేది. అందుకు సన్నద్ధమయ్యాను కూడా. ఒకసారి షార్ట్ సర్వీస్ కమిషన్ పరీక్షకు దరఖాస్తు చేసుకుని రాత పరీక్షకు మాజరయ్యా. అయితే కుటుంబంలో ఎదురైన అనుకోని పరిస్థితులు, నా తండ్రి మరణంతో నేను సైన్యంలో చేరలేకపోయా' అని రాజ్‌నాథ్ నాటి సంగతులను గుర్తుచేసుకుంటూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆర్మీ యూనిఫామ్‌కు ఒక ఛరిష్మా ఉంటుందని ఆయన అన్నారు. సైనిక దుస్తులను చిన్న పిల్లవాడికి ఇచ్చినా అతడి వ్యక్తిత్వంలో దేశభక్తితో కూడిన మార్పు కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా సైనికుల శౌర్యపరాక్రమాలను రాజ్‌నాథ్ కొనియాడారు.' నేను ఎక్కడికి వెళ్లినా కచ్చితంగా అక్కడి జవాన్లను కలుస్తాను. దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్న మిమ్మల్ని కలవడం నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. డాక్టర్లు, ఇంజినీర్లు, ఛార్టెడ్ అకౌంటెంట్లు దేశానికి ఓ మార్గంలో సేవ చేస్తున్నారు. కానీ మీరు నిర్వహించే బాధ్యతలు ఓ వృత్తికంటే, సేవకంటే కూడా ఎంతో ఎక్కువ అని నేను విశ్వసిస్తా' అని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

# యుపిలో స్కూలు ఫీజు కట్టలేదని చితకబాదిన టీచర్
## ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యార్థి మృతి

**లక్నో, ఆగస్టు 19:** గతంలో రాజస్థాన్ జలాలూర్‌లో జరిగినటువంటి సంఘటనే ఉత్తరప్రదేశ్‌లోనూ జరిగింది. ఉత్తరప్రదేశ్ శ్రావస్తి జిల్లాలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూల్ ఫీజు కట్టలేదని తీవ్రంగా కొట్టాడు. గాయాలతో ఇంటికెళ్లిన విద్యార్థిని కుటుంబ సభ్యులు బహ్రైచ్‌లోని ఆసుపత్రిలో తరలించారు. తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటన శ్రావస్తి సిరిసియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ బ్రాహ్మన్ ఉచత్తమ్ మాధ్యమిక్ పాఠశాలలో జరిగినట్లు పోలీసులు చెప్పారు. బాధిత బాలుడు బ్రిజేష్ విశ్వకర్మ మామ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేరకు శ్రావస్తి పోలీసు అధికారులు టీచర్‌పై ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శ్రావస్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అరవింద్ కె మౌర్య మాట్లాడుతూ మూడో తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలుడిని ఆగస్టు 8న స్కూల్ టీచర్ తీవ్రంగా కొట్టడంతో ఆగస్టు 17ని బహ్రైచ్ ఆసుపత్రిలో కన్నుమూసాడని తమకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. స్కూలు ఫీజు కట్టలేదని ఉపాధ్యాయుడు పిల్లవాడిని చితకబాదాడని కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. స్కూలు టీచర్ అనుపమ్ పాఠక్ పిల్లవాడిని ఫీజు తేలేదని విచక్షణారహితంగా కొట్టడంతో దెబ్బలకు తట్టుకోలేక టీచర్‌ను దయచూపమని కోరినప్పటికీ వీపు మీద తీవ్రంగా కొట్టాడని దాంతో పిల్లవాడు స్పృహతప్పి పడిపోయాడరన్నారు. స్పృహలోకి వచ్చిన పిల్లవాడిని స్కూలు ప్రిన్సిపల్ కూడా కొట్టాడని విషయాన్నంతా పిల్లవాడు కుటుంబ సభ్యులకు చెప్పాడన్నారు. పిల్లవాడి పరిస్థితి చూసిన కుటుంబసభ్యులు మెడికల్ కాలేజికి చెందిన బహ్రైచ్ ఆసుపత్రికి తరలించారని స్థానికులు చెప్పారు. తీవ్రగాయాలతో చావుబతుకుల మధ్య ఎనిమిది రోజులపాటు పోరాటం చేసిన బాలుడు చివరికి కన్నుమూసాడన్నారు. బాధిత బాలుడి సోదరుడు రాజేష్ విశ్వకర్మ మాట్లాడుతూ స్కూల్‌ఫీజు రూ.250 రూపాయలు ఆన్‌లైన్‌లో కట్టానని. కానీ స్కూలు టీచర్ అది చూసుకోకుండా తన సోదరుడిని కొట్టాడన్నారు. ఆయన కొట్టిన దెబ్బలకు ఒక చేయి విరిగిందని, శరీరంలోపలి భాగంలో రక్తస్రావం అయినందునే చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని బాధిత విద్యార్థి కుటుంబంతోపాటు స్థానికులు భింగసిర్సియా మార్గ్ వద్ద ఆందోళన చేపట్టారు.

## పవర్‌గ్రిడ్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రవీంద్రకుమార్ త్యాగి

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** కేంద్ర పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రవీంద్రకుమార్ త్యాగి బాధ్యతలు స్వీకరించారు. 32 ఏళ్లపాటు పవర్‌ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలో అనుభవం ఉనన త్యాగి 26 ఏళ్లపాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలోనే పనిచేసారు. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్‌లైన్ల విభాగాల్లో అనేక ప్రభుత్వరంగ సంస్థల్లోని విద్యుత్ విభాగాల్లోనే పనిచేసారు. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్లలోకూడా కీలక హోదాల్లో పనిచేసారు. పవర్‌గ్రిడ్‌లోకూడా అనేక హోదాల్లోపనిచేసారు. అసెట్‌మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్, టెలికామ్,లోడ్ డిస్పాచ్‌క్షకమ్యూనికేషన్, ఎన్‌టామ్‌సి, భద్రత, డిఎంఎస్ విభాగాల్లో పనిచేసారు. అంతకుముందు ఆయన ఈశాన్యప్రాంతాల పవర్‌గ్రిడ్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గాపనిచేసారు. అసెట్‌మేనేజ్‌మెంట్, ప్రాజెక్టు అమలు, ఫైనాన్స్, కమర్షియల్, వివిధప్రాంతీయ హోదాల్లో పనిచేసారు. పంజాబ్ ఇంజనీరింగ్‌కళాశాలనుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పట్టా అందుకున్న తర్వాత ఐఐటి ఢిల్లీనుంచి ఎనర్జీ స్టడీస్‌లో ఎంటెక్‌పూర్తిచేసారు. అమెరికాలోని పెన్సిల్వేనియా కార్నెగీ మెల్లన్ వర్సిటీ స్కాలర్‌గా కూడా గుర్తింపుపొందారు. మొత్తం 50కిపైగా ఆయన సాంకేతిక పరిశోధన పత్రాలను జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో ప్రవేశపెట్టారు. ఇటీవలే ఆయనకు 2022 సంవత్సరానికిగాను ప్రతిష్టాత్మక 1906 అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్‌కు ఆయన అందించిన సేవలకు తార్కాణంగా టిసి122లో ఆయన అల్ట్రా హై వోల్టేజి ఆల్టర్నేటింగ్ కరెంట్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలపై పరిశోధనలునిర్వహించారు. అలాగే పారిస్ ప్రతిష్టాత్మక అవార్డు సిఐజిఆర్‌ని అందుకున్న అరుదైన వ్యక్తుల్లో త్యాగి కూడా ఉన్నారు. 2018 సంవత్సరంలో ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలు సాంకేతికప్రమాణాలు పెంపొందించే కమిటీలో సభ్యుడిగాకూడా పనిచేసారు.




## ఒక్కరోజులో కరోనా కేసులు 15,754, మృతులు 47 మంది
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,14,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 15,754కేసులు నమోదయ్యాయి. 47మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,14,618కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,85,535 మంది కోలుకోగా 1,01,830మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,253కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# విచారణ అవమానంతోనే రాజీనామా..

**కోల్‌కతా, ఆగస్టు19:** బికినీ ధరించి ఇన్‌స్ట్రాగ్రామ్‌లో ఫొటోలు పెట్టిన కారణంగా ఓ మహిళా ప్రొఫెసర్ ఉద్యోగం కోల్పోయిన వార్త ఈ మధ్యకాలంలో వైరల్ అయింది. గత అక్టోబర్‌లో జరిగిన ఆ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రొఫెసర్‌గా వైదొలిగిన మహిళ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థ చేపట్టిన విచారణతో తానెంతో నలిగిపోయానంటూ వాపోయారు. గత అక్టోబర్‌లో విద్యాసంస్థ ' కంగారు కోర్టు'లో నిర్వహించిన విచారణ నాకు విరక్తి, భయాన్ని పుట్టించాయి. అవమానంతో చితికిపోయా. నా ఇన్‌స్ట్రాగ్రాం చిత్రాలను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. నేను ఇన్‌స్టా ఖాతాలో ఎంపిక చేసిన కొంత మందికి వాటిని షేర్ చేశాను. వాటిపై నన్ను గంటపాటు విచారించారు. బలవంతంగా రాజీనామా చేసేలా ఒత్తిడి చేశారు అంటూ ఆవేదన చెందారు. కోల్‌కతాలోని ప్రముఖ సెయింట్ జేవియర్స్ యూనివర్సిటీలో బిఎ ఇంగ్లీష్‌లో పట్టాపొందిన ఆమె తర్వాత ఎంఎ పూర్తి చేశారు. 2020లో యూరోపియన్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందారు. తర్వాత తాను చదివిన జేవియర్స్ యూనివర్సిటీలోనే గత ఆగస్టులోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం పొందారు. ఈ ఉద్యోగంతో కరోనా వేళ కోల్‌కతాలోని తన కుటుంబానికి దగ్గరగా ఉండేందుకు అవకాశం ఏర్పడిందని ఆమె సంతోషించారు. తనకు ఇష్టమైన పాఠ్యాంశాలు బోధించేందుకు వీలు పడటంతో ఆనందపడ్డారు కానీ అయితే చాలా త్వరగా ఈ ప్రయాణాన్ని దారుణంగా ముగించాల్సి వచ్చింది. అది ఇప్పటికీ కంపరమైన పీడ కలలాగే ఉంది. విచారణ సమయంలో వారు పేర్కొన్న ఫిర్యాదు నా వ్యక్తిత్వాన్ని తగ్గించి, నన్నొక చెడు మహిళగా చిత్రీకరించింది. విచారణ సమయంలో ప్యానెల్‌లో అయిదుగురు మహిళలు కూడా ఉన్నారు. అది నన్ను ఇంకా బాధించింది. ఈ వార్త వెలుగులోకి వచ్చిన తర్వాత నుంచి నా చుట్టూ కొన్ని వ్యాఖ్యలు వినిపించాయి. వారు తొలగించేవరకు వేచి చూడకుండా ఎందుకు రాజీనామా చేశావని కొందరు నన్ను ప్రశ్నించారు. నా స్థానంలో మీరు ఉండగలరా? నేను వారిని అడుగుతున్నాను. నేను రాజీనామా చేయకపోతే ఈ చిత్రాలు ఉంచినందుకు క్రిమినల్ కేసు పెడతామన్నారు. ఈ సమయంలో నేను, నా తండ్రి తీవ్ర ఒత్తిడికి గురయ్యాం. నేను ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడ్డాను. నెలల వ్యవధిలో రెండుసార్లు నా తండ్రి ఆసుపత్రిలో చేరినా ఏ సహాయం చేయలేకపోయాను. ప్రస్తుతం ఢిల్లీలో ఒక చేరినా, గత పది నెలలు నాకొక పీడకలలా మిగిలిపోయాయి. కానీ న్యాయం కోసం నేను పడే తపన అలాగే మిగిలుంది అంటూ తాను అనుభవిస్తోన్న వేదనను వివరించారు. సెయింట్ జేవియర్స్ యూనివర్సిటీకి చెందిన 18 యేళ్ల యువకుడు ఇన్‌స్టాలో తన ప్రొఫెసర్ బికినీలో ఉన్న ఫొటోలు చూడటం అతడి తండ్రి గమనించారు. దీనిపై విశ్వవిద్యాలయానికి ఫిర్యాదు చేశారు. ప్రొఫెసర్‌కు సంబంధించిన కొన్ని అసభ్యకరమైన రీతిలో ఉన్న ఫొటోలను నా కుమారుడు చూడటాన్ని గమనించాను. వాటిని చూసి నిర్ఘాంతపోయాను. ఒక అధ్యాపకురాలు లోదుస్తులు ధరించి సోషల్ మీడియాలో చిత్రాలను అప్‌లోడ్ చేయడం అవమానకరం. ఇలాంటి ఫొటోలో సామాజిక మాధ్యమాల్లో ఉంచి ఆమె తన విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు. ఇది అసభ్యకరమైన చర్య అంటూ ఫిర్యాదు పేర్కొన్నారు. దీనిపై విశ్వవిద్యాలయం తీవ్రంగా స్పందించింది. దాంతో ఆమె ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. యూనివర్సిటీ ప్రాంగణంలో డ్రెస్ కోడ్‌కు సంబంధించి తాను ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని, ఇన్‌స్టా ప్రొఫైల్ కూడా ప్రైవేట్ ఖాతాయేనన్నారు. దాన్ని ఎవరో హ్యాక్ చేశారేమోనని, అందుకే ఆ ఫొటోలు లీకయ్యాయంటూ అదే నెలలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనవసరంగా తనను ఉద్యోగంలో నుంచి తొలగించారని, విద్యార్థి తండ్రి ఫిర్యాదు కాపీని ఇవ్వాలని కోరుతూ విశ్వవిద్యాలయానికి లీగల్ నోటీసు పంపారు. నోటీసుపై వర్సిటీ స్పందిస్తూ ఇది చెడు ప్రేరేపిత చర్యగా పేర్కొంది. యూనివర్సిటీకి కోలుకోలేని నష్టం కలిగించినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, రూ.99 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తిరిగి ఆమెకే వర్సిటీ నోటీసులు పంపింది. పెద్దపెద్ద విద్యాసంస్థలు ఉద్యోగుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం శోచనీయమని ఆ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించింది.





## రాజకీయాల్లోకి
# చలనచిత్ర నటి త్రిష!

**చెన్నై, ఆగస్టు 19:** దక్షిణాది భాషా చిత్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నటి త్రిష తాజాగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నారన్న వార్తలు తమిళనాడులో చక్కర్లు కొడుతున్నాయి. సహనటుడు విజయ్‌సేతుపతి సలహామేరకు రాజకీయాల్లోకి ప్రవేశించాలని త్రిష నిర్ణయించుకున్నట్లు తేలింది. ప్రస్తుతం మణిరత్నం తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పొన్నియన్ సెల్వన్‌లో నటిస్తున్న త్రిష పెద్దగా సినిమాల్లోకనిపించడంలేదు. ఈక్రమంలోనే సినీ రంగంలో మంచి గుర్తింపు సంపాదించుకుని తర్వాత రాజకీయాల్లో సత్తా చాటిన మాజీ సిఎం జయలలిత, బిజెపినేత ఖుష్బూల ప్రస్తావన తీసుకొచ్చిన విజయ్ మీరుకూడా రాజకీయాల్లోకి వెళ్లండని త్రిషకు సలహా ఇచ్చినట్లు సమాచారం. ఈ సలహామేరకు రాజకీయ తెరంగ్రేటంపై దృష్టిసారించిన త్రిష తాను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే ఇష్టపడుతున్నట్లు ఆమె సన్నిహితులు చెపుతున్నారు. ప్రస్తుతం బిజెపిలో ఉన్న ఖుష్బూ తొలినాళ్లలో కాంగ్రెస్‌తోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. అయితే ఆమధ్యే ఆమె కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఈ క్రమంలో తమిళనాడుకు సంబంధించి కాంగ్రెస్‌లో చేరితే మంచి అవకాశాలు చేజిక్కించుకోవచ్చనే అంచనాలతో త్రిష సాగుతున్నట్లు సమాచారం.

## మంత్రిపదవిలో చిక్కులు తెచ్చుకుంటున్న తేజ్‌ప్రతాప్

**పాట్నా, ఆగస్టు 19:** బీహార్ కొత్తమంత్రి ఆర్జేడి అధినేత మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్ చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆయన బావ శైలేష్‌కుమార్ అధికారిక సమావేశాల్లో పాల్గొనడం, తేజ్‌ప్రతాప్ పక్కనే కూర్చుని ఉండటం వంటివి ప్రజా బాహుళ్యంలోకి రావడంతో తేజ్‌ప్రతాప్ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. శైలేష్ లాలూ పెద్దకుమార్తె మీసాభారతి భర్త. మీసాభారతి రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు.

బీహార్ రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి సమావేశం నిర్వహిస్తున్న తేజ్‌ప్రతాప్ పక్కనే ఆయన బావ కూర్చుని అధికారులకు సూచనలివ్వడంపై భారీ ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. బిఎస్‌పిసిబి ఛైర్మన్ సీటుకు పక్కనే ఆయన కూర్చోవడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# బీహార్‌లో నకిలీపోలీస్‌స్టేషన్
## నాటుతుపాకులతో నకిలీల దందా

**పాట్నా,ఆగస్టు 19:** బీహార్‌లో నకిలీపోలీస్‌స్టేషన్‌ను గుర్తించారు. నకిలీపోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి సహ అందరికీ నియామకాలుజరిగాయి. వారికి నాటు తుపాకులు ఇచ్చి రోడ్లపైకి పంపించాడు. బీహార్‌లో ఓ వ్యక్తి పాల్పడిన ఈ దారుణ ప్రహసనంతో నిజమైన పోలీసులుసైతంముక్కున వేలేసుకుంటున్నారు. చెకింగ్‌లపేరుతో వాహనదారులను భయపెట్టి వారు డబ్బులు గుంజుకునేవారు. ఈ నకిలీపోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే అసలు పోలీస్‌స్టేషన్ ఉన్నా గుర్తించలేకపోవడంగమనార్హం. అయితే నకిలీపోలీస్ కానిస్టేబుల్‌చేతిలో నాటుతుపాకి చూసిన అసలు పోలీసు ఆరాతీయడంతో ఎనిమిది నెలల తర్వాత మొత్తం భాగోతం బైటపడింది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే బాంకా జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడు భోలా యాదవ్ పోలీస్ ఉద్యోగాలపేరుతో డబ్బులు వసూలుచేసాడు. అనంతరం గెస్ట్‌హౌస్‌లో నకిలీ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేసాడు. తనకు డబ్బులు వసూలుచేసినవారికి నకిలీ యూనిఫామ్‌లు ఇచ్చి పోలీసులుగా నియమించుకున్నాడు. నాటు తుపాకులు కూడా ఇచ్చాడు. వారుకూడా తాము నిజంగానే పోలీసులు అయిపోయినట్లుసంబరపడ్డారు. తనకు డబ్బులు వసూలుచేసిన అనిత, జాలీలకు కూడా ఉద్యోగులు ఇచ్చాడు. మరో ముగ్గురిని తన ముఠాలోకలుపుకుని వారికి డిఎస్‌సి, ఎస్‌హెచ్‌ఒ లాంటి హోదాలు ఇచ్చేసాడు.





# బాలి సదస్సుకు జిన్‌పింగ్, పుతిన్!

**మాస్కో, ఆగస్టు 19:** ఇండోనేషియా రాజధాని బాలీలో నవంబర్‌లో జరగనున్న జీ-20 సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కానున్నారు. ఈ విషయాన్ని ఇండోనేషియా అధ్యక్షుడు జొకో విడొడొ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ జిన్ పింగ్ వస్తున్నారు. అధ్యక్షుడు పుతిన్ కూడా వస్తున్నారు అని చెప్పారు. ఈ ఇద్దరూ జీ-20కి హాజరుకానున్నట్లు చెప్పడానికి తొలి ధృవీకరణ ఇదే. ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడు హాజరుకానున్న తొలి అంతర్జాతీయ సదస్సు ఇది. ఇక కొవిడ్ వ్యాప్తి మొదలైన తర్వాత 2020 నుంచి షీజిన్‌పింగన దేశం దాటడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు కూడా పాల్గొనే అవకాశం ఉండడంతో దీనికి ప్రాధాన్యం నెలకొంది. ఇటీవల కాలంలో చైనా, అమెరికా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## పురుషులకంటేమహిళలకే లైంగిక భాగస్వాములు ఎక్కువ!
### జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేలో విస్తుపోయే నిజాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశంలోని స్త్రీపురుషుల లైంగిక భాగస్వామ్యాలకు సంబంధించి జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేలో విస్తుపోయే అంశాలు వెలుగుచూసాయి. సర్వేలో 11 రాష్ట్రాలు,కేంద్రపాలితప్రాంతాల్లో పురుషులకంటే మహిళలు సగటున ఎక్కువమంది లైంగిక భాగస్వాములను కలిగి ఉన్నారు. అదే సమయంలో జీవితభాగస్వామికాని వాళ్లతో సంబంధం ఉన్న పురుషులశాతం నాలుగు ఉంటే మహిళలకు 0.5శాతం మంది ఉన్నట్లు తేలింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు, కేంద్రపాలితప్రనాంతాల్లోని 1.1లక్షలమంది మహిళలు లక్షమందిపురుషులపై సర్వేనిర్వహించింది. మహిళల్లో సగటు సెక్స్‌భాగస్వాముల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో రాజస్థాన్, హరియాణా, చండీఘర్, జమ్ముకాశ్మీర్, లడక్, మధ్యప్రదేశ్, అసోం, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలున్నాయి. అత్యధికంగా రాజస్థాన్‌లో పురుషులతో పోల్చితే 1.8 వారికి లైంగిక భాగస్వాములుంటే మహిళలకు 3.1 మందితో లైంగిక భాగస్వాములున్నట్లు తేలింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఐదో విడత నివేదికను 2019:21 మధ్య దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 707 జిల్లాల్లో నిర్వహించారు. జాతీయ నివేదిక సామాజిక ఆర్థిక ఇతర నేపథ్య లక్షణాలద్వారా డేటాను కూడా అందిస్తుంది. విధాన రూపకల్పన, సమర్థవంతమైన కార్యక్రమాల అమలుకు ఉపకరిస్తుందని ఆరోగ్యశాఖచెపుతోంది. మేనెలలో విడుదలయిన నివేదికలో దేశంలో సంతానోత్పత్తి రేటు పడిపోయినట్లు వెల్లడి అయింది. సంతానోత్పత్తిరేటు 2.2నుంచి 2.0కి తగ్గినట్లు తెలిపింది.



# అమెరికా గ్రీన్‌కార్డుకోసం గోటబయ దరఖాస్తు

**కొలంబో, ఆగస్టు 19:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు తనకు అమెరికా గ్రీన్ కార్డుకావాలని దరఖాస్తుచేసుకున్నారు. తన భార్య కుమారుడితోకలిసి అమెరికాకు తిరిగివచ్చేందుకువీలుగా ఆయన గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నట్లు తేలింది. రష్యా మాజీ శ్రీలంక రాయబారి ఉదయంగ వీరతుంగా ఇందుకు సంబంధించి ఈనెల 24 వతేదీ థాయిలాండ్‌లోనే ఉండాలన్న వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. నవంబరు వరకూ ఇక్కడే కొనసాగాలని ముందు ఆలోచించారు. ఆ తర్వాత తాజాగా తనకుమారుడు భార్యతోకలిసి అమెరికాలో నివసించేందుకే ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. రెండురోజులక్రితం ఆయన న్యాయవాదులను సంప్రదించిన తర్వాత ఈనెల తర్వాతనే శ్రీలంకకు తిరిగి రావాలని నిర్ణయించుకున్నట్లు కూడా తెలిసింది. అమెరికాలో రాజపక్ష న్యాయవాదులు ఇప్పటికే ఆయనకు అమెరికా గ్రీన్‌కార్డు రప్పించేందుకు అవసరమైన కసరత్తులు ముమ్మరంచేసారని తేలింది. ఎందుకంటే ఆయన భార్య ఇయోమ రాజపక్ష అమెరికా పౌరసత్వం ఉండటంతో రాజపక్షకు గ్రీన్‌కార్డు తీసుకునే యోగ్యత ఉందని తేల్చిచెప్పారు. అలాగే కొలంబోలోని ఆయన న్యాయవాదులుకూడా అదనపు డాక్యుమెంట్లుఅందచేయాల్సి ఉంటుంది. బ్యాంకాక్‌కు చేరుకున్న వెంటనే థాయి పోలీసులు రాజపక్షను భద్రత రీత్యా నివసిస్తున్న గదులకే పరిమితం కావాలనిసూచించారు. శ్రీలంకకు వచ్చినతర్వాత ఆయనకు మాజీ అద్యక్షుడి హోదాలో ఒక ప్రభుత్వ అతిథిగృహం నిబంధనల మేరకు భద్రత కల్పించాలని కూడా నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కేబినెట్‌లో చర్చించాల్సి ఉందని కొందరు ఎంపిలు తెలిపారు. నెలరోజులపాటు సింగపూర్‌లో గడిపిన రాజపక్ష ఆగస్టు 11వ తేదీ బ్యాంకాక్‌కు చేరుకున్నారు. మాల్దీవులు, సింగపూర్ తర్వాత థాయిలాండ్‌లాంటి ఆగ్నేయాసియా దేశంలో శ్రీలంక మాజీ అధ్యక్షుడు ఆశ్రయం తీసుకున్నారు.

# సామరస్య భావనతో కలిసి పనిచేద్దాం

## - రైల్వే సిబ్బందిచే సద్భావన దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన ఎడిఆర్ఎం మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ పరిమితులకు లోబడి, ఎలాంటి బేధాభిప్రాయాలకు, హింసలకు తావు లేకుండా సామరస్యంతో క్రియా శీలకంగా స్నేహపూర్వ వాతావరణంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు శాయాశక్తుల కృషి చేస్తామని అదనపు డిఆర్ఎం బి.మురళీ కృష్ణ రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 78వ జన్మదినం సందర్భంగా స్థానిక డివిజనల్ కార్యాలయం ఆవరణంలో జరిగిన సద్భావన దినోత్సవం ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తూ.. జాతీయ సమైక్యతకు అవరోధాలైనా, మతోన్మాదం, కులతత్వం, ప్రాంతీయ వాదం, భాషోన్మాదాలకు అతీతంగా ప్రజలలో సామరస్య భావనతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ అనురాగ్ వాద్వ, డిపిఓ సయ్యద్‌నూర్ ఉల్ హక్, ఎ పిఓలు కిశోర్‌కుమార్, సెల్వకుమార్; సీనియర్ డిసిఎం పశాంత్‌కుమార్, సీనియర్ డిఇఎన్ వామన మూర్తి, సీనియర్ డిఇఇ బండ్ల నరేష , సీనియర్ డివిజనల్ పర్యావరణ, గృహ సంరక్ష అధికారి శీతల బన్సల్, చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ (సమన్వయం)షేక్ ఖాదర్‌వలి, కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, డివిజనల్ కార్యాలయంలోని అన్ని విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరవాడలో అగ్నిప్రమాదం

## మంటల్లో దుకాణాలు

## రూ. 20 లక్షలు ఆస్తినష్టం



**పరవాడ (విశాఖపట్నం), ఆగస్టు 19, ప్రభాతవార్త :** పూజా సామగ్రి అమ్మే షాపులో మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న మరో 4 షాపులు దగ్ధమైన సంఘటన పరవాడలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో షాపుల్లో ఉన్న అన్ని వస్తువులు కాలిపోయాయి. ఈ ప్రమాదంపై స్థానికులు తెలిపిన వివరాల మేరకు పరవాడ సంతబయలు వద్ద ఉన్న తేలు చలపతిరావుకు చెందిన షాపులో పూజా సామగ్రి అమ్మకాలు చేస్తూ ఉంటారు. రోజులాగే గురువారం రాత్రి వరకు అమ్మకాలు చేసి షాపు మూసివేసి ఇంటికి వెళ్లిపోయారని తెలిపారు.

శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో చలపతిరావు షాపులో మంటలు ఏర్పడి అవి పక్కనే ఉన్న గండి లోకేష్ షాపులకు కూడా మంటలు ఎగిసిపడ్డాయి.

దీంతో సమీపంలో ఉన్న వారు మంటలు గుర్తించి ఫార్మాసిటి అగ్నిమాపకం వారికి ఫోన్ చేయగా వెంటనే అగ్నిమాపక వాహనంతో వచ్చి మంటలు అదుపుచేసేందుక3 ప్రయత్నాలు ప్రారంభించారని అయితే పూజా సామగ్రి మంటలు ఎంతకి నిలుపుదల అవకపోవడంతో అనకాపల్లి నుంచి కూడా అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను శుక్రవారం ఉదయానికి పూర్తిసా యిలో ఆర్పివేశారు. ప్రమాదానికి కారణం విద్యుత్ షార్టు సర్క్యూట్‌గా ప్రస్తుతానికి గుర్తించారు.

ప్రమాదం జరిగిన ప్రదేశంను వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరిశీలించి ప్రమాద కారణాలు అడిగితెల్సుకున్నారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.

# కాణిపాకంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమా చంద్రబాబు!

- ఎప్పటికైనా ధర్మమే జయిస్తుంది
- దుష్ప్రచారంపై న్యాయపరంగా పోరాడుతాం
- హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో :** ఓటుకు నోటు కేసులో ఆ డబ్బు తనదికాదని బ్రీఫ్డ్‌మి వాయిస్ తనదికాదని కాణిపాకం వినాయక సన్నిధిలో ప్రమాణం చేసేందుకు టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు సిద్దమా అని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ సవాల్ విసిరారు. అనంతపురం నగరంలోని ఎంపి గోరంట్ల మాధవ్ నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై ఫేక్ వీడియో సృష్టించి రాక్షస ఆనందం పొందుతున్న టీడీపీ నేతలకు అమెరికా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు చెంప పెట్టులా మారిందన్నారు. తనపై ఫేక్ వీడియోను సృష్టించి దుష్ప్రచారం చేసిన టీడీపీ నేతలు అది ఫేక్ వీడియో అని అనంతపురం ఎస్పీ ప్రకటించడంతో దానిని కప్పిపుచ్చుకునేందుకు అమెరికా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు పేరిట దొంగ సర్టిఫికెట్‌ను తెరపైకి తెచ్చారని, అయితే ఎపి సిఐడి అధికారులు సదరు సర్టిఫికెట్‌లో వారు ప్రచారంచేస్తున్న విధంగా తాము ఇవ్వలేదని చెప్పడంతో ఏమి చేయాలో తెలియక టీడీపీ నేతలు కుడితిలో పడ్డ ఎలుకల్లా తయారైందన్నారు. అయితే తమ తప్పును కప్పి పుచ్చుకునేందుకు మరోమారు బడుగు బలహీన వర్గాలకు చెందిన టీడీపీ నేతలను మీడియా ముందుకు తెస్తున్నారని, ఒక బిసి నేతగా ఆయా నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని తాను సూచిస్తున్నానన్నారు. ఇదే సందర్భంలో ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై వారి అనుకూల మీడియా ఎందుకు చర్చలు పెట్టలేదో ప్రశ్నించాలని, ఆయన సూచించారు. అదే విధంగా గతంలో చంద్రబాబునాయుడు మహిళలపై చేసిన వ్యాఖ్యలు, నారా లోకేష్ విదేశీ యువతులతో అసభ్య కరంగా దిగిన ఫోటోలతో ఎందుకు చర్చ పెట్టలేదో ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఓటుకు నోటు కేసులో ఇరుక్కుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాద్ ఉన్నప్పటికీ రాత్రికి రాత్రి విజయవాడకు పారిపోయి వచ్చింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. అయితే తాను చంద్రబాబునాయుడుకి ఒకే సవాల్ విసురుతున్నానని, కాణిపాకం వినాయకుని సన్నిధిలో ఓటుకు నోటు కేసులో పట్టుబడ్డ డబ్బు తనదికాదని, బ్రీఫ్డ్‌మి వాయిస్ తనది కాదని ప్రమాణం చేయాలని, ఫేక్ వీడియోలో ఉన్నది తాను కాదని తాను ప్రమాణం చేస్తానని మీరు సిద్దమా అని సవాల్ విసిరారు. చంద్రబాబునాయుడు ప్రమాణం చేస్తే.. తాను రాజీనామాను అక్కడే చంద్రబాబుకు అందిస్తానని పేర్కొన్నారు. గెలుపు ఓటములు దైవాదీనమని, ప్రజా క్షేత్రంలోకి వచ్చి పోరాటాలు చేసి ప్రజల మద్దతు పొందాలే తప్పా ఇలాంటి ఫేక్ వీడియోలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలనుకోవడం సిగ్గు చేటు అన్నారు. పురానాలాలలో ఒకటే చెబుతున్నాయని, తొలి అధర్మం గెలిచినప్పటికీ చివరికి ధర్మమే గెలుస్తుందని, తన విషయంలో కూడా అదే నిజమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనపై జరిగిన ప్రచారంపై ఫేక్ వీడియోలపై చట్టపరంగా పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కురుబల ఐక్యంగా సంఘటితంగా ఒకటి కావడంతో దిక్కుతెలియని నారా లోకేష్ నేడు కంబలి కప్పుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేస్తూ సమావేశంలో ఫోటోలను ప్రదర్శించారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్‌కు నోటిఫికేషన్ జారీ

## 30 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి - ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి - డాక్టర్ విజయ్ క్రిష్ణ రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో:** .డా.బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవత్సరానికి అన్ని కోర్సుల అడ్మిషన్ల నోటిఫికేషణ్ జారీ చేశామని, ఆ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ సేవా విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ డా.ఎల్. విజయకృష్ణారెడ్డి (ఎల్‌వికె) తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఈ నెల 30వ తేదిలోగా పంపాలని సూచించారు. అనంతపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. డిగ్రీ( బిఎ, బికాం, బిఎస్సీ), పిజి ఎంఎ, ఎంకాం, ఎంఎస్సీతోపాటు ఎంబిఎ వివిధ డిప్లోమా, సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలియజేశారు. ఆయా కోర్సుల్లో చేరేందుకు కావాల ఇసన అర్హతలు, ఇతర వివరాల కోసం (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బ్యూరోఆన్‌లైన్.ఇన్)పోర్టల్, (డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.బ్యూరో.ఆన్లఇన్.ఇన్) యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు. ఇంటర్మీడియెట్, దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు అర్హులని తెలిపారు. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు దరఖాస్తును ఆన్‌లైన్‌లో పూరించాల్సి ఉంటుందని తెలియజేశారు. అందుబాటులో ఉన్న ఏదైనా ఇంటర్నెట్‌కేంద్రంలో (డబ్ల్యూడబ్ల్యూ.బిఆర్ఎఒన్‌లైన్.ఇన్) పోర్టల్‌ను ఓపెన్ చేస్తే విశ్వవిద్యాలయం అడ్మిషన్ దరఖాస్తు లింక్ ఉంటుందని తెలిపారు. ఆ లింక్‌పైన క్లిక్ చేయగానే దరఖాస్తు ఓపెన్ అవుతుందని, విద్యార్థి తన పూర్తి వ్యక్తిగత వివరాలు నమోదు చేసి ఫోటో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. ఫోటోను అప్‌లోడ్ చేసేందుకు ఒక తెల్లకాగితం పైన దానిని అతికించి, దానికింద సంతకం చేసి స్కాన్ చేయాలని సూచించారు. అప్‌లోడ్ చేసిన దరఖాస్తు ప్రిటెడ్ కాపీ పైన తొమ్మిది అంకెల సంఖ్య దానంతటదే వస్తుందని తెలిపారు. ప్రింటు తీసుకున్న దరఖాస్తులో ఒక ఫోటో అంటించుకుని అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీ, ఒరిజినల్స్‌తో అధ్యయన కేంద్రానికి వచ్చి పరిశీలన చేయించుకోవాలని వివరించారు. అధ్యయన కేంద్రంలో సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం విద్యార్థి మొబైల్‌కు యూనివర్సిటీ నుంచి ఫీజు చెల్లించాల్సిందిగా సందేశం వస్తుందని, దరఖాస్తుపైన ఉండే తొమ్మిది అంకెల సంఖ్య ఆధారంగా ఆన్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి రషీదు పొందాలని సూచించారు. బ్యాంకు డెబిట్ కార్డు,క్రెడిట్ కార్డు ద్వారా కూడా ఫీజు చెల్లించే వీలుందని తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత వివరాలు పేరు, తండ్రిపేరు, ఇంటిపేరు, చిరు నామా, పుట్టిన తేదీ, వయస్సు, విద్యార్హతలు వంటి వాటిలో ఎలాంటి పొరపాట్లు లేకుండా (అక్షరదోషాలు లేకుండా) జాగ్రత్తగా పూర్తి చేయించాలని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తృతంగా నెట్‌వర్క్ (కేంద్రాలు) ఉన్న టి.ఎస్.ఆన్‌లైన్, ఎపి ఆన్‌లైన్ సంస్థతో ఫీజు చెల్లించేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకుందని వివరించారు. అధ్యయన కేంద్రాలను ఎంపిక చేసుకునేందుకు వీలుగా యూనివర్సిటీ ముద్రించిన బుక్‌లెట్‌ను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని అధ్యయన కేంద్రాల్లోనూ బుక్‌లెట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పరీక్ష దరఖాస్తులు, సర్టిఫికెట్ల కసం దరఖాస్తులు కూడా ఆన్‌లైన్ ద్వారా పంపే వెసులుబాటు ఉందని తెలిపారు.



# గుత్తి - ధర్మవరం ప్రాజెక్టులో భాగంగా తాటిచెర్ల జంగాలపల్లి విద్యుదీకరణ డబ్లింగ్ పూర్తి

**హైదరాబాద్ ఆగస్టు 19 ప్రభాతవార్త :** గుత్తి - ధర్మవరం డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా తాటిచర్ల మరియు జెంగాలపల్లి మధ్య 18.8 కిలో మీటర్ల మేర విద్యుదీకరణతో సహా డబ్లింగ్ పనులు పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కర్నాటక రాష్ట్రాల రైల్వే అనుసంధానంలో గుత్తి - ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు దమ రైల్వేకు చాలా కీలకమైనంది. బెంగళూరుతో రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించడంలో ఈ లైను ప్రధానమైనది. తాజాగా తాటిచర్ల జంగాలపల్లి మధ్య 19 కిలో మీటర్ల పనులు పూర్తవ్వడంతో రైళ్ల రాకపోకలకు 79 కిలో మీటర్ల డబుల్ లైన్ సెక్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తయితే సింగిల్ లైన్ సెక్షన్‌లో రద్దీ తగ్గుతుంది. మరియు బెంగళూరు వైపు మరిన్ని ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్లను నడపవచ్చు. ఇదే సమయంలో నైరుతి రైల్వే పరిధిలోని ధర్మవరం - బెంగళూరు మధ్య డబుల్ లైన్ పనులు కూడా వేగంగా జరుగుతూ కొన్ని భాగాలలో ఇప్పటికే పూర్తయినాయి. ఇది ప్రయాణికులు, మరియు సరుకు రవాణా రంగానికి సంబంధించి స్థానికులకు కూడా ఎంతగానో తోడ్పాటుగాఉండనుంది. తాటిచర్ల- జంగాలపల్లి మధ్య డబుల్ లైన్ పనులు పూర్తి చేయడంలో చురుకుగా పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే మరియు రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకానామిక్స్ సర్వీస్ బృందాలకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఇంఛార్జీ అరుణ్ కుమార్ జైన్ అభినందించారు. ప్రధానమైన ఈ సెక్షన్‌లో డబ్లింగ్ పనులతో రైలు రవాణా సామర్థ్యం మెరుగవుతుందని మరియు అదనంగా ఇంకొన్ని రైళ్లను నడపడానికి అవకాశాలు ఉంటాయని జనరల్ మేనేజర్ ఇంఛార్జీ అరుణ్ కుమార్ జైన్ అన్నారు.

# అందుబాటులో గుంతకల్లు-ధర్మవరం సెక్షన్ డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం

## తాటిచెర్ల-అనంతపురం-జంగాలపల్లి మధ్య 110 కి.మీ.లతో నడిపేందుకు గ్రీన్‌సిగ్నల్ - దక్షిణ మధ్య రైల్వే డిఎం ఎకె జైన్



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగంచే ప్రయాణికుల సౌకర్యార్థం, ఆంధ్రప్రదేశ్‌లోని, అనంతపురం జిల్లాలోని తాటిచెర్ల-అనంతపురం-జంగాలపల్లి స్టేషన్‌ల మధ్య తాజాగా నిర్మాణం పూర్తైన డబ్లింగ్ విద్యత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రకటించారు. జోన్ పరిధిలోని గుంతకలుల డివిజన్, గుత్తి-ధర్మవరం సెన్ తాటిచెర్ల-అనంతపురం-ప్రసన్నాయనపల్లి-జంగాలపల్లిల మధ్య కొత్తగా నిర్మించిన 18.8 రూట్ కిలోమీటర్ల ఎగువ రైలు మార్గాన్ని భారతయరైల్వే ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్ కుమార్ పాఠక్ గురువారం విస్తృత తనికీలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. గుత్తి-ధర్మవరం డబ్లింగ్ అండ్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా తాటిచర్ల, జంగాలపల్లిల మధ్య 18.8 కిలోమీటర్ల మేర విద్యుదీకరణతో సహా డబ్లింగ్ పనులు విజయవంతంగా పూర్తయినాయి. ఈ డబ్లింగ్ లైన్ సెక్షన్‌లో గరిష్టంగా గంటకు 110 కి.మీ వేగంతో రైళ్లను నడిపించడానికి అనుమతించబడింది. దీంతో గుత్తి నుంచి చిగిచెర్ల వరకు 79 కి.మీలు డబ్ల్ లైన్ అనుసంధానం ఏర్పడింది. చిగిచర్ల-ధర్మవరం మధ్య 11 కిలోమీటర్ల సెక్షన్‌లో మిగిలిన పనులు వేగవంతంగా సాగుతున్నాయి. దీంతో మొత్తంగా ఈ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తవుతాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రైల్వే అనుసంధానంలో గుత్తి-ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు చాలా కీలకమైంది. కర్ణాటక రాజధాని అయిన బెంగుళూరుతో రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించడంతో ఈ లైన్ ప్రధానమైంది. 90 కిలోమీటర్ల గుత్తి-ధర్మవరం ప్రాజెక్టు డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు రైల్ ఇండియా టెక్నికల్, ఎకనామిక్ సర్వీస్(ఆర్ఐటిఈఎస్) వారిచే చేపట్టబడ్డాయి. ఈ ప్రాజెక్టుకు మంజూరైన వ్యయం రూ.636.38 కోట్లు, ఈ ప్రాజెక్టు పూర్తిగా రైల్వే నిధులతో చేపట్టారు. మొత్తం 90 కి.మీ ప్రాజెక్టుల్లో కల్లూరు-గార్లదిన్నె సెక్షన్ మధ్య 11 కి.మీ మేర డబ్లింగ్, విద్యుదీకరణ 2019 సెప్టెంబర్‌లో పూర్తయింది. చిగిచెర్ల, జంగాలపల్లి మధ్య 11 కి.మీ డబ్లింగ్, విద్యుదీకరణ పనులు 2020 జూన్‌లో పూర్తయినాయి. గార్లదిన్నె-తాటిచర్ల మధ్య 10 కిలోమీట పనులు 2020 నవంబర్‌లో పూర్తయ్యాయి. ఇప్పుడు, తాటి చర్ల, జంగాలపల్లి మధ్య 19 కి.మీ పనులు పూర్తవడంతో రైళ్ల రాకపోకలకు 79 కి.మీ డబుల్ లైన్ సెక్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తయితే, సింగిల్ లైన్ సెక్షన్‌లో రద్దీ తగ్గుతుంది. బెంగుళూరు వైపు మరిన్ని ప్రయాణికులు, సరుకు రవాణా రైళ్లను నడవవచ్చు. ఇదే సమయంలో నైరుతి రైల్వే పరిధిలోని ధర్మవరం-బెంగుళూరు మధ్య డబుల్ లైన్ పనులు కూడా వేగంగా జరుగుతూ కొన్ని భాగాలలో ఇప్పటికే పూర్తయినాయి. ఇది ప్రయాణికులు, సరుకు రవాణా రంగానికి సంబంధించి స్తానికులకు ఎంతో తోడ్పాటుగాఉంటుంది. తాటిచర్ల, జంగాలపల్లి మధ్య డబ్ల్ లైన్ పనులు పూర్తి చేయడంలో చురుకుగా పాల్గొన్న దక్షజణ మధ్య రైల్వే, రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎ కానామిక్స్ సర్వీస్ (ఆర్ఐటిఈఎస్) బృందాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (ఇన్‌చార్జ్) శ్రీ అరుణ కుమార్ జైన్ అభినందించారు. ప్రధాన మైన ఈ సెక్షన్‌లో డబ్లింగ్ పనులతో రైలు రవాణా సామర్థ్యం మెరుగవుతుందని, అదనంగా ఇంకొన్ని రైళ్లను నడపడానికి అవకాశాలుంటాయని జనరల్ మేనేజర్ అన్నారు.




# బిజెపి ప్రభుత్వం కేంద్ర నిఘా సంస్థలను దుర్వినియోగం చేస్తోంది

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎ.విజయరాఘవన్

**చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర నిఘా సంస్థలను దుర్వినియోగం చేస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎ.విజయరాఘవన్ విమర్శించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ మాట్లాడుతూ కేంద్ర నిఘా సంస్థలను బిజెపి రాజకీయంగా వాడుకుంటోందని, ప్రతిపక్షపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆ సంస్థలను ప్రయోగిస్తోందని, ఇందులో భాగంగానే ఢిల్లీలో ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇంటిపై సిబిఐ దాడుల విషయాన్ని ప్రస్తావించారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంపైనా డబ్బు, కేంద్ర సంస్థలను మోదీ సర్కార్ ఉపయోగిస్తున్న తీరును వివరించారు. గత కేరళ ప్రభుత్వంలోని ఆర్థికశాఖ మంత్రిపైనా వాటిని ప్రయోగించారని, ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించి తనపై పెట్టిన కేసులకు సంబంధించిన ఆదారాలను చూపాలని అడిగారని గుర్తు చేశారు. మరోవైపు నిత్యావసర సరుకులపైనా, ఆహార పదార్థాలపైనా జీఎస్టీ భారాలు మోపి సామాన్యులు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిని మోదీ ప్రభుత్వం కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ఆధాయాలు పెంచేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అదే సమయంలో ప్రజల మధ్య మత విభజన సాగుతోందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు పోరాటం చేస్తున్నామని అన్నారు.

# సీట్ల కేటాయింపులో పనితీరే ప్రామాణికం.. గెలిచే వారికే టిక్కెట్లు

## అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలతో భేటీలో పార్టీ అధినేత చంద్రబాబు



**మంగళగిరి, ఆగష్టు 19, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లతో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రివ్యూలు కొనసాగుతున్నాయి. ఇన్‌చార్జ్‌లను యాక్టివేట్ చేసేందుకు అధినేత ఈ ముఖాముఖీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత మూడు రోజుల్లో 14మంది ఇన్‌చార్జ్‌లతో ముఖాముఖీ భేటీలు నిర్వహించారు. రానున్న రోజుల్లో అందరితో ఈ రివ్యూలు కొనసాగుతాయి అని చెప్పారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఓటర్ లిస్టు పరిశీలన, నియోజకవర్గస్థాయిలో పార్టీ కమిటీల నియామకం, బాదుడే బాదుడు నిర్వహణ, గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం ,సొంత సోషల్ మీడియా వేదికల ఏర్పాటు, ప్రజా సమస్యలపై స్థానికంగా పోరాటాలు వంటి మొత్తం 9అంశాలపై నేతలతో అధినేత సమీక్ష చేశారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణతోపాటు సభ్యత్వ నమోదు వంటి అంశాల్లో వెనుకబడి ఉన్న వారికి గట్టి సూచనలు చేశారు. పనితీరు ఆధారంగానే ఎన్నికల్లో సీట్లు దక్కుతాయనే విషయాని ఏస్థాయి నేతలు అయినా గుర్తు పెటుటకోవాలన్నారు. సీట్ల కేటాయింపుకు ఇన్‌చార్జ్ పనితీరు మాత్రమే ప్రాతిపదికగా ఉంటుందని, అన్నీ పరిశీలించిన తర్వాత మాత్రమే సీట్లు ప్రకటన ఉంటుందని అధినేత రివ్యూల్లో స్పష్టంచేశారు. పైస్థాయి కమిటీ నుంచి సెక్షన్ ఇన్‌చార్జ్ వరకు వారి బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలని అన్నారు. నేతలు చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని తనవద్ద నున్న డాటా ఆధారంగా విశ్లేషించి, ఆయా కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదో చెప్పాలని కొందరునేతలను వివరణ కోరారు. రానున్న రోజుల్లో కూడా పూర్తిస్థాయిలో ఈ రివ్యూలు కొనసాగుతాయని చంద్రబాబు తెలిపారు.

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

## వేడుకగా సామూహిక వరలక్ష్మి వ్రతం



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వరలక్ష్మి మాతగా శుక్రవారం పూజలందుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా మూడవ శుక్రవారం నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రత పూజల్లో విశేషసంఖ్యలో మహిళలు పాల్గొని దుర్గమ్మను భక్తులను అనుగ్రహించే వరలక్ష్మి మాతగా పూజించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో ఇఓ ధర్బముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు.

**- వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు:**


దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ తదితర అర్చక బృందం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత కృష్ణునికి షోడశోపచారాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇఓ ధర్బముళ్ళ భ్రమరాంబ గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గోమాతకు గ్రాసం అందజేశారు. అలాగే సాయంత్రం రాజగోపుర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఇఓ ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్న దాన పథకానికి విజయవాడకు చెందిన కృష్ణారావు దంపతులు శుక్రవారం రు.1,00,116లను విరాళంగా అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్:**

దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని వీరభద్రం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



యాదాద్రి శ్రీస్వామి వారి దర్శనం అనంతరం తిరువీధుల్లో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

## సిఎం కెసిఆర్‌కు అంతా శుభమే జరగాలి

### దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అద్భుత ఆలయాన్ని నిర్మించిన సిఎం కెసిఆర్‌కు అన్నీ శుభాలే కలగాలని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ్మస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈసందర్భంగా ఆయన ప్రధానాలయంలో శ్రీస్వామి అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలు చేశారు. ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహా చార్యులు, ఇతర అర్చక బృందం వేద ఆశీర్వచనం పలికారు. శ్రీస్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్నీ శుభాలే జరగాలని, మహాద్భుతంగా ఆలయ నిర్మాణం చేశారన్నారు. తాను కొత్తగా సినిమా రూపొదించేముందు అదేవిధంగా సినిమా విడుదల సమయంలో స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు. పూర్తివినోద భరితమైన వాంటెడ్ పండుగాడు అనే సినిమా విడుదలైన సందర్భంగా స్వామి వారి దర్శనం, ఆశీర్వాదం చేసుకున్నట్లు రాఘవేంద్రరావు తెలిపారు.

## రేపిస్టులను వేగంగా అరెస్టు చేసి జైలుకు పంపిన ప్రభుత్వం

### చట్ట ప్రకారం శిక్షించే వరకు

### పోరాడుతుంది: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని జుబ్లీహిల్స్ రోడ్ నెంబరు.36 లోని అమ్నీషియా పబ్‌కు వచ్చిన బాలికపై కొందరు మైనర్లు అత్యాచార ఘటనలో నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపించింది తెలంగాణ ప్రభుత్వం అని మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వెరీ ట్రోలర్స్‌కు మంత్రి ట్విట్టర్ వేదికగా సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన అత్యాచార ఘటనపై ఏం చేసిందని ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రేపిస్టులను వేగంగా అరెస్టుచేసి జైలుకు పంపింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. 45 రోజుల తరువాత హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసిందని, ఈ రేపిస్టులను చట్ట ప్రకారం శిక్షించే వరకు పోరాటం చేస్తామన్నారు. జువైనల్ జస్టిస్ యాక్ట్, ఐపిసి, సిఆర్‌పిసిలోని లొసుగుల ఫలితంగా రేపిస్టులు బెయిల్ పొందారని, అందుకే ఈ చట్టాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏ రేపిస్టుకు బెయిల్ రాకుండా, దోషిగా తేల్చినప్పుడే మరణించే వరకు జైలులో ఉండాలన్నారు. అదే నిజమైన జీవిత ఖైదుగా కేటిఆర్ అభివర్ణించారు.

ఆగస్టు 15వ తేదీన గుజరాత్‌లో 11 మంది రేపిస్టులను విడుదల చేసిన అంశంపై స్పందించారు. ఇది దేశ అంతరాత్మకు ఓ మాయని మచ్చ అన్నారు. బానో రేప్ కేసులో రేపిస్టులకు పూల మాలలు వేసి, యుద్ధ వీరుల్లా, ఫ్రీడం ఫైటర్లలో సన్మానించడం శోచనీయమన్నారు. బిల్కిస్ బానోకు ఇవాళ ఏం జరిగిందో, రేపు మనలో ఒకరికి ఇలాంటి ఘటన జరిగే అవకాశాలు ఉన్నట్లు మంత్రి మరో ట్విట్టర్‌లో అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలు ఈ అంశంపై మేల్కొవాలని పిలుపునిచ్చారు.

## రేపు జిహెచ్‌ఎంసి పార్కుల్లో సంగీత విభావరి

### పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 21న 75 జిహెచ్‌ఎంసి పార్కులలో 75 మంది సంగీత విద్వాంసులతో సంగీత విభారి-మార్నింగ్ రాగాస్ ప్రభాత గీతాలాపన కార్యక్రమం ఉంటుందని పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ప్రభాత గీతాలాపన విభావరి ప్రదర్శన ఉంటుందన్నారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్న ఈ సంగీత విభావరి- మార్నింగ్ రాగాస్‌ను ఆస్వాదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశరుసుము లేదన్నారు. ఉచితంగా మార్నింగ్ రాగాస్‌ను ఆస్వాదించాలన్నారు.

## 25 లేదా 26న టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 1 నుంచి 10 వరకు జరిగిన టెన్త్ అడాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఈ నెల 25 లేదా 26న వెల్లడించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ ముగియడంతో.. మూల్యాంకనం అనంతరం ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ పరీక్షలకు ముందు రోజు ప్రకటించారు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు సాఫీగా సాగగా.. మూల్యాంకనం తదుపరి పనులను త్వరగా ముగించి ఈ నెల 25 లేదా 26న ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి తక్కువ మంది దరఖాస్తు చేసుకోవడం.. వారిలోనూ కొందరు హాజరు కాకపోవడంతో మూల్యాంకనం ప్రక్రియను త్వరగా ముగించారు. దీంతో ఈ నెల 25 లేదా 26న ఫలితాలను విడుదల చేయనున్నారు.

# ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవాల ముగింపు ఏర్పాట్ల పరిశీలన

### ● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు వేడుక లను నిర్వహించే ఎల్‌బి స్టేడియంలో ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈనెల 22వ తేదిన మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని సిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పాల్గొనేందుకు వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మరో వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ముగింపు వేడుకల్లో శంకర్‌మహదేవన్, శివమణి లాంటి ప్రముఖుల సంగీత విభావరి ఉంటుందన్నారు. దాదాపు 25వేల మందికిపైగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో అదనపు డిజి జితేందర్, జిఏడి కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, అదనపు పోలీసు కమిషనర్ చౌహాన్, ట్రాఫిక్ డిసిపి రంగనాథ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ గణపతి రెడ్డి, టిఎస్‌ఐఐసి ఎండి నర్సింహారెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళిలు పాల్గొన్నారు.

**శిశువిహార్‌లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేసిన సిఎస్**

భారత స్వతంత్ర వజ్రోతవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అమీర్‌పేట సమీపంలో శిశు విహార్‌లోని పిల్లలకు పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈనెల 8వ తేది నుంచి 22వ తేది వరకు నిర్వహిస్తున్న వజ్రోత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పండ్లు, స్వీట్లు పంపిణీ చేపడుతున్నామన్నారు. అనాథ శరణాలయాలు, ఆసుపత్రులలో ఉండే వారికి పండ్లు, స్వీట్లు పంచడం ద్వారా వారిలో ఒక మానసిక స్థైర్యాన్ని కలుగ చేయడంతో పాటు వారిలో స్వతంత్ర పాత్ర స్ఫూర్తిని కలిగిచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా శిశు విహార్‌లో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్లి వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. శిశు విహార్‌లో ఉంటున్న అవిభక్త కవలలు, వీణా, వాణిలను కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, బాల బాలికలు ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, పాడిన పాటలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి దివ్యా దేవరాజన్ పాల్గొన్నారు.



అధికారులతో చర్చలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్

# మునుగోడు ఉపఎన్నికల్లో కుటుంబపాలనకు చరమగీతం పాడాలి

### ● రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**బీబీనగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలతో రాష్ట్రంలో కుటుంబ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని రాజ్యసభ సభ్యుడు, బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ, ఒబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి నివాస గృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వ కుంట్ల కుటుంబం కోసమే కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నట్లు అయిందని ఆవేధన వ్యక్తం చేశారు. రాజకీయ అండదండలతో తప్పించుకునే అవినీతి పరులకు ఎవ్వరూ మద్దతు ఇవ్వకూడదన్నారు. అవినీతి కుటుంబ పార్టీలు రాజ్యాంగబద్ధ సంస్థలకు రాజకీయాలను ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు బ్లండర్ అని ఆయన విమర్శించారు. కేసిఆర్ కాళేశ్వర్‌రావు కాదు కాజేశ్వర్ రావు అని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని దాని ఆదాయం తెచ్చే ప్రాజెక్టులా అధికార పార్టీ మార్చుకుందని ఆరోపించారు. కేసిఆర్ చేసిన పాపాలు బరించలేక గోదావరి తల్లి కాళేశ్వరాన్ని ముంచి అవినీతిని బహిర్గతం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో వేల కోట్లు దుర్వినియోగం చేసిన కేసిఆర్‌కు కాళేశ్వర్‌రావు అని కాకుండా కాజేశ్వరావు అని పేరు పెట్టాలని చురుకులంటించారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే అని ఆరోపించారు. 12 మంది ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లోకి పోయినా స్పందించని కాంగ్రెస్ నైజాన్ని గ్రహించే రాజ్‌గోపాల్‌రెడ్డి బిజెపిలో చేరుతున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారుతుందని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.



గూడూరు నారాయణరెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

# పవర్ బకాయిలు చెల్లించినా నిషేధం సరికాదు

### ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజీ బకాయిల కింద 1,360 కోట్ల రూపాయలను చెల్లించినా విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించడం సరికాదని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలా చేయడం బాధాకరమన్నారు. బకాయిలు ఉన్నాయనే కారణంగా పవర్ ఎక్స్ఛేంజీలో కరెంట్ కొనుగోలు చేయడాని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంపై శుక్రవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించం వల్ల శుక్రవారం 20 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పవర్ ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోలు చేయలేక పోయామని వెల్లడించారు. విద్యుత్ కొనుగోలు బకాయిలు కట్టినా ఎందుకు ఇలా చేశారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే విద్యుత్ కొనుగోలు జరపకుండా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జెన్‌కో, డిస్కంలకు పవర్ పర్చేస్ విషయంలో ఒప్పందం ఉంటుందని, దీంతో అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రజలకు, వినియోగదారులకు సాధ్యమైనంత వరకూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని సీఎం సూచించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంటును సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వర్షాలు బాగా పడడంతో జల విద్యుత్‌ను పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించారు. థర్మల్, హైడల్, సోలార్ పవర్ చాలా బాగా ఉత్పత్తి చేస్తున్నామని, ఈ నేపథ్యంలో శుక్రవారం 12214 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా ఎక్కడా కూడా సరఫరాకు అంతరాయం రాకుండా చేయగలిగామని తెలిపారు.

# మునుగోడు బాధ్యతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలి

### ● డిమాండ్ చేస్తున్న సీనియర్లు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మునుగోడు అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పేలా లేదు. అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో మళ్లీ నేతలు మధ్య దూరం పెరిగింది. ఇప్పటికే తమకు తామే అంటూ పలువురు నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు అధిష్టానం మాత్ర సర్వే నిర్వహించి గెలిచే అకాశాలు ఉన్నవారికి ఇస్తామంటున్నారు.

ఇప్పటికే మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థితని నేనే నంటూ మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె స్రవంతి అంటున్నారు. మరోవైపు తమకు అవకాశాలు ఉన్నాయని కైలాష్‌నేత, చల్లా కృష్ణారెడ్డి, పల్లె రవి అంటున్నారు. మునుగోడు అభ్యర్థులను నలుగురు అభ్యర్థితులను పరిగణలోకి తీసుకుంటారా? లేదంటే కొత్త నేతలకు అవకాశం ఇస్తారా అన్నది ప్రస్తుతం సంగ్ధితత పరిస్థితులు కనిపిస్తున్నారు. సర్వేలో ఎవరికైతే విజయావ కాశాలు ఉంటాయో, వారికే టికెట్ ఇవ్వాలని టిపిసిసి నిర్ణయించింది. ఇదిలా ఉంటే మునుగోడు లో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి మంచి పట్టు ఉండడంతోపాటు సొంతూరు సైతం అదే కావడంతో అభ్యర్థి ఎంపిక బాధ్యతను కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలని సీనియ ర్‌లు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఆ పార్టీ సీనియర్ నేత వి.హెచ్ బహిరంగంగా వెల్లడించారు.

# మూడేళ్ల నుంచి పత్తాలేని నేతలు రాళ్లు వేస్తున్నారు!

### ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్లపై ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కొందరు నేతలు పనిచేస్తూ మాట్లాడితే బాగుటుందన్నారు. మూడు సంవత్సరాలుగా ఎక్కడా కనిపించని నేతలు రాళ్లు వేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి షీల్డ్ కవర్ పిసిసి ప్రసిడెంట్ కాదన్నారు. మెజారిటీ అభిప్రాయం మేరకు పిసిసి అయ్యారన్నారు. పిసిసి మీద రాళ్లు వేస్తే పార్టీకి నష్టం అన్నారు. సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలన్నారు. శనివారం నిర్వహించే పాదయాత్రలో వెంకటరెడ్డి పాల్గొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆహ్వానాలు పంపించడానికి ఇది ఎవరి ఇంట్లో పెళ్లి కాదని, అందరికి గాంధీభవన్ నుంచి ఫోన్‌లు వస్తున్నాయన్నారు. తమకు కూడా గాంధీభవన్ నుంచే ఫోన్లు వచ్చాయన్నారు. పెళ్లి పని చేస్తున్నామని అన్నారు. సొంత తమ్ముడుకావడంతో వెంకటరెడ్డి కొంత ఇబ్బంది ఉండవచ్చునన్నారు. మునుగోడులో తాము ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేస్తామని సీతక్క తెలిపారు.

## మున్సిపాలిటీల్లో ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు

### కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలోని సబ్ సెంటర్లలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) పోస్టుల భర్తీకి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్టు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్‌ఏఎం రిజ్వీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఎంబీబీఎస్, బీఏఎంఎస్ పూర్తి చేసిన వారు మాత్రమే ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులకు అర్హులని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. రెండు కోర్సుల్లో ఎంబీబీఎస్‌కు ప్రాధాన్యత ఉంటుంది. స్టాఫ్‌నర్స్ పోస్టు కోసం బీఎస్సీ నర్సింగ్ కోర్సును 2020 తరువాత పూర్తిచేసిన వారు.. బీఎస్సీ నర్సింగ్(జీఎన్ఎం) కోర్సును 2020 కంటే ముందు పూర్తిచేసి.. 6 నెలల పాటు కమ్యూనిటీ హెల్త్ బ్రిడ్జి కోర్సు(సీపీసీహెచ్)ను పూర్తిచేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. డాక్టర్లకు రూ. 40,000, స్టాఫ్‌నర్స్‌కు రూ. 29,000 గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

## పసి పిల్లలు తాగే పాలపైనా జిఎస్‌టి వేసిన కేంద్రం!

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన ఏ ఒక్క హామి నెరవేర్చలేదని, పసి పిల్లలు తాగే పాలమీద జిఎస్‌టి వేస్తున్నారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండి పడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శనివారం రాజీవ్‌జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తామన్నారు. అన్ని మతాల వారు సమిష్టిగా ఉండాలని రాజీవ్‌గాంధీ సద్భావన కార్యక్రమం నిర్వహించారన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు ఇప్పుడు వచ్చాయన్నారు. మరో వైపు క్రీడా రంగంలో రాణిస్తున్న వారికి ఉత్సాహం పెరగాల న్నారు. 17 సంవత్సరాల నుంచి ప్రతినెల రూ.1000 పారితోషికం ఇస్తున్నానన్నారు. మోడి రెండు కోట్ల ఉద్యోగాలు ఎవరికి ఇవ్వలేదన్నారు. మోడి ఇచ్చిన హామి ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. పసి పిల్లలు తాగే పాలన మీద జిఎస్‌టి వేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ చెప్పకుండానే ఉద్యోగాలు ఇచ్చారని, ఆయన గొప్పతనాన్ని ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్లాలన్నారు. గుజరాత్‌లో ఊచకోత కోసి చంపిన వాళ్లను జైలు నుంచి విడుదల చేయడం బాధ కలుగుతుందన్నారు. రేపులు, మర్డర్లు చేసిన వారిని విడుదల చేయడం ఏమిటన్నారు. శవయాత్రలో భగవద్గీత పాటలు పెడితే టైర్లు కోస్తామంటూ నోటికి వచ్చినట్లు మాటలు మాట్లాడుతున్నారన్నారు. బిజెపి నేతల భాష అసహ్యం వేస్తుంది. బిజెపి కూడా ఎట్లపడితే అట్లానే మాట్లాడుతున్నారు. బిజెపికి హైప్ తెస్తున్నారు, బిజెపి ఏం చేయలేదన్నారు. చేసిందల్లా కాంగ్రెస్ పార్టీ అన్నారు.

## విద్యావలంటీర్లకు బకాయిపడిన మూడు నెలల వేతనం ఇవ్వండి

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు మూడు నెలలు కావస్తున్న వేలాది పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నాని, ఆ వేలాది పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేనందున విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి అన్నారు.



శుక్రవారం టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు జి.హర్షవర్ధన్‌తో కలిసి శివసేనారెడ్డి ఇంటర్మీడియట్ కమిషనర్ ఉమర్ జలీల్‌కు వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయులను నియమిం చలేని పరిస్థితుల్లో ఉన్న నేపత్యంలో గతంలో మాదిరిగా పనిచేసిన 9500 మంది విద్యావాలంటీర్లను రెన్యువల్ చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో గతంలో విద్యావాలంటీర్లకు వారు పనిచేసిన కాలానికి 2019-2020 విద్యా సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వేతనాలు రూ.5,38,19,877 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేపట్టిన గోల్ఫ్ కోర్సు భూనిర్వాసిత రైతులు

# మళ్లీ ఉద్యమానికి గోల్ఫ్‌కోర్సు భూనిర్వాసితులు

### ● రైతులకు భూములు తిరిగి ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని ఖరీదైన ప్రాంతంలో ఉన్న గోల్ఫ్‌కోర్సు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులు మరోసారి ఉద్యమానికి సిద్ధమ య్యారు. తాజాగా గోల్ఫ్‌కోర్సు ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదంపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్(ఎన్‌సిఎల్‌టి) కోర్టు ఉత్తర్వులు విడుదల చేయడంతో రైతులు మరోసారి తమకు న్యాయం చేయాలంటూ ముందుకు వచ్చారు. శుక్రవారం నానక్‌రాంగూడలో సమావేశమైన రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, లేనిపక్షంలో భారీ ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ఎన్‌సిఎల్‌టిలో టిఎస్‌ఐఐసికి అనుకూలంగా గతనెల 25వ తేదీన తీర్పు వచ్చిందని, ఎమ్మార్ ప్రాపర్టీస్ అస్థుల లావాదేవీల మీద నిషేదం విధించిన ఎన్‌సిఎల్‌టి కోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించాలంటూ పేర్కొందన్నారు. ఎమ్మార్‌తో కుదుర్చుకున్న ఒప్పదంగాన్ని రద్దు చేయాలని టిఎస్‌ఐఐసి వాధించగా, దీనిపై నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించిందన్నారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ షల్ కంపెనీల కారణంగా భూముల కేటాయింపులో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఎన్‌సిఎల్‌టి కోర్టు అభిప్రాయపడిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వం దాదాపు 84 మంది రైతుల వద్ద నుంచి స్వాధీనం చేసుకొని ఎమ్మఆర్ ప్రాపర్టీస్‌కు కేటాయించిందన్నారు. పొలం మీద పంటలను సైతం కోసుకునే అవకాశం ఇవ్వకుండా బలవంతంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. 2002లో నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం రైతులు కోర్టుల్లో పోరాడుతుండగానే 2008లో బలవంతంగా భూములను స్వాధీనం చేసుకొని ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు అప్పగించిందని తెలిపారు. రైతుల పట్టా భూములను బలవంతంగా ఆక్రమించుకున్న నాటి ప్రభుత్వం, ఎమ్మార్ ప్రాపర్టీస్‌లు ఒక్క రూపాయి సైతం నష్టపరిహారం చెల్లించలేదని వాపోయారు. ఎంతోమంది రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అప్పులపాలయ్యారని, కొందరు రైతులు కోర్టుల చుట్టు తిరిగేందుకు జీవితాలను త్యాగం చేశారన్నారు. కోర్టుకు హాజరు కావడం కోసం ఢిల్లీకి వెళ్లి అక్కడే కన్నుమూసిన రైతులు ఉన్నారని వాపోయారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం వచ్చిన వెంటనే రైతుల భూములు తిరిగి వారికే అప్పగిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత గత 8ఏళ్లలో ఒక్కసారి సైతం రైతులకు అపాయింట్‌మెంటు ఆవ్వలేదని వాపోయారు. నాడు హీరో క్రిష్ణ, విజయనిర్మల భూములను ఏ విధంగా ఢీనోటిఫై చేశారో అదే విధంగా రైతుల భూములను సైతం ఢీనోటిఫై చేసి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద తీసుకున్న భూమి ఇప్పటికీ ఖాళీగానే ఉందని, తమ భూములు తమకు అప్పగించాలని లేదా ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## రంగాపూర్‌లో చిరుత కలకలం

### బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

**నందిగామ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం రంగాపూర్‌లో చిరుత పులి సంచారం కలకలం రేపింది. అరణ్యం విడిచి జనవాసాల్లోకి రావడంతో ఎప్పుడు ఎనిమిషానా ఏమీ జరుగుతుందోనని జనం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయాందోళనవణతో వణుకుతూ బిక్కుబిక్కుంటున్నారు. ఈ సంఘటపై ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సల్వేంద్రిగూడ గ్రామానికి చెందిన నాగుల శేఖర్ గురువారం అర్ధరాత్రి సుమారు 12.00 గంటల ప్రాంతంలో తన ప్యాసింజర్‌తోఆటో స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో మల్లయ్య చెరువు కల్వర్టుపై చిరుతపులి పడుకుని ఉందన్నారు. పులి ఉండటాన్ని గమనించి భయంతో వెంటనేఅద్దాలు వేసుకుని వాహనాన్ని వెనకకు తీసుకున్నాడు. వాహనపు లైట్ల వెలుతురును పసిగట్టిన చిరుతపులి కల్వర్టుపై నుంచి దూకి వ్యవసాయ పంట పొలాల్లోకి వెళ్లిపోయిందని శేఖర్ తెలిపాడు. ఈ సంఘటనపై రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్‌గౌడ్ శుక్రవారం ఉదయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామయ్యకు, ఆలమనల్లు ఫారెస్ట్ అధికారి అజీజ్‌కు సమాచారం అందించారు. అనంతరం ఫారెస్ట్ అధికారి అజీజ్‌తోపాటు శంషాబాద్ డిఆర్ఐ విజయ్‌కుమార్, నందిగామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ పోలీసు బృందంతో కలిసి పులి కనిపించిన ప్రదేశాన్ని పరిశీలించి ఆనవాళ్లకోసం గాలించారు. ఏదిఏమైనా పులి సంచారంతో రంగాపూర్, సల్వేంద్రిగూడ గ్రామాల ప్రజలు రైతులు అనుక్షణం భయం నీడన బతుకుతున్నారు.



## అమెజాన్ వారియర్స్ కెప్టెన్‌గా షిమ్రాన్ హెట్మెయిర్

**గయానా:** సిపిఎల్ 2022 సీజన్‌కుగాను గయానా అమెజాన్ వారియర్స్ కెప్టెన్‌గా విండీస్ పవర్ హిట్టర్ షిమ్రాన్ హెట్మెయిర్ ఎంపికయ్యాడు. నికొలస్ పూరన్‌స్థానంలో గయానా సారథిగా హెట్‌మైర్ నియమితుడయ్యాడు. ఈ ఏడాది సీజన్‌లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ తరఫున నికొలస్ పూరన్ ఆడుతుండటంతో గయానా మేనేజ్‌మెంట్ ఈనిర్ణయం తీసుకుంది. హెట్మెయిర్ 2016లో కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో అరంగేట్రంచేసినప్పటి నుంచి అమెజాన్ వారియర్స్ జట్టులోనే ఉన్నాడు. ఇప్పటివరకూ పూరన్; షోయబ్‌మాలిక్, క్రిస్‌గ్రీన్ కెప్టెన్సీలో గయానాకు ఆడాడు.
కొన్ని సీజన్లనుంచి హెట్మెయిర్ మా జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడని, ఆతడు నాయకత్వం వహించడానికిదే సరైన సమయం అని అమెజాన్ వారియర్స్ ఛైర్మన్ బాఈ రామ్‌రూప్‌అన్నారు. కాగా కరీబియన్ ప్రీమియర్ లీగ్ ఆగస్టు 31నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్‌లో జమైకా తల్లావాస్, సెయింట్‌కిట్స్ జట్లు తలపడుతున్నాయి.

# రెండుజట్లను ఊరిస్తున్న రికార్డులు



**హరారే:** జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌లో మొదటి వన్డేను ఓపెనర్లతోనే ముగించిన భారత్ ఇపుడు శనివారం రెండో వన్డేపై ఫోకస్‌పెట్టింది. ఇప్పటి వరకూ రెండు జట్లమధ్య 64 వన్డేమ్యాచ్‌లు జరిగితే భారత్ 52 మ్యాచ్‌లు గెలిచింది. రెండు జట్లమధ్య రెండు మ్యాచ్‌లు టైగా ముగిసాయి. జిబాంబ్వేలో

## నేడు టీమిండియా వర్సెస్ జింబాబ్వే రెండో వన్డే

ఇరుజట్లు 24 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఆతిథ్యజట్టు కేవలం నాలుగుసార్లుమ ఆత్రమే గెలిస్తే భారత్ 20సార్లు గెలిచింది. జింబాబ్వే కెప్టెన్ రెగిస్ చకబ్వా వన్డేల్లో 50 క్యాచ్‌లు పూర్తిచేయడానికి ఒక క్యాచ్‌దూరంలో ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 250 ఫోర్లమార్క్ చేరుకోడానికి మరోపది ఫోర్లు చకబ్వా సాధించాలి. జింబాబ్వే స్టార్ ప్లేయర్ సికందర్ రజా కూడా వన్డేలో 3500 పరుగులు మార్క్ చేరుకోడానికి మరో ఐదుపరుగులుచేయాలి. అన్ని ఫార్మాట్‌లలో కలిపి 500 ఫోర్ల మార్క్ చేరుకోడానికి మరో పది ఫోర్లు బాదేయాలి. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 50 క్యాచ్‌లను చేరుకోడానికి మరో రెండు క్యాచ్‌లు పట్టాలి. జింబాబ్వే స్టార్ ర్యాన్ బర్ల్ వన్డేలలో 500 పరుగులు పూర్తిచేయడానికి మరో 53 పరుగులుచేయాలి. రిచర్డ్ ఎంగరవ అంతర్జాతీయ క్రికెట్‌లో తన50 మ్యాచ్ అడుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెఎల్ రాహుల్ 600 ఫోర్ల మార్క్‌చేరుకోడానికి మరో రెండు ఫోర్లు బాదాలి. కుల్దీప్ యాదవ్ ఈమ్యాచ్‌తో తన 100వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో వెయ్యిపరుగులుచేయడానికి శుభ్‌మన్‌గిల్‌కు మరో 85 పరుగులు అవసరం. ఇకపోతే రాహుల్, శుభ్‌మన్‌గిల్‌లలో రేపటి మ్యాచ్‌లో 7ఎవరు ఓపెనింగ్‌చేస్తారనేది ఉత్కంఠగా మారింది. జింబాబ్వేపై ధావన్, గిల్ బరిలోకి దిగిపూర్తిగా ఆడితే కెఎల్‌రాహుల్‌కు మ్యాచ్‌ప్రాక్టీస్ దక్కకకపోవచ్చు.



## రొనాల్డోకు బ్రిటన్ పోలీసుల వార్నింగ్

**బ్రిస్‌బేన్:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్‌క్రిస్టియానో రొనాల్డోకు చేదు అనుభవం ఎదురైంది. అభిమానితో దురుసుగా ప్రవర్తించాడని పోలీసులు రొనాల్డోనుహెచ్చరించారు. ఏప్రిల్9న గూడిసన్ పార్క్‌వేదికగా ఎవర్టన్ ఎఫ్‌సి, మాంచెస్టర్‌యునైటెడ్ మధ్య మ్యాచ్‌జరిగింది. ఈమ్యాచ్ రొనాల్డో గాయపడ్డాడు. మ్యాచ్‌ను కూడా 1:0తో ఎవర్టన్ ఎఫ్‌సి కైవసంచేసుకుంది. దీంతో మ్యాచ్‌ఓడిపోయామన్న బాధలో పెవిలియన్ వెళుతున్న రొనాల్డోను కొంతమంది తన ఫోన్ కెమేరాల్లో బంధిస్తున్నారు. ఈక్రమంలోనే ఎవర్టన్ ఎఫ్‌సి అభిమాని ఒకరు రొనాల్డోను ఫోటోతీయాలనిచూసాడు. చిర్రెత్తిన రొనాల్డో ఆవేశంతో ఆతనిఫోన్‌ను నేలకు కొట్టి వెళ్లిపోయాడు. తర్వాత ఆ వ్యక్తికి క్షమాపణచెప్పాడు. రొనాల్డో చర్య తప్పు కిందకే వస్తున్నందున బ్రిటన్ పోలీసులు రొనాల్డోచర్యను సుమోటోగా స్వీకరించి రొనాల్డోను హెచ్చరిస్తూ సందేశం పంపించారు.



## ఐఎల్‌టి20కి షార్జావారియర్స్ టీమ్ రెడీ

**అబూదాబి:** యుఎఇలో జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టి20 ఎడిషన్‌కోసం షార్జా వారియర్స్ తన టీమ్ ప్రకటించింది. 14 మంది అంతర్జాతీయ ప్లేయర్లు షార్జా వారియర్స్ తరపున బరిలోకి దిగుతున్నారు. వీరిలో మోయిన్ ఆలీ, డేవిడ్ మలన్, ఎవిన్ లూయిస్, మహ్మద్‌నబీ, క్రిస్‌వోక్స్‌లాంటి స్టార్ ప్లేయర్లుఉన్నారు. ఐసిసిప్రకటించిన కొత్త ఎఫ్‌టిపి ప్రకారం 2023 జనవరి చివరిలోను, ఫిబ్రవరి మొదటి వారంలో దక్షిణాఫ్రికాతో ఇంగ్లండ్‌మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అందువల్ల అదే సమయంలోజరిగే యుఎఇ లీగ్ కొన్ని మ్యాచ్‌లకు మెయిన్ ఆలీ మిస్సయ్యే వీలుంది. అదేటైమ్‌లో దక్షిణాఫ్రికా టి20లీగ్‌లో జోహాన్స్‌సూపర్‌కింగ్స్ తరపున ఆడడానికి సంతకంచేసాడు.
ఇపుడుషార్జా వారియర్స్‌కు సంతకం చేయడంతో ఆతడు సౌతాఫ్రికా లీగ్‌కు ఆడటం డౌటే. ఇకపోతే ఐపిఎల్‌ఫ్రాంచైజీలు ముంబయి ఇండియన్స్ ఆధ్వర్యంలో ఎంఐ ఎమిరేట్స్, షారూఖ్‌ఖాన్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గ్రూప్ పరిధిలోని అబూదాబి నైట్ రైడర్స్, ఆదాని స్పోర్ట్స్‌లైన్ పరిధిలోని గల్ఫ్ జెయింట్స్, జిఎంఆర్ ఆధ్వర్యంలోని దుబాయ్ క్యాపిటల్స్ తమతమజట్లను సిద్ధంచేసాయి. ఐఎల్‌టి20 ప్రారంభ ఎడిషన్ 2023 జనవరి నుంచి దుబాయ్, అబూదాబి, షార్జావేదికలుగా జరుగుతుంది. మొత్తం ఈలీగ్‌లో 34 మ్యాచ్‌లుంటాయి.
ఐఎల్‌టి20లో తొమ్మిది మంది విదేశీ ఆటగాళ్లు ఆడేందుకు అనుమతి రావడంతో క్రేజ్‌పరంగా ఐఎల్‌టి20 లీగ్‌కు ప్రేక్షకులుకూడా పెరుగుతారు. షార్జావారియర్స్ టీమ్‌లో మొయిన్ ఆలీ, డేవిడ్‌మలన్, వెస్టిండీస్‌నుంచి ఎవిన్‌లూ యిస్, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి మహ్మద్‌నబీ, ఇంగ్లండ్ నుంచి క్రిస్‌వోక్స్, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి నూర్ అహ్మద్, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్‌హక్, ఇంగ్లండ్ నుంచి టామ్ కోహ్లర్ కాడోమర్, క్రిస్ బెంజమిన్, డానీ బ్రిగ్స్, వెస్టిండీస్‌నుంచి మార్క్ దేయల్, ఒమన్‌నుంచి బిలాల్‌ఖాన్, నమీబియానుంచి జెజెస్మిత్‌లుంటారు.

# అమెరికా వీసా కోసం 510 రోజుల నిరీక్షణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** అమెరికా వెళ్లానుకునే భారతీయులకు షాకింగ్ న్యూస్. ఎందుకంటే మీకు పర్యాటక వీసా రావాలంటే దాదాపు ఏడాదిన్నరకుపైగా వేచి ఉండాల్సిందే. అమెరికా పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు 500ల రోజులకుపైగా వెయిటింగ్ లిస్ట్ ఉంది. దీంతో నాన్ ఇమ్మిగ్రెంట్ విభాగంలో ఎవరైనా అమెరికా వెళ్లేందుకు ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే వారికి 2024 మార్చి లేదా ఏప్రిల్‌లో వీసా అపాయింట్‌మెంట్ లభిస్తుంది. అది కూడా కచ్చితంగా చెప్పలేం. అంతేకాకుండా స్టూడెంట్ వీసా కోసం దాదాపు 470 రోజులు నిరీక్షించాల్సి వస్తోంది. ఇతర నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసమైతే దాదాపు ఆరున్నర నెలలు వేచి చూడాల్సి రావడం విశేషం. భారత్ నుంచి అమెరికాకు వెళ్లాలనుకునే నిపుణులు, విద్యార్థులు, పర్యాటకుల కోసం అమెరికా ఎంబసీ వివిధ రకాల వీసాలను జారీచేస్తుంది.



ఇందుకోసం దరఖాస్తుదారులకు వీసా అపాయింట్ మెంట్‌కు పట్టే సమయాన్ని అమెరికా ఎంబసీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తుంటుంది. అయితేఆయాఎంబసీ, కాన్సులేట్‌లలో వీసా ఇంటర్వ్యూలను నిర్వహించే సిబ్బంది తదితర అంశాలను బట్టి ఈ సమయాన్ని ప్రతి వారం అప్‌డేట్ చేస్తుంది. భారత్‌లో ఢిల్లీ ఎంబసీతోపాటు హైదరాబాద్, చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు కాన్సులేట్ల నుంచి వీసా జారీ సేవలు అందిస్తోంది. తాజాగా ఈ కేంద్రాల నుంచి వీసా కోసం నిరీక్షణ సమయాన్ని అమెరికా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించగా, ఢిల్లీ ఎంబసి నుంచి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు అపాయింట్ మెంట్ కోసం 582 రోజుల పాటు నిరీక్షించాల్సి ఉంటుందని తెలియచేస్తోంది. అదే హైదరాబాద్ నుంచి పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం 582 రోజులు, స్టూడెంట్/ఎక్ఛేంజీ పర్యాటక వీసా కోసం 471 రోజుల పాటు వేచి ఉండాలని చూపిస్తోంది.

## రూ.లక్ష కోట్లకు పసిడి దిగుమతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశ కరెంటు ఖాతా లోటుపై ప్రత్యక్ష ప్రభావం చూపే బంగారం దిగుమతులు ఏప్రిల్ -జులై మధ్య 6.4శాతం పెరిగి 12.9 బిలియన్ డాలర్లకు చేరాయి. క్రితం యేడాది ఇదే సమయం



లో దిగుమతుల విలువ 12 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జులై నెలలో మాత్రం దిగుమతులు 43.6శాతం తగ్గి 2.4బిలియన్ డాలర్లుగా నమోదవ్వడం విశేషం. ఏప్రిల్-జులై మధ్య బంగారం, చమురు దిగుమతులు గణనీయంగా పెరగడం వల్ల వాణిజ్య లోటు రికార్డుస్థాయి అయిన 30 బిలియన్ డాలర్లకు పెరిగింది. క్రితం యేడాది ఇదే సమయంలో ఇది 10.63 బిలియన్ డాలర్లుగా ఉంది. చైనా తర్వాత అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశం భారత్. ముఖ్యమంగా ఆభరనాల కోసం దేశంలోకి భారీ ఎత్తున పసిడి దిగుమతి అవుతూ ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగునెలల్లో రత్నా భరణాల ఎగుమతులు 7శాతం పెరిగి 13.5 బిలియన్ డాలర్లకు చేరాయి. భారీ వాణిజ్య లోటు వల్ల 2021-22 లో దేశ కరెంటుఖాతాలోటు జిడిపి లో 1.2శాతానికి చేరింది. అదే 2020-21లో కరెంటు ఖాతాలో మిగులు నమోదవ్వడం విశేషం. 2021 అక్టోబరు-డిసెంబర్ త్రైమాసికంలో 22.2బిలియన్ డాలర్లతో జిడిపిలో 2.6శాతంగా ఉన్న కరెంటుఖాతాలోటు 2022 జనవరి-మార్చి త్రైమాసికానికి జిడిపిలో 1.5 శాతానికి తగ్గి 13.4బిలియన్ డాలర్లకు చేరింది. దేశ దిగుమతుల విలువ ఎగుమతుల విలువ కంటే ఎక్కువగా ఉంటే అప్పుడు దేశ కరెంటు ఖాతాలో లోటు ఏర్పడుతుంది.


## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 85 |
| డ్రెస్డ్ | (Dressed) | 107 |
| విత్ స్కిన్ | (with skin) | 155 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 177 |


## బిఎమ్‌టిసికి టాటా విద్యుత్ బస్సులు

**బెంగళూరు, ఆగస్టు 19:** ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ జాక్ పాట్ కొట్టేసింది. బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎమ్‌టిసి) టాటా మోటార్స్ నుంచి 921 ఎలక్ట్రిక్ బస్సులను లీజుకు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఒప్పందం ప్రకారం, టాటామోటార్స్ 123యేళ్ల పాటు ఎలక్ట్రిక్ వాకర్ల తయారీ, వాటి నిర్వహణ చూసుకోనుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలో కార్యకలాపాలు నిర్వహించే కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సిఇఎస్ఎల్)



బిఎమ్‌టిసి కోసం ఎలక్ట్రిక్ బస్సుల తయారీ, వాటి నిర్వహణ కోసం ఆటోమొబైల్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించగా, ఆ టెండర్‌ను టాటా దక్కించుకుంది. ఈ సందర్భంగా స్వచ్ఛమైన, సుస్థిరమైన పట్టణ ప్రజా చైతన్యానికి బెంగళూరు పెరుగుతున్న అవసరానికి ఈ ఆర్డర్ అత్యంత కీలకమైందని బిఎంటిసి మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. గ్రాండ్ ఛాలెంట్ ఆఫ్ సిఇఎస్ఎల్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం బిఎంటిసి ఆర్డర్ ఇచ్చిందని సిఇఎస్ఎల్ సిఇఒ మహువా ఆచార్య పేర్కొన్నారు. అదే సమయంలో టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బస్సుల కోసం అనేక రాష్ట్ర రవాణా సంస్థ నుంచి ఆర్డర్లను అందుకుంది. గత 30 రోజుల్లో ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి 1500 ఎలక్ట్రిక్ బస్సులు, పశ్చిమ బెంగాల్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి 1,180 ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ దక్కించుకుంది.

# వాణిజ్యం

## మరోసారి ఆర్‌బిఐ వడ్డీరేట్ల పెంపు ?


**ముంబై, ఆగస్టు 19:** ఇప్పటికే వరుసగా మూడు సార్లు రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచడంతో సామాన్యులకు, హౌసింగ్ లోన్ తీసుకున్న మధ్యతరగతి వారికి భారం పెరిగింది. ఈ తరుణంలో వచ్చే నెల సమీక్షా సమావేశంలో కూడా రెపో రేటును మళ్లీ ఆర్‌బిఐ పెంచనున్నట్లు సమాచారం. అయితే రానున్న నెలల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ తరుణంలో ఏడాది చివరినాటికి వడ్డీరేట్ల పెంపును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిలిపివేయవచ్చని ప్రఖ్యాత రేటింగ్ సంస్థ క్రిసిల్ లిమిటెడ్ ప్రధాన ఆర్థికవేత్త చెప్పారు. ద్రవ్యోల్బణం అంచనా వేసిన విధంగా ప్రవర్తిస్తే భారత్ వడ్డీరేట్ల పెంపు చర్యల చివరిస్థాయికి వచ్చినట్లేనని ధర్మకీర్తి జోషి వెల్లడించారు. సెప్టెంబరు నెలలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేటును కేవలం 25 బేసిస్ పాయింట్ల వరకు మాత్రమే పెంచవచ్చని క్రిసిల్ అంచనాలు చెబుతున్నాయి. దీని తర్వాత యేడాది చివరి నాటికి మరోసారి రేటు పెంపు ఉండవచ్చని తెలుస్తోంది. మే ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 140 బేసిస్ పాయింట్ల మేర రేటు పెంపు ఇప్పటివరకు ఉంది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు క్రమంగా తగ్గుతోంది. వరుసగా 34 నెలల పాటు ద్రవ్యోల్బణ లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఏడు వరుస నెలల పాటు 2-6 శాతం టాలరెన్స్ పరిధికి వెలుపల ఉంది.



ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా ఇటీవల గ్లోబల్ కమోడిటీ, ఆహారధరల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.8శాతంగా ఉంటుందని క్రిసిల్ అంచనా వేసింది. ఇది ఆర్‌బిఐ అంచనాలకు కొంచెం ఎక్కువ. వచ్చే యేడాది సగటు ద్రవ్యోల్బణం దాదాపు ఐదు శాతంగా ఉంటుందని జోషి తెలిపారు. హాస్పిటాలిటీ, టూరిజం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మ్యాను ఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో వేగంగా అభివృద్ధి ఉండవచ్చని క్రిసిల్ తెలిపింది. వ్యవసాయం ద్వారా జిడిపికి పెద్దగా దెబ్బ ఉండకపోవచ్చని జోషి అంచనా వేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బూస్ట్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులు అవసరమని తెలుస్తోంది.

## స్టాక్ మార్కెట్లకు తప్పని నష్టాలు

**ముంబై, ఆగస్టు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. మధ్యాహ్నం సెషన్‌లో అమ్మకాలు జోరందుకోవడంతో ఒకదశలో సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్లు నష్టపోయింది. చివరికి 651 పాయింట్ల నష్టంతో 59,646 పాయింట్ల వద్ద, నిఫ్టీ కూడా 198 పాయింట్లు నష్టపోయి 17,758పాయింట్ల వద్ద ముగిసింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 2.58శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.50శాతం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1.77శాతం చొప్పున క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూని లీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, ఏసియన్



పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలోరూపాయి విలువరూ.79.78 వద్ద ఉంది.

## సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ ఐపిఒ 33 రెట్ల బిడ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఇంజినీరింగ్, డిజైన్ కంపెనీ సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ పబ్లిక్ ఇష్యూ విజయవంతమైంది. ఇష్యూ చివరి రోజు కల్లా దాదాపు 33 రెట్లు అధికంగా సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఐపిఒలో భాగంగా 2,85,63,816 షేర్లను విక్రయానికి పెట్టగా, 93 కోట్లకుపైగా షేర్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. వెరసి షేరుకి రూ.209-220 ధరలో చేపట్టిన ఇష్యూ ద్వారా కంపెనీ రూ.840 కోట్లు సమకూర్చుకుంది. అర్హతగల సంస్థాగత కొనుగోలుదారుల నుంచి 87.6 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల నుంచి 17.5 రెట్లు అధికంగా బిడ్స్ దాఖలయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో కూడా 5.5 రెట్లు ఎక్కువగా దరఖాస్తులు లభించాయి. ఇష్యూలో భాగంగా 766 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుండగా, మరో 33.7 లక్షల షేర్లను వాటాదారులు ఆఫర్ చేశారు. ఇష్యూ ముందు రోజు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి 252 కోట్ల రూపాయలుసమీకరించింది. ఇష్యూ ద్వారా కంపెనీ రెండున్నర నెలల తర్వాత తిరిగి ప్రైమరీ మార్కెట్‌కు జోష్‌ను తీసుకువచ్చినట్లు విశ్లేషకులుపేర్కొన్నారు. ఇంతకు ముందు అంటే మే 24-26 మధ్య ఏథర్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ చేపట్టిన విషయం విదితమే.




## ఐపిఒకు డ్రీమ్‌ఫోక్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** విమానాశ్రయ సర్వీసుల అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ నెల 24న ప్రారంభం కానున్న ఇష్యూ 26న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 23న షేర్లను విక్రయించనుంది. ఐపిఒలో భాగంగా 1.72 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. ఇవి ఇషూన్య తదుపరి చెల్లించిన మూలధనంలో 33శాతం వాటాకు సమానం. యూనిఫైడ్ టెక్నాలజీ ఫ్లాట్‌ఫామ్ ద్వారా ప్రయాణికులకు విమానాశ్రయ సౌకర్యాలను పొందేందుకు డ్రీమ్‌ఫోక్స్ వీలు కల్పిస్తుంది. ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లు, ఆహారం, పానీయాలు, స్పా, ట్రాన్సిట్ హోటళ్లు తదితర పలు సర్వీసులను పొందేందుకు వినియోగదారులకు కంపెనీ వీలు కల్పిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14